అనుదినం... జనస్వరం

నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 14-6-2023

సంపుటి : 9 | సంచిక : 164 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

మూసేస్తామన్నారు

- ఉద్యోగులపై దాడులు చేస్తామని బెదిరించారు..
- మోడీ ప్రభుత్వంపై ట్విట్టర్ మాజీ సీఈఓ జాక్ డార్సే సంచలన విమర్శలు



న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ట్విట్టర్ మాజీ సీఈఓ జాక్ డార్సే సంచలన విమర్శలు చేశారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేపట్టిన సమయంలో ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ కొందరు పాత్రికేయులు పెట్టిన పోస్టులను తొలగించాల్సిందిగా ...5లో

అమిత్‌షా సభకు తరలింపెలా?

బీజేపీ నేతల మల్లగుల్లాలు

- పక్క రాష్ట్రాలు, జిల్లాల నుంచి తెచ్చేందుకు యత్నాలు
- సభ సక్సెస్ మా చావుకొస్తుందని నేతల గుసగుసలు



- పొంగులేటిపై పోయిన ఆశలు.. భద్రాద్రి రాముడిపై కపట భక్తి
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తుండటంపై విమర్శలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

రాష్ట్ర బీజేపీకి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటన పెద్ద సవాల్‌గా మారింది. ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించే సభకు జన సమీకరణ ఆ పార్టీ శ్రేణులను దిగాలు పడేలా చేస్తోంది. సభా ఏర్పాట్ల కోసం ఈనెల 9న ఖమ్మం వచ్చిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్వచ్ఛందంగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానికంగా స్పందన లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి జనాన్ని తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. స్వచ్ఛమైన ఖమ్మంలో చిచ్చుపెట్టే ప్రయత్నాలు తప్ప... ఉమ్మడి జిల్లాకు బీజేపీ చేసిందేమిటి? అనే ప్రశ్నలు జనం నుంచి ఎదురవడం... ఆ పార్టీ శ్రేణులను కలవరానికి గురిచేస్తోంది. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు వంటి కీలక నేతల కోసం చేసిన ప్రయత్నాలు సైతం దాదాపు అడుగంటడంతో ఆ పార్టీ రాష్ట్ర నేతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారని విశ్లేషకుల అభిప్రాయం. ఇటువంటి పరిస్థితుల్లో అమిత్ షా సభను ఎలా విజయవంతం చేయాలో అర్థం కాని స్థితిలో ఆ పార్టీ నేతలు 'పొరుగు' ప్రయత్నాలను ముమ్మరం చేశారని తెలుస్తోంది. టీడీపీతో మైత్రిలో భాగంగా ఆ పార్టీ కార్యకర్తలను కూడా ఈ సభకు రప్పించేందుకు యత్నిస్తున్నట్టు సమాచారం. ఒత్తిళ్ల, ప్రలోభాలకు గురిచేసి ఏదో ఒకరకంగా జన సమీకరణ చేయాలనే యోచనలో ఆ పార్టీ నేతలు తీవ్రంగానే విఫలయత్నాలు చేస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

భద్రాచలం ప్రశ్నిస్తోంది..?

మహాజన సంపర్క అభియాన్ సభల్లో భాగంగా గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న అమిత్ షా నేరుగా హైదరాబాదు నుంచి భద్రాచలం వస్తారు. అక్కడ రామాలయాన్ని ...6లో

భద్రాద్రి రాముడిపై భక్తి లేదు.. ఎన్టీఆర్‌పై ప్రేమ లేదు..



9 ఏండ్లలో ఏనాడూ భద్రాచలం రాని అమిత్ షా ఎన్నికలు సమీపిస్తుండడంతో భద్రాద్రి రాముడిపై లేనిపోని భక్తిని ప్రదర్శిస్తున్నారు. అయోధ్య రాముడిని అడ్డుపెట్టుకొని మతవైష్యమ్యాలను రెచ్చగొట్టేది చాలక భిన్నత్వంలో ఏకత్వంతో జీవించే ఖమ్మం ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాలలో బీజేపీ ముఖ్య నాయకులు పర్యటించినప్పటికీ ఎక్కడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేయలేదు. అటువంటిది ఖమ్మంలో ఓ సామాజిక వర్గం ఓట్లు అత్యధికంగా ఉండడంతో రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్టీఆర్‌పై లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. చైతన్యం ఉన్న ఖమ్మం జిల్లా ప్రజలు అమిత్ షా పర్యటనను తిప్పికొడతారు.

- నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



గుడిసెలపై విధ్వంసం

పొద్దు పొడవక ముందే.. తెల్లవారక ముందే... పక్షులు గూడు వీడుతున్న వేళ ..ఉరుములేని పిడుగు లాగా పోలీస్ యంత్రాంగం పేదల గుడిసెలపై విధ్వంసం సృష్టించింది. కండ్లు మూసి తెరిచేలోగా గుడిసెలు నేలమట్టం అయ్యాయి. గుడిసెలను ప్రోక్లైన్లు, బుల్‌దోజర్లతో తొలగించారు. మున్సిపాలిటీ ట్రాక్టర్లతో సామాగ్రిని బయటపడేశారు. ఆరు శాఖల అధికారుల మూకుమ్మడి దాడికి పేదలు తల్లడిల్లి పోయారు. మహిళలు శక్తికి మించి ప్రతిఘటించినా పోలీసులు దాడులు ఆపలేదు. దాడికి కొందరు పేదలు సొమ్మసిల్లి పడిపోయారు. 8గంటల పాటు కొనసాగిన ఈ విధ్వంసం అందరిని విస్మయపర్చింది. ఇది మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది.

8గంటల పాటు కొనసాగిన దమనకాండ

- యూనిఫాం శాఖల ముకుమ్మడి దాడి
- తాగునీటి వనరులు ధ్వంసం
- వంట పాత్రలు, ఇంటి సామాన్లు చెల్లాచెదురు
- మహిళలను అడ్డగించిన పోలీసులు
- తోపులాట... ఉద్రిక్తత
- అధికార యంత్రాంగం కక్ష సాధింపు
- పేదలపై దాడి అమానుషం :సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని కురవి రహదారిని ఆనుకుని ఉన్న సర్వే నెంబర్255 /1లోని 200 ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 20 ఎకరాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకున్నారు. నాలుగు నెలల క్రితం వివిధ ప్రాంతాల నుంచి మానుకోట జిల్లా కేంద్రానికి పొట్ట చేత పట్టుకొని వలస వచ్చి కూలీలు, హమాలీ, రిక్షా, భవన నిర్మాణ కార్మికులుగా కాయ కష్టం చేసుకుంటూ బతు కీడుస్తున్న పేదలంతా కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్రజెండా నీడలో గుడిసెలు వేసుకున్నారు. అడవిలో దొరికే కర్రలతో టార్పాలిన్లు కప్పుకొని బతుకీడిస్తున్నారు. అక్కడే ఉంటున్నారు. తొమ్మిదేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ గృహాలు ఇస్తాయని, ఇండ్లు కట్టిస్తాయని ఆనుకుంటే ఆశలు అడియాశలు అయ్యాయి. దిక్కులేని పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిలో 60 నుంచి 70 గజాల స్థలంలో గుడిసె వేసుకొని నివసిస్తున్నారు. ఇందులో కొంత భూమిని గతంలో రియల్ వ్యాపారులు చదును చేసి మట్టి పోసి రోడ్లు వేసి అమ్ముకునే ప్రయత్నం మొదలుపెట్టారు. వారికి ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో గుడిసెలు వేసుకున్న పేదలకు తరచూ అడ్డంకులు సృష్టిస్తూ వచ్చారు. ఇప్పటికే వారిపై ...6లో



దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళ

పేదలపై దాడులా : సీపీఐ(ఎం) ఆగ్రహం

6లో..



మాట్లాడుతున్న వీరయ్య, ప్రజాసంఘాల నేతలు...

18 నుంచి ప్రజా సంఘాల పోరాట వేదిక బస్సుయాత్ర

పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు, డబుల్‌బెడ్రూంలు ఇవ్వాలని డిమాండ్


నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుంచి 27వ తేదీ వరకు బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక కన్వీనర్ ఎస్ వీరయ్య తెలిపారు. మంగళవారంనాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన బస్సు యాత్ర వివరాలు వెల్లడించారు. 18వ తేదీ మహబూబాబాద్‌లో సీపీఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ ఈ యాత్రను ప్రారంభిస్తారు. రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. బస్సు యాత్ర కోదాడ, ఖమ్మం, కొత్తగూడెం, భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, గోదావరి ఖని, చెన్నూర్, కోరుట్ల, నిజామాబాద్, బిక్కునూర్, మెదక్, సంగారెడ్డి, పరిగి, అమరచింత, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో పర్యటిస్తుంది. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న తహసీల్దార్లకు దరఖాస్తులు చేస్తూ, ధర్నాలు నిర్వహిస్తారు. 27వ తేదీ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ముగింపు సభ జరుగుతుంది. దీనిలో సీపీఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. జులై 3వ తేదీ పెద్ద సంఖ్యలో పేదల్ని కదిలించి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద మహాధర్నాలు చేపట్టి, పేదల గొంతును ...5లో

దాడి కారకులపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ సీఎంకు ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ లేఖ

వివరాలు 7లో..



దూసుకొస్తున్న బిపోర్‌జాయ్..

- గుజరాత్‌లో భారీ వర్షాలు..



న్యూఢిల్లీ / ముంబయి : బిపోరిజాయ్ తుఫాను గుజరాత్ వైపుకు దూసుకువస్తోంది. దీని ప్రభావంతో గుజరాత్‌లో భారీ వర్షాలు కురవనున్నట్టు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. గురువారం మధ్యాహ్నం కచ్, పాకిస్తాన్‌లోని కరాచీల మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. గుజరాత్‌లోని కచ్ ...5లో



సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం చేయండి

- వార్డు కార్యాలయాల ప్రారంభంతో ప్రజలతో మమేకం : కేటీఆర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని అభిప్రాయపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్లతో మంత్రి మంగళవారం ప్రగతిభవన్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ...6లో

భవనం పైనుంచి పడి విద్యార్థిని మృతి

- బాచుపల్లి నారాయణ కళాశాలలో ఘటన
- ఆత్మహత్యా.. ప్రమాదమా.. లేక హత్యా.. అనే కోణంలో పోలీసుల దర్యాప్తు



(ఫైల్)

నవతెలంగాణ-దుండిగల్

కాలేజీలో చేరిన వారం రోజులకే హాస్టల్ భవనం పైనుంచి పడి ఇంటర్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ...5లో



నేటినుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- సర్వంసిద్ధం చేసిన అధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 22వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వాటిని నిర్వహిస్తారు. అబ్బాయిలు 41,526 మంది, అమ్మాయిలు 30,155 మంది కలిపి 71,681 మంది విద్యార్థులు హాజరవుతారు. ఈ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు సర్వంసిద్ధం చేశారు. బుధవారం మొదటిరోజు ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్-ఏ), ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1 (కాంపొజిట్ కోర్సు), ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-2 (కాంపొజిట్ కోర్సు) పరీక్షను నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 259 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం 259 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 259 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను, 2,800 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదు. ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయంలో కంట్రోల్ రూం (040-23230942)ను ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో మరో 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలు :మంత్రి గంగుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మరో 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను ప్రభుతం మంజూరు చేసిందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. వెనుకబడిన వర్గాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. నూతన బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలకు త్వరలోనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే తరగతుల ప్రారంభానికి సీఎం, సంబంధిత శాఖ మంత్రి ఆదేశాలతో అన్ని చర్యలు తీసుకుంటున్నామని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అదే ప్రకటనలో తెలిపారు. గతంలో వర్గల్ కాలేజీకి అదనంగా 2022 - 23 విద్యా సంవత్సరంలో నూతనంగా 15 గురుకుల డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసి క్లాసులను ప్రారంభించాలని గుర్తుచేశారు. ఇందులో రెండు వ్యవసాయ డిగ్రీ కాలేజీలున్నాయని తెలిపారు. తాజాగా జిల్లాకొక డిగ్రీ కాలేజీకి సీఎం అనుమతులనిస్తూ మరో 17 డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడంతో బీసీలకు నాణ్యమైన విద్య అందుతున్నదని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలోనే 33కొత్త గురుకులాల్ని సైతం ప్రారంభించామని మంత్రి తెలిపారు.

నారాయణ యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలి

- బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థి మరణంపై విచారణ జరపాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని నారాయణ కార్పొరేట్ కళాశాలలో హాస్టల్ భవనంపై నుంచి పడి విద్యార్థి మరణించిన ఘటనకు సంబంధించి ఆ కాలేజీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బాసర ట్రిపుల్‌ఐటీలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీపికా అడ్మినిస్ట్రేటివ్ భవనం బాత్రూమ్‌లో అనుమానాస్పద స్థితిలో మరణించిన ఘటనపై కూడా ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని బాచుపల్లిలో కార్పొరేట్ నారాయణ జూనియర్ కళాశాలలో హాస్టల్స్ భవనంపై నుంచి పడి వంశిక అనే మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని చనిపోయిందని తెలిపారు. పూర్తిస్థాయిలో తరగతులు ప్రారంభం కాకముందే హాస్టళ్లలో విద్యార్థులను పెట్టి తరగతులు బలవంతంగా నడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ ఒత్తిడి కారణంగానే ఆ విద్యార్థిని చనిపోయిందని విమర్శించారు. తక్షణమే విచారణ జరిపించి, ఆ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ట్రిపుల్‌ఐటీలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని, సరైన సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు. ఈ మరణంపై సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

నారాయణ విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలో విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై విచారణ జరిపి, ఆ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని కోరింది. ఈ మేరకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎం పరశురాం, ప్రధాన కార్యదర్శి విజయ్‌ఖన్నా ఒక ప్రకటన విడుదల చేశారు. బాచుపల్లి నారాయణ కాలేజీలో వంశిక అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోయారని తెలిపారు. ర్యాంకుల వేటలో విద్యార్థులను బలి చేస్తున్న కార్పొరేట్ కాలేజీ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలతో స్వాగతం పలికిన సర్కారు బడులు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ విద్యను నీరుగార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరైంది కాదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రంలో విద్యార్థులు నూతనోత్తేజంతో పాఠశాలలకు వస్తున్నారని తెలిపారు. కానీ విద్యార్థులు రాగానే పాఠశాలలు మాత్రం సమస్యలతో నిండిపోయి స్వాగతం పలుకుతున్నాయని పేర్కొన్నారు. వాటిని పరిష్కరించకుండా అధికారులు చోద్యం చూడడం సరైంది కాదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయకపోవడం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. విరిగిన చెట్లు, కూలిన గోడల మధ్య విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన వసతులు కల్పించకుండా విద్యా బోధన అందించడమంటే వారిని చదువుల నుంచి దూరం చేయడమే తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు కార్యాలయాలకే పరిమితమై ప్రభుత్వ పాఠశాలలను ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణను చేపట్టాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నీట్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

- ఏపీకి చెందిన బోర వరుణ్ చక్రవర్తి, తమిళనాడుకు చెందిన ప్రభంజన్ ప్రథమం
- తెలంగాణకు చెందిన రఘురాంరెడ్డికి 15వ ర్యాంకు
- దేశవ్యాప్తంగా 11,45,976 మంది ఉత్తీర్ణత
- ఫలితాలు విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)-2023 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. తమిళనాడుకు చెందిన ప్రభంజన్ జె, ఏపీకి చెందిన బోర వరుణ్‌చక్రవర్తి 99.9999019 పర్సెంటైల్‌తో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించారు. 99.9998528 పర్సెంటైల్‌తో తమిళనాడుకు చెందిన కౌస్తవ్ బౌరి మూడో ర్యాంకులో నిలిచారు. తెలంగాణకు చెందిన కంచని గేయాంత్ రఘురామ్ రెడ్డి 99.999068 పర్సెంటైల్‌తో 15వ ర్యాంకు, బోడెద్దుల జాగృతి 99.9962719 పర్సెంటైల్‌తో 49వ ర్యాంకును పొందారు. అంటే టాప్ 50 ర్యాంకుల్లో తెలంగాణ విద్యార్థులు ఇద్దరున్నారు. తెలంగాణకు చెందిన లక్ష్మి రష్మిత గండికోట 52వ ర్యాంకు, గిలడ ప్రాచి 65వ ర్యాంకును సాధించారు. దేశవ్యాప్తంగా 20,87,462 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 20,38,596 మంది నీట్ రాతపరీక్షకు హాజరయ్యారు. 11,45,976 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ నుంచి 73,883 మంది దరఖాస్తు చేయగా, 72,842 మంది పరీక్ష రాశారు. వారిలో 42,654 మంది అర్హత పొందారు. తెలంగాణకు చెందిన తెల్ల వరుణ్‌రెడ్డి ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఐదో ర్యాంకు సాధించారు. కొల్లబత్తుల ప్రీతం సిద్ధార్థ్ ఎస్సీ కేటగిరీలో ఏడో ర్యాంకు, లవుడి మధు బాలాజి ఎస్టీ కేటగిరీలో మూడో ర్యాంకును పొందారు.

నీట్ ఫలితాల వివరాలు

లింగం	దరఖాస్తు	హాజరు	ఉత్తీర్ణత
అబ్బాయిలు	9,02,936	8,81,967	4,90,374
అమ్మాయిలు	11,84,513	11,56,618	6,55,599
ట్రాన్స్‌జెండర్లు	13	11	3
మొత్తం	20,87,462	20,38,596	11,45,976

టాపర్లు వీరే

ర్యాంకు	అభ్యర్థి పేరు	రాష్ట్రం
1	ప్రభంజన్ జె	తమిళనాడు
2	బోర వరుణ్ చక్రవర్తి	ఏపీ
3	కౌస్తవ్ బౌరి	తమిళనాడు
4	ప్రంజల్ అగర్వాల్	పంజాబ్
5	ధ్రువ్ అద్వానీ	కర్నాటక
6	సూర్య సిద్ధార్థ్ ఎన్	తమిళనాడు
7	శ్రీనికేత్ రవి	మహారాష్ట్ర
8	స్వయం శక్తి త్రిపాఠి	ఒడిశా
9	వరుణ్ ఎస్	తమిళనాడు
10	పార్థ్ ఖండేల్‌వాలా	రాజస్థాన్

సమస్యలను పరిష్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : రేషన్ డీలర్ల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో హామీ ఇచ్చినట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఆ సంఘం అధ్యక్షులు నాయికోటి రాజు, నేతలు పుస్తే శ్రీకాంత్, శ్రీధర్ వల్లాల, చారీ తదితరులు పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో 17 వేలకుపైగా రేషన్ డీలర్ల కుటుంబాల సమస్యల పరిష్కారానికి మంత్రి కృషి చేస్తున్నారని వారు వివరించారు.

ఏ మొఖం పెట్టుకుని ఖమ్మం వస్తున్నారు?

- ఆ నైతిక అర్హత మీకు లేదు. • రాజకీయ చైతన్యం జిల్లా అంటూ వ్యాఖ్యలు
- అది బీజేపీ వలలో పడబోదని హెచ్చరిక • ధరణిపై అఖిలపక్షం నిర్వహించాలని డిమాండ్ : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఖమ్మం వచ్చి మాట్లాడే నైతిక అర్హతే లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎన్ బాలమల్లేశ్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ తెలంగాణకు పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను పక్కన పడేసి అమిత్‌షా ఇప్పుడు ఇక్కడికొచ్చి ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వామపక్షాల ఖిల్లా అనీ, ఇక్కడ కాషాయపార్టీ వలకు చిక్కే చాపలు లేవన్నారు. విషం కక్కే పాములు కూడా కాలకూటంలాంటి విషం చిమ్మే బీజేపీకి భయపడుతున్నాయని ఎద్దేవా చేశారు. అంగట్లో సరుకు లాగా ఎవరో ఒకరు దొరకకపోతారా?అనే ఉద్దేశంతో ఖమ్మానికి అమిత్ షా వస్తున్నారని తెలిపారు. ఆయన పార్టీ ఆటలు ఇక్కడ సాగబోవని హెచ్చరించారు. తొమ్మిదేండ్లుగా ప్రజల సమస్యలు పట్టించుకోని బీజేపీ సర్కార్.. దేశాన్ని దక్షిణ, ఉత్తర ప్రాంతాలుగా విభజించాలని కుట్రలు చేస్తోందన్నారు. మోడీ, అమిత్‌షా కవలపిల్లలని విమర్శించారు. వీరిద్దరు కలిసి దేశాన్ని అదోగతిపాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

'ధరణి' పోర్టల్‌ను ఎత్తివేయాలనే వాదనను తాము సమర్థించడం లేదనీ, అందులో ఉన్న లోటు పాట్లను సరిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అసెంబ్లీలో సీఎం ప్రకటించిన విధంగా పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సమగ్ర చట్టం తేవాలన్నారు.

వారి సమస్యలపై పోరాడుతామని చెప్పారు. సింగరేణి ఆదాయ వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలనీ, వారికి ఇండ్లు ఎందుకు నిర్మించి ఇవ్వటంలేదో చెప్పాలని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామనీ, ఆ పొత్తు యథాతథ స్థితిలో ఉనట్లుగా తాము భావిస్తున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా కూనంనేని చెప్పారు. బీజేపీపై పోరాటానికి కేసీఆర్ నాయకత్వం వహించాలనీ, ఆ విషయంలో ఆయన మెత్తబడితే తమ విశ్వాసం సన్నగిల్లుతుందని చెప్పారు. సీఎం అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదా? అన్న ప్రశ్నకు తాము అపాయింట్ మెంట్ అడగలేదు, వారు ఇవ్వలేదని చెప్పారు. ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసే పోతాయని చెప్పారు. అజీజ్ పాషా మాట్లాడుతూ బాలాసోర్ రైలు రైలు ప్రమాదం విషయంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.

మిషన్ భగీరథలో ఘనంగా మహిళా దినోత్సవం

- హెల్త్‌క్యాంపు ఏర్పాటు • ఆటల పోటీల నిర్వహణ



నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం హైద్రాబాద్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో 'మహిళా సంక్షేమ దినోత్సవం' నిర్వహించారు. ఆ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం కపాకర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ మహిళా ఉద్యోగులు, సిబ్బందికి క్విజ్, క్యారమ్స్ ,రంగోలి, మ్యూజికల్ చైర్‌తో పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన ఉద్యోగులకు ఇంజినీర్ ఇన్ చీఫ్ కపాకర్‌రెడ్డి బహుమతులు అందచేశారు. ఇందులో సీఈ వినోబాదేవి, లలిత , ఇతర సీఈలు, రంగారెడ్డి జిల్లా ఈఈ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. దాదాపు రెండువందలమంది ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఎన్సీ కపాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల అమలులో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. చురుగ్గా పనిచెయ్యడం మూలానే మిషన్ భగీరథ ప్రాజెక్టు తొందరగా పూర్తయి ఇంటింటికి తాగునీరు అందుతున్నదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆలోచనను కార్యరూపంలోకి తెచ్చిన ఘనత ఉద్యోగులదేనని అభిప్రాయపడ్డారు. పథకాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా మన ఉద్యోగుల బాధ్యతను నెరవేర్చినట్టుగా భావించాలని చెప్పారు. సీఈలు వినోబాదేవి, లలిత మాట్లాడుతూ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst We'll take you home

CIN:L65990MH2010PLC240703,
Website: homefirstindia.com Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం-(రూల్ 8(6) క్రింద నోటీసు)

క్రింది సంతకందారులు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (హోమ్ ఫస్ట్) యొక్క అధీకృత అధికారిగా మాకు మీరు చెల్లించాల్సిన బాకీపడిన బకాయిలతో కలుపుకుని సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క నియమాలను ప్రకారం షెడ్యూల్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోబడినది. పేర్కొన్నట్లు నిర్ణయించిన రిజర్వ్ ధరకే దిగువ పేర్కొన్న దినపత్రికలో మేము ప్రచురించిన వేలం ప్రకటనలో సమాచారం ఉన్నది, అది దిగువ పేర్కొన్న తేదీ నాటి నోటీసును దయచేసి పరిశీలించండి. దిగువ పేర్కొన్న తేదీన వేలం షెడ్యూల్ చేయబడినది. ఎవరైనా బిడ్డరుదారు కొరత ఉంటే వేలం సఫలీకృతం కాదు.

ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా షెడ్యూల్‌లో పేర్కొన్నట్లు సెక్యూర్డ్ ఆస్తి(లు) "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రతిపాదికన" కంపెనీ యొక్క బకాయిలను రాబట్టుటకు కంపెనీకి అంగీకరించే నియమాల ప్రకారం ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం అందుబాటులో ఉంటుంది. కావున, చట్టంలోని నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్‌ను అనుసరించి, ఈ నోటీసు తేదీ నుండి 15 రోజుల్లోపు కంపెనీకి మొత్తాలను బకాయిలను మీరు చెల్లించి మరియు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను తిరిగి తీసుకొనుటకు మేము ఈ నోటీసు జారీచేస్తున్నాం, విఫలం చెందితే బకాయిలను తీర్చుటకు ఆస్తుల విక్రయించబడును. సర్ఫేసి చట్టం లేదా అమలులోవున్న ఏదేని ఇతర చట్టం క్రింద కంపెనీకి అందుబాటులోగల ఏదేని ఇతర హక్కులకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంది. ఆసక్తిగల పార్టీలు వారి ఆఫర్లను సమర్పించుటకు తదుపరి వివరాలు/ స్పష్టీకరణల కొరకు అధీకృత అధికారిని సంప్రదించండి. అమ్మకం అనునది సర్ఫేసిచట్టంరూల్స్ లోని నియమాలను అనుసరించి ఉంటుంది.

క్ర. సం.	ఖాతా/ హామీదారుల పేరు	ఆస్తి వివరాలు/ ఆస్తి యజమాని	డిమాండ్ నోటీసు నాటికి బాకీపడిన మొత్తం(రూ.లలో)	అమ్మకపు నోటీసు తేదీ	దిన పత్రిక	ఇ-వేలం తేదీ	రిజర్వ్ ధర (రూ.లలో)	అధీకృత అధికారి నెం.
1.	బోశెట్టి అంజన్ కుమార్, బోశెట్టి సంగీత	ఫ్లాట్ నెం. 23, ఫ్లాట్ నెం. 23 (నార్తర్న్‌పార్ట్) వెస్ట్‌పార్ట్, సర్వేనెం. 253, వార్డునెం. 4, బ్లాక్ నెం. 11, అన్మగల్ హయాత్‌నగర్‌గ్రామం, హయాత్‌నగర్ రెవెన్యూ మండలం, జీహెచ్ఎంసి హయత్‌నగర్ సర్కిల్-3 పరిధి, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500070	14,52,918	26-05-2023	బిజినెస్ స్టాండర్డ్ మరియు నవ తెలంగాణ	12-06-2023	22,00,000	7043288889

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు

రుణగ్రహీత/హామీదారులను ఈ నోటీసు తేదీ నుండి 15 రోజుల ముందుగా తాజా వడ్డీ మరియు సహాయక ఖర్చులతోపాటుగా డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాలను చెల్లించాల్సిందిగా కోరుతున్నారు, విఫలం చెందితే ఆస్తి వేలం వేయబడును/ విక్రయించబడును మరియు మిగిలిన బకాయిలు ఏవేని ఉన్నట్లో, వడ్డీ & ఖర్చులతో రికవరీ చేయబడును.

తేదీ: 14-06-2023,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

ఒక్కరోజు ముందుకు అమిత్‌షా పర్యటన

- నేడు హైదరాబాద్‌కు రాక
- సినీ ప్రముఖులు రాజమౌళి, ప్రభాస్‌తో ప్రత్యేక భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పర్యటన ఒక్కరోజు ముందుకు జరిగింది. వాస్తవానికి మొదట ప్రకటించిన షెడ్యూల్‌లో 15న రాష్ట్రానికి ఆయన రావాలి. మొదట భద్రాచలం రామాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, ఆ తర్వాత ఖమ్మంలో బహిరంగ సభలో పాల్గొనాలి. ప్రస్తుతం ఆ షెడ్యూల్ మారింది. మధ్యలో కొత్తగా పలువురు ప్రముఖులతో భేటీ, రాష్ట్ర బీజేపీలో జరుగుతున్న పరిణామాలు సెట్‌రైట్ చేసేందుకు ఆయన ఒక్కరోజు ముందే వస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే అమిత్‌షా బుధవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. టాలీవుడ్ దర్శకుడు రాజమౌళి, సినీ నటుడు ప్రభాస్‌తో ఆయన ప్రత్యేకంగా భేటీ కానున్నట్టు తెలిసింది. రాజకీయంగా వారిద్దరూ బీజేపీకి దగ్గరగా ఉంటున్న కుటుంబాలకు చెందిన వాళ్లే కావడంతో ఈ భేటీపై అసక్తి నెలకొంది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకున్నది.

కరూర్ వైశ్యా బ్యాంక్

KVB

అమీర్‌పేట బ్రాంచ్:
8-3-945, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్టేట్, బాటా లేన్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఎదురుగా, అమీర్‌పేట, హైదరాబాద్-500 073, తెలంగాణ. 040-23730264/364

బంగారునగల వేలం ప్రకటన

మా బ్యాంకు శాఖలయందు ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు వారి తాలూకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. లోన్ దరఖాస్తులో సూచించిన చిరునామాకు నోటీసులు పంపించినా ఋణము తిరిగి చెల్లించనందువల్ల క్రింద కనబరిచిన బ్రాంచి అభరణములను వేలం వేయబడును

క్ర. సం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రాములలో	రిజర్వు ధర	ధరావత్తు
	వేలం తేది : 23.06.2023, మ॥ 03.00 గం॥లకు			
1.	రజనీ మిర్యాసం, ఫ్లాట్ నెం.502, 5వ అంతస్తు, ఎంప్లాయర్ కాలనీ, మణికొండ, హైదరాబాద్-500008.	స్థూల 98.90	రూ. 475000	రూ. 47500
2.	వెంకట సత్యనారాయణ గొల్ల, 1-23-270/2, టెలికాం కాలనీ మెయిన్ రోడ్, కంజిగూడ, హైదరాబాద్-500015	స్థూల 704.3	రూ. 3660000	రూ. 366000
	వేలం తేది : 26.06.2023, మ॥ 03.00 గం॥లకు			
3.	వెంకట సత్యనారాయణ గొల్ల, 1-23-270/2, టెలికాం కాలనీ మెయిన్ రోడ్, కంజిగూడ, హైదరాబాద్-500015	స్థూల 248.9	రూ. 1281000	రూ. 128000
4.	నల్లపోతుల మధు, ఫ్లాట్ నెం 423, SPR హిల్స్, గంగా వైన్స్ దగ్గర, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ 500018.	స్థూల 42.15	రూ. 218000	రూ. 21800
	వేలం తేది : 01.07.2023, మ॥ 03.00 గం॥లకు			
5.	జక్కిడి వంశీకాంత్ రెడ్డి, 32-127-135/A, మిలిటరీ డైరీ ఫామ్ రోడ్, బొల్లారం, హైదరాబాద్ 500015.	స్థూల 27.25	రూ. 140000	రూ. 14000

ముఖ్యమైన నియమ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణగ్రహీతకు జారీ నోటీసులు లవి ఏకారణము చేతనైనను తిరిగి వచ్చినచో దీనినే ఆఖరీ నోటీసుగా భావించవలెను. 2). ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3). ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మ॥3.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. 4). విజయవంతమైనవి పాటదారుడు వేలం తేది 23.06.2023, 26.06.2023 మరియు 01.07.2023 మ॥03.00 గం॥లలోధరావత్తు మినహా మిగిలిన మొత్తమును చెల్లించి, నగలను సొంత బాధ్యత వహించి పొందవలెను. 5). నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 6). ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండా వేలమును పాక్షికముగాను, మొత్తంగాను రద్దు చేయుటకు అధికారము బ్యాంకుకు కలదు. 7). పాటదారుడు సరైన గుర్తింపు కార్డు మరియు చిరునామా రుజువులను ప్రథమంగా దాఖలు చేయుట తప్పనిసరి. 8). ఇతర ముఖ్య నియమ నిబంధనల కొరకు బ్రాంచినందు సంప్రదించగలరు. 9). ఆభరణాల అమ్మకంపై GST వర్తించును. సంప్రదించండి: 8008998849

తేది : 13.06.2023, స్థలం : హైదరాబాద్ Sd/- బ్రాంచి మేనేజర్

ఫారం A
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

విభా అగ్రో టెక్ లిమిటెడ్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

	విభా అగ్రో టెక్ లిమిటెడ్ సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు	విభా అగ్రో టెక్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేదీ	10th May 1995
3.	ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డు చేసిన కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్- హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు	CIN: U24110TG1995PLC029318
5.	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	ఫ్లాట్ నం.601, ఎ&బి సుల్తాన్ సిరిసంపద నెం.6-3-1090/ ఏ/1, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082
6.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేదీ	ఉత్తర్వు తేదీ: 05 జూన్, 2023 ఉత్తర్వు స్వీకరించిన తేదీ: 13 జూన్, 2023
7.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేదీ	02 డిసెంబర్, 2023
8.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	పేరు: రాం రతన్ కానూంగో IBBI Registration No: IBBI/IPA-001/IP-P00070/2017-18/10156
9.	బోర్డులో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: 708, రహేజ సెంటర్, నారిమన్ పాయింట్,ముంబయి-400021, మహారాష్ట్ర Email: rrkanoongo@gmail.com
10.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	హెడ్‌వే రిజొల్యూషన్ అండ్ ఇన్సాల్వెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 708, రహేజ సెంటర్, నారిమన్ పాయింట్, ముంబయి-400021, మహారాష్ట్ర Email: cirpvibha@gmail.com
11.	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేదీ	27 జూన్, 2023 (ఉత్తర్వు స్వీకరణ తేదీ నుండి 14 రోజులు)
12.	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఏ) యొక్క నిబంధన (బి) లో క్రెడిటార్ల తరగతులు, ఏదైనా ఉన్నచో	వర్తించదు, బిఆర్‌పికు అందుబాటులోగల సమాచారం ప్రకారం
13.	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	వర్తించదు
14.	సంబంధిత ఫారాలు మరియు అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	Web link: https://ibbi.gov.in/downloadform.html భౌతిక చిరునామా: ఎంట్రీ నెం. 10కు ఎదురుగా పేర్కొనట్లు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి (ఐబి) నెం.645/7/హెచ్‌డిబి/2018 తేదీ.5 జూన్, 2023లో దీని ఉత్తర్వు ఆధారంగా (ఉత్తర్వు 13 జూన్, 2023న స్వీకరించబడినది) విభా అగ్రోటెక్ లిమిటెడ్ యొక్కకార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్, హైదరాబాద్ (బెంచ్-1) ఆదేశించింది.
విభా అగ్రోటెక్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 27-06-2023న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్నచిరునామాలో ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదాఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.
తప్పుడు లేదా తప్పుదోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

సం/-
ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి పేరు మరియు సంతకం:
రాం రతన్ కానూంగో

తేది: 14 జూన్, 2023
ప్రదేశం: ముంబయి

IBBI Registration No: IBBI/IPA-001/IP-P00070/2017-18/10156
ఏఎఫ్ఏ చెల్లుబాటు 10 నవంబర్, 2023 వరకు

SBI

ఎస్ఎంఇ సెంటర్, సికింద్రాబాద్,
ప్యాట్నీ సెంటర్, సికింద్రాబాద్-500003.
PH.No : 040-27883524 Email: sbi.05015@sbi.co.in

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎంఇ సెంటర్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తం 20.07.2021 నాటికి బకాయి రూ.13,05,443/- (రూపాయలు పదమూడులక్షల ఐదువేల నాలుగువందల నలభైమూడు మాత్రమే) ప్లస్ దానిపై వడ్డీ & వ్యయాలను తిరిగిచెల్లించమని రుణగ్రహీత: మెసర్స్ హెచ్ ఎన్ ఎస్ క్లాసింత్ కంపెనీ షాప్ నెం.11& 12, బ్లాక్ నెం.5, ప్రజయ్ గృహోతార అపార్ట్‌మెంట్స్, కొంపల్లి, రంగారెడ్డి-500014. రుణగ్రహీత: ప్రతినిధియైన దీని యజమాని: శ్రీ.సయ్యద్ నదీముల్లా హుస్సైనీ, 20-1-325/4, కాలోబజార్, హుస్సైనీ ఆలామ్, బహదూర్‌పుర, హైదరాబాద్-500064. హామీదారు: శ్రీమతి అహ్మది బేగం భర్త సయ్యద్ హబీబుల్లా హుస్సైనీ, 20-1-325/4, కాలోబజార్, హుస్సైనీ ఆలామ్, బహదూర్‌పుర, హైదరాబాద్-500064. ఖాతా నెం.31778440866/ 40286887994/ 39606499599/ 39478233295 వారిని కోరుతూ తేదీ.26-07-2021నాటి డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 9 జూన్, 2023న స్వాధీనంలోకి తీసుకోవడమైనది.
ప్రధానంగా రుణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏమేని లావాదేవీలను జరుపదలచిన వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎంఇ సెంటర్, సికింద్రాబాద్ వారికి 20.07.2021 నాటికి బకాయిలు రూ.13,05,443/-(రూపాయలు పదమూడులక్షల ఐదువేల నాలుగువందల నలభైమూడు మాత్రమే) (ప్రస్తుతం బాకీపడినవి రూ.14,92,267/- + వడ్డీ) ప్లస్ దానిపై వ్యయాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్క వివరణ:

కోకాతట్టి, హైదరాబాద్, ఆం.ప్ర వద్దగల మున్సిపల్ నెం.20-1-325 (పాత నెం.669) కలిగిన ఇంటి భాగం మొత్తం, విస్తీర్ణం (184.78) చ.గ.లు, (154.50) చ.మీ.లకు సమానమైనది మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్యాసెజ్ 6' 3" వెడల్పు, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం.20-1-313, తూర్పు: ఇంటి నెం.20-1-325 భాగం, పడమర: ఇంటి నెం.20-1-325 భాగం.
ఎస్ఆర్‌ఓ. చార్మినార్ వద్ద రిజిస్టర్డుగల రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.818/95 తేదీ.06.10.1995 ఆధారంగా శ్రీమతి అహ్మదీ బేగం భర్త శ్రీ.సయ్యద్ హబీబుల్లా హుస్సైనీకు చెందిన ఆస్తి.

తేది: 08-06-2023,
ప్రదేశం: సికింద్రాబాద్

అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కొత్త మహేష్ & కొత్త ఉమాదేవి/ ఇంటి నెం.11-82/32/2/ఏ/1 29/ పార్ట్, ఇంటి నెం.11-82/32/2/ఏ/ 1, నివాసిత ఇల్లు, తోడెళ్లగూడెం 236/ఏఏ, మల్కాపూర్ గ్రామం, హైదరాబాద్- 500039 LBHYD00005948452 & LBMEK00005887296	నిర్మితమైన-గ్రౌండ్ ఫ్లోర్ 530.00చ.అ.లు & మొదటి అంతస్తు 530.00చ.అ.లలో 96.66చ.గ.లు లేదా 78.29 చ.మీ.ల విస్తీర్ణంతో దిగువ ఇవ్వబడిన అనుబంధం-1ఏ ప్రకారం సర్వేనెం.236/ఏలోని ప్లాట్ నెంబరు-29 పార్ట్‌పై నిర్మించిన నివాసిత ఇల్లు (జి+1) నెం.11-82/32/2/ఏ/1 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: నారాయణ ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం.27 & 28, తూర్పు: 33'.00 వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.29 యొక్క మిగిలిన భాగం. పెద్దూలు ఆస్తి తోడెల్‌గూడెం హెచ్/ఓ. మల్కాపూర్ గ్రామం& గ్రామపంచాయతీ లిమిట్స్, రెవెన్యూ మండలం, మండలం, పరిషత్ కొండాపూర్, సంగారెడ్డి జిల్లా, టి.ఎస్. రిజిస్ట్రేషన్ జిల్లా సదాశివపేట్, సంగారెడ్డి జిల్లా జెడ్.పి. & రిజిస్ట్రేషన్ జిల్లా, సంగారెడ్డి వద్ద కలదు. లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 8 జూన్, 2023.	21/12/2022 Rs. 33,43,553/-	మెదక్ & హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 14 జూన్, 2023
ప్రదేశం: మెదక్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

OFFER OPENING PUBLIC ANNOUNCEMENT, DETAILED PUBLIC STATEMENT, DRAFT LETTER OF OFFER, CORRIGENDUM TO DRAFT LETTER OF OFFER AND LETTER OF OFFER PURSUANT TO AND IN ACCORDANCE WITH REGULATION 18(7) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AND SUBSEQUENT AMENDMENTS THERETO ("SEBI (SAST) REGULATIONS"), FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

NUTRICIRCLE LIMITED

CIN: L18100TG1993PLC015901
Registered Office: 5-8-272, Flat No. 201, Ayesha Residency, Opp. City Convention Centre, Public Garden Road, Nampally, Hyderabad, Telangana - 500001, India.
Tel No.: 9030528805; Email: nutricirclelimited@gmail.com; Website: www.nutricircle.biz

This Pre-offer opening advertisement cum corrigendum to the DPS ("**Advertisement**") is being issued by Fedex Securities Private Limited, the Manager to the Open Offer ("**Manager to the Offer" or "Manager**"), for and on behalf of the Hitesh Mohanlal Patel ("**Acquirer**") (hereinafter collectively referred to as the "**Acquirer**") along with **Bhavna Hitesh Patel ("PAC 1"), Dimple Vipul Patel ("PAC 2"), Vipul Mohanlal Patel ("PAC 3"), Vaishali Vijay Patel ("PAC 4") And Vijay Jeevan Patel ("PAC 5") (hereinafter "PAC 1", "PAC 2", "PAC 3", "PAC 4" And "PAC 5" collectively referred to as "PACS")**, pursuant to and in accordance with Regulation 18(7) of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto (**"SEBI (SAST) Regulations"**), in respect of the Open Offer for acquisition up to **70,663 (Seventy Thousand Six Hundred Sixty-Three)** fully paid-up Equity Shares of face value of **Rs. 10/- (Rupees Ten Only)** each, representing the 26% of the Voting Share Capital of Nutricircle Limited ("**Target Company**"), at a price of **Rs. 180/- (Rupees One Hundred and Eighty Only)** per Equity Share ("**Offer Price**") payable in cash.

This Advertisement cum corrigendum to the DPS should be read in continuation of and in conjunction with:
a) the Public Announcement dated January 04, 2023, in relation to the Offer ("**PA**");
b) the Detailed Public Statement ("**DPS**") that was published on January 11, 2023 in the Business Standard Newspaper (English - All Editions), Nava Telangana Newspaper (Hyderabad Edition), Navshakti Newspaper (Mumbai Edition) and Business Standard Newspaper (Hindi - All Editions).;
c) the Draft Letter of Offer ("**DLOF**") filed with the Securities and Exchange Board of India ("**SEBI**") on January 18, 2023;
d) the corrigendum to the DPS filed dated January 26, 2023.
e) the Letter of Offer ("LOF") dated June 07, 2023 along with Form of Acceptance ("**FOA**") & Share Transfer Form.

This Advertisement cum corrigendum to the DPS is being published in all the newspapers in which the DPS was published.
For the purposes of this Advertisement, the following terms would have the meaning assigned to them herein below:
a) **"Identified Date"** means June 02, 2023, being the date falling on the 10th (tenth) working day prior to the commencement of the Tendering Period;
b) **"Public Shareholders"** Shall mean all the public shareholders of the Target Company who are eligible to tender their Equity Shares in the Open Offer, except the Acquirer, PACs, existing members of the promoter and promoter group of the Target Company, and persons deemed to be acting in concert with the Acquirer.
c) **"Tendering Period"** means the period from Friday, June 16, 2023 to Friday, June 30, 2023 (both days inclusive).

All Capitalised terms used but not defined in this Advertisement cum corrigendum to the DPS shall have the meaning assigned to such terms in the LOF.

1. **Offer Price:** The offer price is Rs. 180/- (Rupees One Hundred and Eighty Only) per Offer Share ("Offer Price") of the Target Company payable in cash.
2. **Recommendations of the Committee of Independent Directors of the Target Company ("IDC"):** The Committee of Independent Directors of the Target Company ("**IDC**") published its recommendation on the Offer on June 13, 2023 in the same newspapers in which DPS was published except for Lucknow edition which will be published on June 14, 2023. However, the Public Shareholders should independently evaluate the Offer and take an informed decision in the said matter. A summary of the relevant extract of the IDC recommendation is given below:

Members of the Committee of Independent Directors	1. Gaurav Pankaj Shah - Chairman 2. Yezdi Jal Batliwada - Member 3. Mohita Gupta - Member
Recommendation on the Open Offer, as to whether the Offer is fair and reasonable	The IDC is of the opinion that the Offer Price of Rs. 180/- (Rupees One Hundred and Eighty Only) per Equity Share offered by the Acquirer and the PAC vide Letter of Offer dated June 07, 2023, is in accordance with the SEBI (SAST) Regulations and is fair and reasonable. Based on the above, the IDC is of the opinion that the Open Offer is in compliance with the SEBI (SAST) Regulations, 2011 and to that extent is fair and reasonable.However, the shareholders should independently evaluate the Offer, market performance of the Equity Shares of the TC and take informed decisions.
Summary of reasons for recommendation	IDC has evaluated the Public announcement dated January 04, 2023, the Detailed Public Statement dated January 11, 2023, Draft Letter of Offer dated January 18, 2023 and Letter of Offer dated June 09, 2023 cum corrigendum to the DLOF dated January 26, 2023. The IDC has taken into consideration the following factors for making its recommendations: The Equity shares of TC are infrequently traded within the meaning of regulation 2 (1) (j) of SEBI (SAST) Regulations, 2011 on BSE Limited. • Offer Price is justified in terms of parameters as specified under Regulation 8(1) read with Regulation 8(2) of SEBI (SAST) Regulations, 2011; • Keeping in view of the above fact, the IDC is of the opinion that the Offer Price of **Rs. 180/- (Rupees One Hundred and Eighty Only)** payable in cash per Equity Share to the Public Shareholders of the TC for this Offer is fair and reasonable. However, Public Shareholders should independently evaluate the offer and take informed decision on the matter.
Details of Independent Advisor (if any)	None.
Voting pattern (Assent/Dissent)	The recommendations were unanimously approved by the members of IDC.

3. **Other details of the Open Offer:**

3.1. The Open Offer is being made under Regulation 3(1), 3(2) and Regulation 4 of the SEBI (SAST) Regulations, 2011 and other applicable regulations of the SEBI (SAST) Regulations to the Public Shareholders of the Target Company.

3.2. The Open Offer is not a competing offer in terms of Regulation 20 of the SEBI (SAST) Regulations. Further, there has been no competing offer(s) to this Open Offer. The Open Offer is not conditional upon any minimum level of acceptance in terms of Regulation 19(1) of the SEBI (SAST) Regulations.

3.3. The dispatch (through electronic mode or physical mode) of the LOF dated June 07, 2023, to the Public Shareholders as on the Identified Date (being June 02, 2023), in accordance with Regulation 18(2) of the SEBI (SAST) Regulations, was completed on June 09, 2023 (which is before the last date as mentioned in the Revised Schedule of Activities). Additionally, the Acquirer also had dispatched the LOF on June 12, 2023 through speed post to the public shareholders of the Target company whose mail was bounced back. The Identified Date was relevant only for the purpose of determining the Public Shareholders as on such date to whom the LOF was to be sent. It is clarified that all the Public Shareholders (even if they acquire Equity Shares and become shareholders of the Target Company after the Identified Date) are eligible to participate in the Offer. A copy of the Letter of Offer (which includes the FOA and Form SH-4 for Public Shares holding shares in physical form) is expected to be available on the website of SEBI (www.sebi.gov.in) from which the Public Shareholders can download / print the same in order to tender their Equity shares in the Open offer.

3.4. In case of non-receipt/ non- availability of the FOA, the application can be made on plain paper in writing signed by the shareholder(s) during the Tendering Period along with the following details:
a) **In case the Equity Shares are held in dematerialized form:** Public shareholders who desire to tender their Equity Shares in the electronic / dematerialized form under the Offer would have to do so through their respective Selling Brokers by giving the details of Equity Shares they intend to tender under the Offer and as per the Procedure for Acceptance and Settlement of the Offer specified in section VIII page number 44 of the LOF.
b) **In case of Equity Shares are held in in physical form:** Public Shareholders holding Equity Shares in physical form may participate in the Open Offer through their respective Selling Broker by providing the relevant information and documents as per the Procedure for Acceptance and Settlement of the Offer specified in section VIII page number 44 of the LOF. Public Shareholders must ensure that the FOA, along with Share Transfer Form (SH - 4) and the requisite documents must reach the Registrar to the Offer within 2 (two) days of bidding by the Selling Broker.

Public Shareholders have to ensure that their order is entered in the electronic platform to be made available by BSE before the closure of the Open Offer.

4. **Any other changes suggested by SEBI:**
In accordance with Regulation 16(1) of the SEBI (SAST) Regulations, the Draft Letter of Offer dated January 18, 2023 ("DLOF") was submitted to SEBI on January 18, 2023. SEBI issued its observations on the DLOF vide its communication letter dated May 31, 2023. The comments as specified in the SEBI Observation letter have been duly incorporated in the LOF.
5. **Material Updates:**
There have been no material changes in relation to the Offer since the date of the DPS.
6. **Details regarding the status of Statutory and other Approvals:**
To the best of the knowledge of the Acquirer, as on the date of this Advertisement, there are no statutory, regulatory or other approvals required to acquire the Offer Shares that are validly tendered pursuant to the Open Offer or to complete this Offer.
7. **Revised Schedule of Activities:**

Sr. No.	Activity	Original Schedule of Activities (1)	Revised Schedule of Activities (2)
1.	PA for open offer	Wednesday, January 04, 2023	Wednesday, January 04, 2023
2.	Date of publishing of Detailed Public Statement	Wednesday, January 11, 2023	Wednesday, January 11, 2023
3.	Last date of filing Draft Letter of Offer with SEBI	Wednesday, January 18, 2023	Wednesday, January 18, 2023
4.	Last date for public announcement for competing offer(s) #	Thursday, February 02, 2023	Thursday, February 02, 2023
5.	Last date for receipt of comments from SEBI on the Letter of Offer	Thursday, February 09, 2023	Wednesday, May 31, 2023**
6.	Identified Date*	Monday, February 13, 2023	Friday, June 02, 2023
7.	Date by which the Letter of Offer is to be dispatched to the Equity Shareholders whose name appears on the register of members on the Identified Date.	Monday, February 20, 2023	Friday, June 09, 2023
8.	Last Date by which the committee of the independent directors of the Target Company shall give its recommendation to the shareholders of the Target Company for this Offer.	Wednesday, February 22, 2023	Tuesday, June 13, 2023
9.	Last date for revising the Offer Price / Offer Size.	Friday, February 24, 2023	Wednesday, June 14, 2023
10.	Date of publication of Offer Opening Public Announcement in the Newspapers.	Friday, February 24, 2023	Wednesday, June 14, 2023
11.	Date of commencement of the Tendering Period (Offer Opening Date).	Monday, February 27, 2023	Friday, June 16, 2023
12.	Date of closure of the Tendering Period (Offer Closing Date).	Monday, March 13, 2023	Friday, June 30, 2023
13.	Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Equity Shareholders of the Target Company.	Monday, March 27, 2023	Friday, July 14, 2023
14.	Last date for publication of post-Offer public announcement in the Newspapers.	Tuesday, April 04, 2023	Friday, July 21, 2023
15.	Last date for filing of final report with SEBI	Tuesday, April 04, 2023	Friday, July 21, 2023

(1) As disclosed in the Draft Letter of Offer.
(2) Where last dates are mentioned for certain activities, such activities may take place on or before the respective last dates.
As on the date of this LOF, there has been no competing offer.
*Date falling on the 10th Working Day prior to the commencement of the Tendering Period. The Identified Date is only for the purpose of determining the names of the shareholders as on such date to whom the Letter of Offer shall be sent. All owners (registered or unregistered) of Equity Shares of the Target Company (except the Acquirers and party to SPA) are eligible to participate in the Offer any time before the closure of the Offer.
** Actual date of receipt of SEBI observations on the DLOF.

The following are the changes incorporated in the LOF should be read as under the table of the revised schedule of activities under point 5 - Last date for receipt of comments from SEBI on the Letter of Offer instead of April 03, 2023 should be read as May 31, 2023

The Acquirer accepts full responsibility for the information contained in this Advertisement cum corrigendum to the DPS (except for the information pertaining to the Target Company, which has been sourced from publicly available sources or from information published or provided by the Target Company) and also for the obligations of the Acquirer as laid down in the SEBI (SAST) Regulations in respect of the Open Offer. The Acquirer would be severally and jointly responsible to ensure compliance with the SEBI (SAST) Regulations.

This Advertisement cum corrigendum to the DPS is expected to be available on SEBI's website at www.sebi.gov.in.

ISSUED ON BEHALF OF THE ACQUIRER BY MANAGER TO THE OFFER

FEDEX SECURITIES PRIVATE LIMITED
3rd Floor, B Wing, Jay Chambers, Dayaldas Road, Vile Parle - (East), Mumbai - 400 057, Maharashtra, India
Tel No.: +91 81049 85249 **E-mail:** mb@fedsec.in **Website:** www.fedsec.in
SEBI Registration Number: INM000010163 **Investor Grievance E-mail:** mb@fedsec.in **Contact Person:** Saipan Sanghvi

For and on behalf of the Acquirer & PAC

Bhavna Hitesh Patel ("PAC 1")	Dimple Vipul Patel ("PAC 2")	Vipul Mohanlal Patel ("PAC 3")	Vaishali Vijay Patel ("PAC 4")	Vijay Jeevan Patel ("PAC 5")
Sd/-	Sd/-	Sd/-	Sd/-	Sd/-

Place: Mumbai
Date: June 13, 2023

Hitesh Mohanlal Patel

Sanjan Comm.

సంపాదకీయం

కండక్టర్ల మెడపై కత్తి!



ఆర్టీసీ ఓ సేవా సంస్థ. సామాన్య ప్రజలను సకాలంలో తమ గమ్యాలకు చేర్చేందుకు ఏర్పడిన ముఖ్యమైన ప్రజారవాణా వ్యవస్థ. అలాంటి సంస్థను ఇప్పుడు కేవలం ఓ ఆదాయ వనరుగా మార్చే ప్రయత్నం జరుగుతున్నది. దీని కోసం ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులపై ఒత్తిడి పెంచుతున్నది. టార్గెట్లు పెట్టి మరీ వేధిస్తున్నది. మానసికంగా హింసిస్తున్నది. దీనికి ఉదాహరణే ఇటీవల మియాపూర్, మేడ్చల్ డిపోల వద్ద జరిగిన ఫ్లెక్సీల ఉదంతం.

> నిత్యం జనంతో కిటకిటలాడే హైదరాబాద్‌లో కూడా సర్వీసులు బాగా తగ్గించేశారు. దాంతో మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. గత్యంతరం లేక ప్రయివేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇలా ప్రజలను, కార్మికులను ఇద్దరినీ ఆర్టీసీ ఇబ్బందుల పాలు చేస్తున్నది. అధికారులు ఉద్యోగులను వేధించడంపై పెట్టిన ఆసక్తి బస్సుల సంఖ్య పెంచడం, రూట్ల సర్వీసులు పెంచడం, ప్రభుత్వం నుండి రావల్సిన బకాయిలపై పెడితే ఆర్టీసీ మరింత మెరుగ్గా నడుస్తుంది.

ఆర్టీసీ యాజమాన్యం ఇటీవల కొత్త బస్‌పాస్‌లను తీసుకొచ్చి ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నది. అయితే ఈ పాస్‌లు రోజుకు ఇన్ని కచ్చితంగా అమ్మాల్సిందే అంటూ కండక్టర్లకు టార్గెట్లు నిర్దేశించారు. కండక్టర్లు గొంతు అరిగిపోయేట్టు ప్రయాణికులకు అవగాహన కల్పించి మరీ అమ్మకాలు పెంచుతున్నారు. దీంతో ఆర్టీసీకి కొంత ఆదాయం పెరిగింది. ఇంకా పెంచాలని అధికారులు కండక్టర్లను ఒత్తిడి చేస్తున్నారు. ఒకవిధంగా చెప్పాలంటే గొంతు మీద కత్తి పెట్టినట్టు ప్రవర్తిస్తున్నారు. అమ్మలేక పోయిన కండక్టర్ల ఫొటోలను ఫ్లెక్సీల రూపంలో డిపోల వద్ద పెట్టి అవహేళన చేస్తున్నారు. అవమాన భారంతో ఉద్యోగులు కుంగిపోతున్నారు.

ఆర్టీసీపై సుమారు 48వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వీరికి సంబంధించిన ఒక్క ఆర్థిక సమస్య కూడా పరిష్కరించలేదు. పైగా 2017, 2021లో జరగాల్సిన వేతన సవరణ చేయలేదు. 2013లోని పే స్కేల్‌తోనే జీవితాలు కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో సుమారు వెయ్యి సర్వీసులు తగ్గించేశారు. కొత్త ఉద్యోగులను తీసుకోవడం లేదు. ఉన్న ఉద్యోగులకే పనిభారం పెంచారు. అయినా ఉద్యోగులు సేవా భావంతో శ్రమిస్తూనే ఉన్నారు. మరోవైపు ప్రభుత్వం మొదటి నుంచీ ఆర్టీసీకి ప్రాధాన్యం ఇవ్వడంలేదు. 2022-23 ఆర్థిక ఏడాదిలో బస్‌పాసుల రీయింబర్స్‌మెంట్ రూ.850 కోట్లు రావల్సి ఉంటే కేవలం రూ.295 కోట్లు మాత్రమే ఇచ్చింది. బడ్జెట్లో రూ.1500 కోట్లు కేటాయించి రూ.763 కోట్లు మాత్రమే విడుదల చేసింది. అధికారులేమో ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిల ఊసే ఎత్తకుండా ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారు.

హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ కార్మికులు 13,800 మంది వరకు ఉంటారు. అందులో ఎనిమిది వేల మంది కండక్టర్లు ఉన్నారు. నగరంలోని ట్రాఫిక్ రద్దీతో సమయానికి డ్యూటీ పూర్తి చేయడం జరిగే పని కాదు. అయినా సరే ఆ ఉద్యోగులు తమ రోజువారీ ట్రిప్పుల టార్గెట్ పూర్తి చేసిన తర్వాతనే ఇండ్లకు పోవాలి. దాంతో కొంతమంది రోజులో 12 నుంచి 14 గంటల వరకు కష్టపడుతున్నారు. ఇందులో మహిళా కండక్టర్లు కూడా ఎంతో మంది ఉన్నారు. వీరి కష్టాలైతే మాటల్లో చెప్పలేనివి. కొన్ని డిపోల్లో మరుగుదొడ్ల సదుపాయం లేక చుట్టుపక్కల ఇండ్ల వారిని బతిమాలుకుంటున్నారు. అయినా వీరి శ్రమను ఆర్టీసీ యాజమాన్యం గుర్తించడం లేదు. కనీసం అత్యవసర సమయాల్లో కూడా సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్నారు.

ఇప్పటికీ రాష్ట్రంలో ఆర్టీసీ హారన్ మోగని పల్లెలు 1200 ఉన్నాయి. వాటి గురించి అధికారులకు ఆలోచనే లేదు. నడుస్తున్న పల్లె వెలుగు బస్సుల్లో సగం అద్దె బస్సులే. 'కండక్టర్లు ప్రజా రవాణా సంస్థలకు ఆదాయం తేవట్లేదు. డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీటిని నివారించేందుకే ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టాం' అంటూ ఇటీవల జరిగిన సీఐఐ సమావేశంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కండక్టర్లను అవమానించాడు. దేశ వ్యాప్తంగా జనం రద్దీ ఉండే ప్రతీ చోట ప్రయివేటు బస్సులకు అనుమతించి ఆర్టీసీ నష్టాల్లో ఉందనడం హాస్యాస్పదం. పైగా నష్టాలకు కండక్టర్లను కారణం చేయడం ఘోరం. ఇక మన రాష్ట్రంలో ఇటీవల ఎలక్ట్రిక్ బస్సులు అద్దెకు తీసుకున్నారు. కార్మికుల శ్రమని ప్రయివేటు పరం చేయడానికి తప్ప ఈ బస్సుల వల్ల ఆర్టీసీకి ఎలాంటి లాభం లేదనేది జగమెరిగిన సత్యం.

ఇక నిత్యం జనంతో కిటకిటలాడే హైదరాబాద్‌లో కూడా సర్వీసులు బాగా తగ్గించేశారు. దాంతో మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. గత్యంతరం లేక ప్రయివేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇలా ప్రజలను, కార్మికులను ఇద్దరినీ ఆర్టీసీ ఇబ్బందుల పాలు చేస్తున్నది. అధికారులు ఉద్యోగులను వేధించడంపై పెట్టిన ఆసక్తి బస్సుల సంఖ్య పెంచడం, రూట్ల సర్వీసులు పెంచడం, ప్రభుత్వం నుండి రావల్సిన బకాయిలపై పెడితే ఆర్టీసీ మరింత మెరుగ్గా నడుస్తుంది.

సమస్యలకు మూలాలను పరిష్కరించకుండా ఆర్టీసీ ఉద్యోగులను మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని కార్మిక సంఘాలు మొత్తుకుంటున్నాయి. ఫలితంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం రోజురోజుకూ పెరిగిపోతుంది. స్వరాష్ట్రంలో అందరికన్నా ఎక్కువ నష్టపోయింది ఆర్టీసీ కార్మికులే అంటే అతిశయోక్తి ఏమీ లేదు! ఇప్పటికైనా సర్కారు స్పందించాలి.

పరిశోధనలో అమెరికా, ఐరోపాలను వెనక్కు నెట్టిన చైనా!


ఎం. కోటేశ్వరరావు

ప్రకృతి విజ్ఞానం (నేచురల్ సైన్స్)లో అమెరికాను వెనక్కు నెట్టి చైనా ప్రథమ స్థానానికి వచ్చిందన్నది ఒక నివేదిక. "మేలుకో అమెరికా : నవ కల్పన ఉత్పత్తిలో అమెరికాను అధిగమిస్తున్న చైనా" అనే శీర్షికతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఐటిఐఎఫ్) ఒక నివేదికలో హెచ్చరించింది. "చైనా నకిలీ సైన్సు పరిశ్రమ" అంటూ ఫైనాన్సియల్ టైమ్స్ పత్రిక ఒక పెద్ద నింద మోపింది. ఇవన్నీ ఇటీవల చైనా గురించి వచ్చిన విశ్లేషణలు, వార్తలకు సంబంధించిన అంశాలు. ప్రకృతి విజ్ఞానంలో చైనా తొలిసారిగా అమెరికాను అధిగమించి ఒకటవ స్థానంలో ఉన్నట్లు నేచర్ ఇండెక్స్ పేర్కొన్నది. అగ్రశ్రేణి పత్రికల్లో 2022 సంవత్సరంలో ప్రచురితమైన పరిశోధనా పత్రాల ఆధారంగా ఈ సూచికను రూపొందించారు. ఎనభై రెండు పత్రికల్లో చైనాకు చెందిన వారు సమర్పించిన పత్రాలు 19,373 కాగా అమెరికా నుంచి వచ్చినవి 17,610 ఉన్నాయి. ఏ దేశానికి చెందిన వారైనా ఏ దేశం నుంచి పత్రాలను సమర్పిస్తే వాటిని ఆ దేశాల ఖాతాలో వేస్తారు. ప్రకృతి విజ్ఞాన పరిశోధనా పత్రాల సమర్పణలో చైనా, అమెరికా, జర్మనీ, బ్రిటన్, జపాన్ మొదటి ఐదు స్థానాల్లో ఉండగా మన దేశం పదవ స్థానంలో ఉంది. భౌతిక, రసాయన శాస్త్ర పరిశోధనల్లో 2021లో చైనా మొదటి స్థానంలో ఉంది. తాజా సమాచారాన్ని పరిశీలించినప్పుడు భూమి, పర్యావరణ శాస్త్రాలలో కూడా తొలిసారిగా అమెరికాను వెనక్కు నెట్టి చైనా ముందుకు వచ్చింది. గతేడాది వివరాలను పరిశీలించినప్పుడు ప్రపంచ అగ్రశ్రేణి 50పరిశోధన ఉత్పాదక సంస్థలలో చైనా సైన్సెస్ అకాడమీ ఒకటవదిగా ఉండగా మొత్తం 19 చైనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఆ జాబితాలో ఉన్నాయి. 2010 నుంచి జాతీయ సమతూకంలో మార్పు ఉన్నట్లు నేచర్ ఇండెక్స్ ప్రకటన పేర్కొంది. 2018-2020 సంవత్సరాలలో ఉటంకించిన అగ్రశ్రేణి ఒకశాతం పరిశోధనా పత్రాలలో అమెరికా కంటే చైనావే ఎక్కువగా ఉన్నట్లు సైన్సెస్ అండ్ టెక్నాలజీ జపాన్ జాతీయ సంస్థ 2022 నివేదిక పేర్కొన్నది. నిజానికి 2018లోనే మొత్తం పరిశోధనా పత్రాల సమర్పణలో అమెరికా, ఐరోపాను వెనక్కు నెట్టి చైనా ముందుంది.


2018 నుంచి 2020వరకు ప్రపంచ శాస్త్ర పత్రాలలో 23.4శాతంతో చైనా అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతానికి జీవశాస్త్ర రంగంలోనే అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది. అమెరికా ఎన్నో శతాబ్దాలు ముందుండి పరుగులు పెడుతుంటే చైనా ఇటీవలనే నడక ప్రారంభించింది. అందుకే ఇప్పటికీ అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు కొన్ని రంగాలలో ముందున్నాయి. నోబెల్ బహుమతులను కొలబద్దగా తీసుకుంటే 403తో అమెరికా, 137తో బ్రిటన్, 114తో జర్మనీ మొదటి మూడు స్థానాల్లో ఉండగా చైనా తొమ్మిదితో 23వ స్థానంలో ఉంది. 2015లో పశ్చిమ దేశాల సైన్సు పత్రికలలో చైనా పరిశోధనా పత్రాలు కేవలం ఏడున్నరవేలు మాత్రమే ప్రచురణకు నోచుకోగా అమెరికా నుంచి 21వేలవరకు ఉన్నాయి. 2020 అమెరికా పత్రాలు స్వల్ప తేడాతో స్థిరంగా ఉండగా తరువాత తగ్గటం ప్రారంభమైంది. మరోవైపున అచిర కాలంలోనే చైనా దాన్ని అధిగమించింది. పశ్చిమ దేశాల పరిశోధనా సంస్థలు కొన్ని రంగాలలో తప్పనిసరైతే తప్ప చైనా లేదా మరొక వర్ధమాన దేశంతో సహకరించటం లేదన్నది తెలిసిందే. కొత్తవాటిని కనుగొనటం కాకుండా ఉన్నవాటిని కాపీ కొడుతుందని ఇప్పటికీ చైనా గురించి చెప్పేవారు మనకు కనిపిస్తారు. అదే నిజమైతే మిగిలిన దేశాలకూ అలాంటి అవకాశం ఉన్నట్లే, మరి అవెందుకు ఆ పని చేయటం లేదు? మన దేశంలో నకిలీ డిగ్రీలు, చివరికి పిహెచ్‌డి థీసిస్‌లను కూడా కొనుక్కొని పట్టాలు పొందవచ్చు కనుక అనేక మంది చైనా గురించి జరుగుతున్న ప్రచారాన్ని నమ్మటంలో వింత లేదు.

వాషింగ్టన్ డిసి కేంద్రంగా పని చేస్తున్న ఐటిఐఎఫ్‌కు చైనా మీద ఎలాంటి ప్రత్యేక అభిమానం ఏమీ ఉండదు, అది అమెరికాలోని ఒక స్వచ్ఛంద సంస్థ. ఈ ఏడాది జనవరిలో విడుదల చేసిన నివేదికలో అమెరికా పాలకవర్గానికి ఒక హెచ్చరిక చేసింది. చైనాను ఒక నవకల్పన దేశానికి బదులు అనుకరించేది అని తక్కువగా అంచనా వేస్తే తనకు తానే ఆపద కొనితెచ్చుకున్నట్లు అవుతుందని పేర్కొన్నది. 2020 నాటికి అంతర్జాతీయ పేటెంట్ కుటుంబాల (అమ్మా నాన్న పిల్లలు కుటుంబం అన్నట్లే, ఒక పేటెంట్ దానికి అనుబంధంగా పేటెంట్లు ఉండటాన్ని కూడా కుటుంబంగా పరిగణిస్తారు) సంఖ్య అమెరికా కంటే చైనాకు చెందినవి ఐదు రెట్లు ఉన్నట్లు చెప్పింది. నవకల్పనలో అమెరికా ఆధిపత్యాన్ని పునరుద్ధరించాలని విధాన నిర్ణేతలకు సూచించింది. మేడిన్ చైనా 2025 వ్యూహం ప్రకారం ఆ దేశం ముందుకు పోతున్నదని కూడా చెప్పింది. పరిశోధనా రంగంలో సాధిస్తున్న ప్రగతిని పేర్కొంటూ 2010లో ఐరోపా సమాఖ్య ప్రకటించిన పరిశోధన-అభివృద్ధి రంగంలో పెట్టుబడుల సూచికలో 1,400 కంపెనీలకు గాను 19 చైనా కంపెనీలుండగా 2020 నాటికి 278కి పెరగ్గా ఇదే కాలంలో అమెరికా సంస్థలు 487 నుంచి 449కి తగ్గాయి. సైన్స్, ఇంజనీరింగ్ పరిశోధనా పత్రాలు 2020లో 7,42,000 కాగా అవి అమెరికా కంటే 123.7శాతం ఎక్కువని ఐటిఐఎఫ్ పేర్కొన్నది. పేటెంట్ల లైసన్సు ద్వారా వచ్చే రాబడిలో అమెరికా ఎంతో ముందుంది. చైనాకు 2016లో అమెరికాకు వచ్చే రాబడిలో కేవలం రెండుశాతమే రాగా 2020 నాటికి 12శాతానికి పెరిగిందని ప్రపంచ బాంకు సమాచారం వెల్లడించింది. సూపర్ కంప్యూటర్లలో 2020 నాటికి 500 అగ్రశ్రేణి వ్యవస్థలకు గాను చైనాలో 214 ఉండగా అమెరికా 113 మాత్రమే ఉన్నాయి. పారిశ్రామిక రోబోల వినియోగంలో 2010 అమెరికాతో పోలిస్తే పదికి ఒకటి ఉండగా ఇప్పుడు అమెరికాతో సమంగా ఉన్నాయి. గణనీయ పురోగతి ఉన్నప్పటికీ చైనా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఐటిఐఎఫ్ పేర్కొన్నది.

ఎలక్ట్రిక్ బాటరీలు, హైపర్‌సోనిక్, 5జి, 6జి, నానో స్కేల్ మెటీరియల్స్, సింథటిక్ బయాలజీ వంటి కొన్ని రంగాలలో తిరుగులేనిదిగా ఉన్న చైనా 44 సాంకేతిక పరిజ్ఞానాల్లో 37లో ముందున్నదని ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పోలసీ ఇనిస్టిట్యూట్ అనే మేథో సంస్థ 2022 నివేదికలో పేర్కొన్నది. మిగిలిన ఏడింటిలో అమెరికా ముందున్నట్లు తెలిపింది. ప్రపంచంలోని పది అగ్రశ్రేణి పరిశోధనా సంస్థలు చైనాలో ఉన్నాయని, అమెరికాకంటే తొమ్మిది రెట్లు పరిశోధనా పత్రాలను అవి రూపొం దిస్తున్నట్లు , షీ జిన్‌పింగ్, అంతకు ముందున్న నేతల మార్గదర్శకత్వంలో ఈ కృషి కొనసాగుతున్నదని పేర్కొన్నది. అణ్వాయుధాలను మోసుకుపోగల హైపర్‌సోనిక్ క్షిపణులను 2021లో పరీక్షించిన తీరును చూసి అమెరికా గూఢచార సంస్థలు ఆశ్చర్యపడనవసరం లేదని, గడచిన ఐదు సంవత్సరాలలో ప్రపంచంలో పెద్ద ప్రభావం కలిగించే మొత్తం పరిశోధనా పత్రాల్లో 48.49శాతం ఒక్క చైనా నుంచే ఉన్నట్లు ఆస్ట్రేలియన్ సంస్థ పేర్కొన్నది.

> ఇంతవరకు ప్రపంచంలో చైనా గురించి చేసినన్ని తప్పుడు ప్రచారాలు మరొక దేశం గురించి లేవంటే అతిశయోక్తి కాదేమో! ఎవరు అవునన్నా కాదన్నా చైనా నేడు సాంకేతిక, ఆర్థిక రంగాల్లోనే కాదు, శాస్త్ర రంగంలో కూడా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలను సవాలు చేస్తూ ముందుకు పోతోంది. అది కూలిపోవాలి, పేలిపోవాలని ఎన్ని దుష్ట కోరికలు కోరుకున్న ప్పటికీ, కూలుతుందని తేదీలు, సంవత్సరాలను ఉటంకించినప్పటికీ అలాంటి జాడలేమీ లేవు. అనేక రంగాలలో ముందుకు పోవటానికి కారణం జనానికి జవాబుదారీగా ఉండే కమ్యూనిస్టు భావజాలం కలిగిన శక్తులు అక్కడ అధికారంలో ఉండటమే కారణం.


పరిశోధనల్లో వివిధ దేశాల మధ్య సహకారం కొత్తదేమీ కాదు. సహకరించిన వారెవరైనా ఏ దేశానికి చెందిన వారు పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తే దాన్ని ఆ దేశ ఖాతాలో వేస్తారు. చైనా నుంచి వస్తున్న పరిశోధనా పత్రాలు ఇతరుల సహకారంతో సమర్పిస్తున్నవని కొందరు చైనాను తక్కువ చేసి చూపేందుకు చూస్తున్నారు. రెండవది చైనా తమ పరిశోధన అంశాలను తస్కరిస్తున్నారని నిందిస్తున్నారు. మన దేశంతో సహా అనేక దేశాల సంప్రదాయ విజ్ఞానాన్ని అమెరికా, ఐరోపా దేశాలు అపహరించి తమ పేరుతో మేథో సంపత్తి హక్కులు పొందాయి. అందుకు ఒక చక్కటి ఉదాహరణ మన దేశం నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించినట్లు చెబుతున్న పసుపు మీద అమెరికా పేటెంట్ హక్కు దాఖలు పరచుకుంది. దాని మీద మన దేశం చట్టబద్ధమైన పోరాటం చేసి విజయం సాధించింది. ఇలాంటి అవకాశం ఏ దేశానికైనా ఉంది. కొందరు ఆరోపిస్తున్నట్లు చైనా కూడా అలాంటి పని చేస్తే దాన్ని కూడా కోర్టులకు లాగవచ్చు. ఎవరి విజ్ఞానాన్ని వారు పరిరక్షించు కోవచ్చు. విద్యుత్ బల్బును కనుగొన్నది ఎవరని అడిగితే ఠకీమని చెప్పే జవాబు థామస్ ఎడిసన్ అని వస్తుంది. కానీ ఎడిసన్ కంటే ముందే అనేక మంది దాని మీద పరిశోధనలు చేశారు, బల్బులను రూపొందించారు. దాని కొనసాగింపుగా ఎడిసన్ తన పరిశోధనలను జోడించి ఆ బల్బును వాణిజ్యపరంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించిన క్రమం గురించి పేటెంట్ పొందాడు. దాంతో పేరు అతనికి వచ్చింది. ఆ పరిశోధనలో అనేక మంది ఎడిసన్‌కు సహకరించారన్నది గమనిం చాలి. మరొకరెవరూ తదుపరి పరిశోధనలు చేయకూడదు, ఎడిసన్ లేదా అతని వారసులు మాత్రమే చేయాలంటే ఈ రోజు ఇన్ని రకాల బల్బులు వచ్చి ఉండేవి కాదు. పరిశోధనలకు మూలం అంతకు ముందున్న తరాల విజ్ఞానమే అన్నది తెలిసిందే.



చైనా శాస్త్రవేత్తల పరిశోధనల్లో పెద్దగా పస ఉండదు. నాసిరకం, ఇతరులు చేసిన వాటిని అటూ ఇటూ మార్చి నూతన పరిశోధనల పేరుతో సమర్పిస్తున్నారు, ఒకే వనరు నుంచి కాపీ పరిశోధనలు వస్తున్నాయి, ఇతరులు బొమ్మలను మరోకోణంలో కొత్తవిగా చూపుతున్నారు అనే ఆరోపణలు చేస్తున్నారు కొందరు. చైనాలో ఉన్న అవినీతిని తొలగించేందుకు ఎలాంటి కఠిన శిక్షలను అమలు చేస్తున్నారో తెలిసిందే. పరిశోధనా రంగంలో ఉన్నవారు కూడా అవినీతికి పాల్పడితేవారి నుంచి వచ్చిన వాటిని అంతర్జాతీయ సమాజం పక్కన పెట్టవచ్చు. పరిశోధనలను ప్రోత్సహించే క్రమంలో ప్రచురించిన పత్రాల ప్రాతిపదికన చైనా ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించిన కారణంగా కొందరు అవినీతికి పాల్పడి ఉండవచ్చు తప్ప మొత్తంగా నకిలీ అనే వారిని చేసేదేమీ లేదు. ఇప్పుడు అలాంటి ప్రోత్సాహకాలను నిలిపివేసింది. అక్కడ జరుగుతున్న అభివృద్ధి వాస్తవం, సాధిస్తున్న అద్భుతాలు నిజం. ఈ పూర్వరంగంలో చైనా మీద బురద చల్లేందుకు కుహనా శాస్త్ర పరిశ్రమ పేరుతో వారినీ వీరిని ఉటంకించి ఫైనాన్సియల్ టైమ్స్ ఒక కథను అల్లింది. చైనాదంతా బోగస్ అని అమెరికా ఇతరులను నమ్మించేందుకు ప్రచారం చేయవచ్చు తప్ప దాన్ని వారే నమ్మటం లేదు. చైనాతో పోటీని తట్టుకొనేందుకు వచ్చే పది సంవత్సరాల్లో శాస్త్ర పరిశోధనలకు రెండు వందల బిలియన్ డాలర్లను అధ్యక్షుడు జో బైడెన్ నిధుల మంజూరు చేసేవాడే కాదు. ఇంతవరకు ప్రపంచంలో చైనా గురించి చేసినన్ని తప్పుడు ప్రచారాలు మరొక దేశం గురించి లేవంటే అతిశయోక్తి కాదేమో! ఎవరు అవునన్నా కాదన్నా చైనా నేడు సాంకేతిక, ఆర్థిక రంగాల్లోనే కాదు, శాస్త్ర రంగంలో కూడా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలను సవాలు చేస్తూ ముందుకు పోతోంది. అది కూలిపోవాలి, పేలిపోవాలని ఎన్ని దుష్ట కోరికలు కోరుకున్న ప్పటికీ, కూలుతుందని తేదీలు, సంవత్సరాలను ఉటంకించినప్పటికీ అలాంటి జాడలేమీ లేవు. అనేక రంగాలలో ముందుకు పోవటానికి కారణం జనానికి జవాబుదారీగా ఉండే కమ్యూనిస్టు భావజాలం కలిగిన శక్తులు అక్కడ అధికారంలో ఉండటమే కారణం. దోపిడీ లేని మరో సమాజ నిర్మాణం సాధ్యమే అని నిరూపించేందుకు కమ్యూనిస్టులు ముందుకు పోతుండగా అడ్డుకొంటున్న ప్రతిసారీ ఆటంకాలను అధిగమించి ముందుకు పోతున్నది. ఆ క్రమంలో ఉన్న లోపాలను చైనా ప్రభుత్వం, పార్టీ కూడా దాచుకోవటం లేదు. వాటిని అధిగమిస్తూ, అందుకు పాల్పడిన వారిని కఠినంగా అదుపు చేస్తూ జగన్నాథ రథం ముందుకు దూసుకెళ్తున్నది.

సెల్: 8331013288

విజ్ఞానమే వెలుగు



శిష్యుడు: గురువుగారూ... గురువుగారూ... అసలు విజ్ఞానం అంటే ఏమిటి? అజ్ఞానం అంటే ఏమిటి? అర్థంటుగా భోదపరచండి.

గురువు: ఎందుకంత అర్జంటు. ఏం కొంపలు మీదకు వచ్చింది శిష్యా?

శిష్యుడు: మనిషిని ముందుకు నడిపించేది విజ్ఞానమేనని మీరు నాకు ఎన్నోసార్లు చెప్పారు కదా...

గురువు: అవును.

శిష్యుడు: మరైతే ధర్మం చెప్పవలసిన ధర్మాధిపతే ధర్మం తప్పి మాట్లాడితే అది విజ్ఞానం ఎలా అవుతుంది?

గురువు: ధర్మాధిపతి ఏమిటి? ధర్మం తప్పడమేమిటి? విషయం సూటిగా చెప్పు.

శిష్యుడు: ఒక వ్యక్తి ఒక అమ్మాయిని వివాహం చేసుకుంటానని మోసం చేసాడు. లైంగికంగా లొంగదీసుకున్నాడు. తీరా ఆ అమ్మాయి పెళ్ళి చేసుకోమని అడిగితే నీకు 'కుజదోషం' ఉన్నదని దాటవేసాడు. పాపం ఆ అమ్మాయి చేసేది ఏమీలేక, తనను పెళ్ళిపేరుతో మోసగించాడని ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో కేసుపెట్టింది. అతగాడు బెయిలు కోసం కోర్టును ఆశ్రయించాడు. 'ఆ అమ్మాయికి కుజదోషం ఉన్నది గనుకనే తాను వివాహం చేసుకోవడం లేదని, ఒకవేళ వివాహం చేసుకుంటే కాబోయే భర్తనైన తనకు ప్రాణగండం ఉందని' బుకాయించాడు. ఇద్దరికి వివాహం కుదరదని అంటూ ససేమిరా వాదించాడు. ఇక్కడ వరకు కథ బాగానే ఉంది గురువుగారూ.... కథ ఇక్కడే మలుపు తిరిగింది.


కె. శాంతారావు
9959745723

గురువు: ఎలా..?

శిష్యుడు: చెబుతా వినండి. అసలు ఆ అమ్మాయికి కుజదోషం ఉన్నదా? లేదా? ముందుగా తేల్చండి అంటూ లక్నో యూనివర్సిటీలో ఉన్న జ్యోతిష్య శాస్త్ర విభాగాన్ని సదరు అలహాబాదు హైకోర్టు ఆదేశించింది. ఆ అమ్మాయి జాతక చక్రాన్ని ఆమూలాగ్రం పరిశీలించి మూడు వారాల్లో నివేదికను సీల్డ్ కవర్‌లో ఇవ్వమని సూచిస్తూ కేసును వాయిదా వేసింది. ఇప్పుడు నా డౌటు ఏమిటంటే... ఆ జ్యోతిష్య శాస్త్ర నివేదిక ఆధారంగా తీర్పు చెబుతారా ఏమిటీ అని..?

గురువు: జ్యోతిష్యం విశ్వవాప్తంగా ఆమోదం పొందిన విజ్ఞాన శాస్త్రం కాదు. విజ్ఞాన శాస్త్రం అంటే ఎక్కడైనా, ఏ ఖండంలోనైనా ఒకేలా అమలు జరిగేది. నిరూపితమైనది. ఆచరణ యోగ్యమైనది. ఆచరణసాధ్యమైనది. జ్యోతిష్య శాస్త్రానికి నమ్మకమే పునాది. ప్రాంతాలు, మతాలు, తెగలు ఆధారంగా అది మారిపోతుంది. అంతెందుకు ఇద్దరు పండితుల మధ్య కూడా ఒకలా ఉండదు. పాత 'మాయాబజార్' చిత్రంలో మనం చూడలేదా?

శిష్యుడు: అందుకే ఈ కథలో మరో ట్విస్ట్.

గురువు: ఏమిటది?

శిష్యుడు: ఈ వ్యవహారం కాస్తా విదేశీ పర్యటనలో ఉన్న మన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ దృష్టికి వెళ్ళింది. వెంటనే ఈ కేసును విచారించేందుకు ఓ బెంచ్ (ధర్మాసనం) ఏర్పాటు చేయమని రిజిస్ట్రీకి ఆదేశించారు. తదనుగుణంగా జస్టిస్ సుధాన్షు దూలియా, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కలసి ధర్మాసనం కూడా ఏర్పడింది.

గురువు: మరింకే భేషుగ్గా ఉంది.

శిష్యుడు: వినండి గురువుగారూ... 'ఆ అలహాబాద్ హైకోర్టు ఆదేశాలేమిటి? ఈ కేసుకు - జ్యోతిష్య శాస్త్రానికి అసలు సంబంధం ఏమిటి? ఇది పూర్తిగా అసందర్భం. అనుచితం' అంటూ ఆ బెంచ్ విస్మయం వ్యక్తం చేసింది.

గురువు: నిజమేగా, ఇది ఆ అమ్మాయి వ్యక్తిగత గోప్యత (ప్రైవసీ) హక్కుకు భంగం కూడా...

శిష్యుడు: ధర్మాసనం కూడా అదే తెలిపిందండీ గురువు గారూ...కానీ కిందపడ్డా తమదే గెలుపు అని వాదించే మొండి ఘటాలు ఉంటాయిగా... జ్యోతిష్యశాస్త్రం కూడా ఓ విజ్ఞాన శాస్త్రమే అని వారు గుడ్డిగానే వాదిస్తున్నారు. ఇరు పక్షాల అంగీకారంతోనే ఆ అలహాబాదు హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిందని నిందితుడు తరుపు న్యాయవాది నమ్మబలుకుతున్నాడు.

గురువు: మబ్బులు మసకేసినంత మాత్రాన మండే సూర్యుడు కనిపించకపోతాడా? ఇదీ అంతే శిష్యా...

శిష్యుడు: అవునవును. అందుకే సుప్రీం కోర్టు, హైకోర్టు ఆ ఆదేశాలపై స్టే విధించింది.

గురువు: అర్థమయింది శిష్యా! ధర్మం - సత్యం ఒకే నాణానికి బొమ్మ-బొరుసు వంటివి. సత్యం కన్నా సత్య సంధత గొప్పది అని గాంధీజీ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. అందుకే తన జీవిత చరిత్ర పుస్తకానికి కూడా 'సత్యశోధన' అని నామకరణం చేశాడు. 'సత్యాన్వేషణే విజ్ఞాన శాస్త్రం' అని అరిస్టాటిల్ కూడా ఏనాడో పేర్కొన్నాడు. ధర్మాసనంపైన ఉన్న అధిపతులు ఏ స్థాయిలో వారైనా సత్యశోధన పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి. అది వారి వృత్తి ధర్మం కూడా. అజ్ఞానం అంటే అంధకారం, చీకటి. విజ్ఞానం అంటే వెలుగు. 'తమసోమా జ్యోతిర్గమయా' అంటే చీకటి నుండి వెలుగుకు మానవ జీవన పయనం.

విశ్వ రహస్యాలను మానవ జాతి సాధించిన విజయాలను శాస్త్రీయ దృక్పథంతో క్రమబద్ధంగా అధ్యయనం చేయడం, అవగాహన పెంపొందించుకోవడమే విజ్ఞాన సముపార్జన. అదే మనిషిని ముందుకు నడుపుతుంది. మానవ జాతి పురోగతి అంటే అదే. అలా గాక నమ్మకాల మీద ఆధారపడే జ్యోతిష్యం, వాస్తు, క్షుద్రపూజలు ఏవైనా మనిషిని ముందుకు నడపవు సరి కదా ఒక్కోసారి వెనక్కి నడిపిస్తాయి. అగాధంలోకి పడేస్తాయి కూడా... ఇదీ అంతే.

'బాలాసోర్' విషాదంతో నేర్వాల్సిన పాఠాలు!

ఒడిషాలోని బాలాసోర్ జిల్లాలో జూన్ 2న సంభవించిన భయంకరమైన రైలు ప్రమాదంతో యావత్ దేశం నివ్వెరపోయింది. ఈ ఘోరకలిలో 288మంది మరణించగా, 1100 మందికి పైగా గాయపడ్డారు. వేగంగా వస్తున్న రైలు తప్పుడు లైన్‌లోకి వెళ్ళి అక్కడ ఇనుప ఖనిజంతో నిండిన, ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఈ ఘటనలో పట్టాలు తప్పిన కొన్ని బోగీలు ఎదురుగా వేగంగా వస్తున్న మూడో రైలు బోగీలు కొన్ని పట్టాలు తప్పడానికి కారణమయ్యాయి. ఈ ఘటనలోని రెండు రైళ్లు పూర్తిగా ప్రయాణికు లతో నిండి ఉన్నాయి. ఈ రైళ్ళలో సాధారణ ప్రయాణికులతో పాటూ పశ్చిమ బెంగాల్, ఒడిషా, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రధానంగా ప్రయాణించే వలస కార్మికులు, వారి కుటుంబాలు ఉన్నాయి. మన దేశంలో రైలు ప్రమాదాలు కొత్తేమీ కాదు, 2017-21 మధ్య కాలంలో 2వేలకు పైగా దుర్ఘటనలు జరిగాయి. వీటి వల్ల జరిగిన ప్రమాదాలు 217 ఉన్నాయి. వీటిల్లో ప్రాణ నష్టం, గాయపడడం, రైల్వే ఆస్తులకు నష్టం వంటివి సంభవించాయి. కానీ తాజాగా జరిగిన బాలాసోర్ విషాదంలో ప్రమాద తీవ్రత కారణంగా పెద్దసంఖ్యలో ప్రయాణికులు చనిపోవడం, గాయపడటమే కాకుండా రైల్వే ఆస్తులకు నష్టం జరిగింది. అంతే కాకుండా, ఇటీవల కాలంలో ప్రజల భద్రతకు, వారి సౌకర్యానికి వీలుగా ఉండే అత్యంత అధునాతన మైన సాంకేతికతను ఉపయోగించి భారతీయ రైల్వేస్‌ను 'స్మార్ట్, స్పీడ్ రవాణా వ్యవస్థగా మారుస్తున్నాం' అన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగించారు. ఆ నేపథ్యంలో కూడా ఈ రైలు ప్రమాదం ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెట్టింది. దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్ళను ప్రధాని మోడీ ప్రారంభించడం ద్వారా, ఈ రకమైన హైప్‌ను సృష్టించడంలో మోడీ ప్రభుత్వం మితిమీరి వ్యవహరించింది. రైల్వేస్‌లో మూలధన వ్యయం కోసం ప్రధానంగా ఈ సెమీ హైస్పీడ్ వందేభారత్ రైళ్ల కోసం 1275 స్టేషన్ల ఆధునీకరణ తదితర కార్యకలాపాల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.2.4లక్షల కోట్లకు పైగా కేటాయించారు. ఈ పరిస్థితుల్లో బాలాసోర్ రైలు ప్రమాదం జరగడమన్నది ప్రజలకు హృదయాన్ని కదలించే మేల్కొలుపు వంటిది. బృహత్తరమైన రైల్వే వ్యవస్థలో అంతా సవ్యంగా సాగడంలేదనే అభిప్రాయాన్ని కలిగించింది. మెయిన్ లైన్‌లో కోల్‌కతా నుండి చెన్నై వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ఆగిన లూప్‌లైన్‌లోకి ఎందుకు ప్రవేశించిందన్న కారణాన్ని కనుగొనాలంటూ సర్వత్రా డిమాండ్ వస్తోంది. రైళ్ళు ప్రయాణించే ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థను నియంత్రించే ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో పొరపాటు కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని రైల్వేబోర్డు, రైల్వే మంత్రి ఇప్పటికే సూచనప్రాయంగా పేర్కొన్నారు. అయితే పాయింట్స్ వ్యవస్థలో కొన్ని అవకతవకలు జరిగి ఉండవచ్చనే అనుమానాలు కూడా వారు వ్యక్తంచేశారు. అందువల్ల దీనిపై సిబిఐ విచారణ జరపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే ఇది అసలు విషయాన్ని పక్కకు మళ్లించేందుకు పన్నిన ఎత్తుగడలా కనిపిస్తోంది. ఈ దుర్ఘటనలో నేరపూరితమైన కోణం ఏమైనా ఉందా అనే విషయంపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని నిర్ధారించడానికి ముందుగా రైల్వే భద్రతా కమిషనర్ విచారణ పూర్తయ్యే వరకు ఎందుకు వేచి ఉండలేదు!

ఇక్కడితో కథ అయిపోలేదు, 2017-21 మధ్య కాలంలో రైల్వేస్‌లో రైళ్ళు పట్టాలు తప్పిన ఘటనలపై కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఇటీవల ఇచ్చిన నివేదిక వ్యవస్థలో ఉన్న కొన్ని ప్రమాదకరమైన లోపాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. రైల్వే ట్రాక్‌ల్లో నిర్మాణపరమైన లోపాలను, అలాగే పాయింట్లు, లైన్లు, కర్వ్‌లు వంటి అంశాలను తనిఖీ చేసి అంచనా వేసే ట్రాక్ రికార్డింగ్ కార్ల సోదాలు 30-100శాతం తగ్గాయని ఆ నివేదిక పేర్కొంది. పట్టాలు తప్పిన 1129 ఘటనల్లో 422 ఘటనలు ఇంజనీరింగ్ సమస్యలు (ట్రాక్‌ల నిర్వహణ సరిగా లేక పోవడం (171 కేసులు), ట్రాక్ ప్రామాణికాలు పాటించకపోవడం (156 కేసులు) వల్లే జరిగాయని పేర్కొంది. బోగీల చక్రాల్లో లోపాల వల్ల జరిగిన ప్రమాదాలు 182 ఉండగా,



పాయింట్లు సరిగా నిర్దేశించక పోవడం, ఇతర పొరపాట్ల కారణంగా 275 ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది.

2017-18 నుండి భద్రతకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు రాష్ట్రీయ రైల్ సంరక్ష కోశ్ (ఆర్ఆర్ఎస్‌కె) పరిధిలోకి తీసుకురాబడ్డాయని కూడా కాగ్ తన నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఈ ఆర్ఆర్ఎస్‌కెకు డిప్రీసియేషన్ రిజర్వ్ ఫండ్ నుండి గతంలో నిధులు అందేవి. కొత్త పద్ధతిలో ఆర్ఆర్ఎస్‌కెకు కేటాయించిన రూ.లక్ష కోట్లలో 20శాతాన్ని రైల్వేలు తమ అంతర్గత వనరుల నుండి సమీకరించు కోవాల్సి ఉంది. ప్రభుత్వ వ్యయంలో కోత పెడుతూ, ప్రతీ సంస్థ తమకు అవసరమయ్యే నిధుల్లో కొంత మొత్తాన్ని తమ అంతర్గత వనరుల నుండే సమీకరించు కోవాలంటూ మోడీ ప్రభుత్వం అనుసరించిన విధానంలో కీలకాంశం ఇది. అయితే రైల్వేల అంతర్గత వనరుల పరిస్థితి పేలవంగా ఉన్నందున ఆర్ఆర్ఎస్‌కెలో దాదాపు 80శాతం రైల్వే వాటా రాలేదు. దీనర్థం ఏమిటంటే, అవసరమైన భద్రతా చర్యలకు నిధుల కొరత ఏర్పడింది. మరోపక్క మోడీ మాత్రం అత్యంత ఆర్భాటంగా కొత్త రైళ్ళను ప్రారంభించే స్తున్నారు. ఇక్కడితో అయిపోలేదు-ఆర్ఆర్ఎస్‌కె నుండి పెట్టే వ్యయం గత కొన్నేళ్ళ కాలంలో క్షీణించిందని కాగ్ నివేదిక ప్రముఖంగా పేర్కొంది. ముఖ్యంగా ప్రాధాన్యతా క్రమంలో మొదటి వరుసలో ఉండే పట్టాలు తప్పిన పనులు, లెవల్ క్రాసింగ్స్ పనులకు కేటాయించే మొత్తాలు తగ్గిపోయాయి. భద్రత పట్ల నేరపూరితమైన ఈ నిర్లక్ష్య విధానమే కాకుండా, రైల్వేలో సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైల్వే మంత్రి వైష్ణవ్ రాజ్యసభలో మాట్లాడుతూ... రైల్వేలో మొత్తంగా దాదాపు మూడు లక్షల నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇటీవల దక్షిణ జోన్‌లో మంజూరైన 5229పోస్టుల్లో 471ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్ఆర్ఎస్ఎ) డిమాండ్ చేసింది. ఈ కొరత కారణంగా చాలా తరచుగా లోకో సిబ్బంది 12గంటలకు పైగా పని చేస్తున్నారని సమాఖ్య పేర్కొంది. బాలాసోర్ వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నివారించా లంటే మోడీ ప్రభుత్వం రైల్వే భద్రతా చర్యలకు సంబంధించిన పూర్తి, వాస్తవ సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజా విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి గానూ విచ్ఛిన్నమైన వ్యవస్థకు సత్వరమే మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. రైల్వేల్లో ప్రయివేటీకరణ డ్రైవ్ పూర్తి స్థాయి ప్రభావం ఎలా ఉంటుందనేది బాలాసోర్ విషాదం ముందుగానే తెలియచేసింది.

రాజకీయ స్థాయిలో చూసినట్లైతే, గత రెండు దశాబ్దాల కాలంలో చోటుచేసుకున్న ఇంతటి అధ్వాన్నమైన ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఎందుకు రాజీనామా చేయలేదనే చట్టబద్ధమైన ప్రశ్న తలెత్తింది. 1956 తమిళనాడులో రైల్వే ప్రమాదం జరిగిన తర్వాత అప్పటి రైల్వే మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తన పదవికి రాజీనామా చేశారు. 1999లో, పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం తర్వాత నితీష్ కుమార్ రైల్వే మంత్రి పదవి నుండి వైదొలగారు. ఇంతటి విపత్తుకు జవాబుదారీ వహించాల్సిన అవసరం ఉందని అటు ప్రధాని మోడీ గానీ ఇటు రైల్వే మంత్రి గానీ భావించడం లేదు.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



తన కండ్ల ముందు జరిగిన కొన్ని సంఘటనలకు, తనకు కన్నీళ్లు తెప్పించిన వాస్తవ ఘటనలకు మనసు చలించి, ఆ అనుభవాలను కథలుగా రాయడం మొదలుపెట్టిన వర్ధమాన రచయిత్రి రోహిణి వంజారి. సుమారు 70 కథల వరకు రాసి, తన మొదటి కథా సంకలనం 'నల్ల సూరీడు'తో కథకురాలిగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

జీవన సంఘర్షణలే నా కథలు

రోహిణి పుట్టింది, పెరిగింది నెల్లూరు పట్టణంలో. విద్యాభ్యాసం మొత్తం అక్కడే కొనసాగింది. తల్లి ఆదిలక్ష్మి, తండ్రి అరిశా సత్యనారాయణ. ఈయన మొదట్లో గ్రామంలో ఉండి మూడు ఎకరాల సొంత పొలంలో వ్యవసాయం చేసేవారు. నష్టాలతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. దాంతో నెల్లూరు వచ్చి ఓ బి.ఎడ్ కాలేజీలో మొదట గుమస్తాగా చేసేవారు. ఆ తర్వాత తన ఉద్యోగం లైబ్రరీకి మారింది. అక్కడి బొమ్మల పుస్తకాలను పిల్లలకు చూపించడానికి అప్పుడప్పుడు ఇంటికి తీసు కొచ్చేవారు. అలా రోహిణికి పుస్తకాలతో పరిచయం.

చదవడం వ్యసనంగా మారింది

రోహిణి హైస్కూల్లో ఉన్నప్పుడు తన మేనత్త శమంతక మణి కథల పుస్తకాలు, నవలలు అద్దెకు తెచ్చుకుని చదువుకునే వారు. ఆమె ప్రభావంతో చదవడం మొదలు పెట్టారు. పక్కింటికి వచ్చే పత్రికలను కూడా చదివే వారు. అలా చదవడం ఆమెకు ఓ వ్యసనంగా మారిపోయింది. అది ఎంతగా అంటే కాలేజీకి వచ్చిన తర్వాత వెళ్ళే దారిలో పెద్ద లైబ్రరీ ఉండేది. కాలేజీ పూర్తి చేసుకున్న తర్వాత ఆ లైబ్రరీలో గంటల తరబడి కూర్చొని పుస్తకాలు చదువుతుండేవారు. అక్కడే ఆమె చాలా పుస్తకాలు చూడగలిగారు, చదవగలిగారు. అప్పట్లో వచ్చే వార పత్రికలన్నీ వదలకుండా చదివేవారు. బుచ్చిబాబు 'చివరికి మిగిలేది', కన్యాశుల్కం, రావిశాస్త్రి నవలలు ఆ లైబ్రరీలోనే చదవారు.

సంఘర్షణలు మొదలయ్యాయి

విస్తృతంగా చదవడం అలవాటైన ఆమెకు ఆ రచనలతో పాటు చుట్టూ ఉన్న వ్యక్తులను, జరుగుతున్న సంఘటలను, పరిస్థితులను చూసే కొద్దీ మనసులో ఏవేవో సంఘర్షణలు మొదలయ్యాయి. ఈ ఘర్షన నుండే రాయడం మొదలుపెట్టారు. అప్పట్లో తను చూసి, చలించిన సంఘటనలను 1999లో 'అభాగ్యుడు' అనే కవిత రాశారు. అది ఓ పత్రికలో అచ్చయ్యింది. స్పందనగా 15 ఉత్తరాలు వచ్చాయి. ఆ స్ఫూర్తితో మరికొన్ని కవితలు రాశారు. ఆ తర్వాత పెండ్లి, పిల్లలు, కుటుంబ బాధ్యతలు పెరిగాయి. ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాతనే బి.ఎడ్ కూడా చేశారు. ఆ తర్వాత ప్రైవేట్ పాఠశాలలో సైన్స్ టీచర్‌గా ఉద్యోగం. ఇలా ఆమెకు క్షణం తీరిక ఉండేది కాదు. అలా దాదాపు పదిహేనేండ్లు గడిపేశారు.

మళ్ళీ రాయాలనే ఉత్సాహం

రాయడం ఆపేసినా చదవడం మాత్రం మానలేదు. వార పత్రికల్లో వచ్చే నవలలు కచ్చితంగా చదివేవారు. అలా 2012లో ఓ సీరియల్ నవల ముగింపు సందర్భంగా పాఠకులకు పోటీ పెట్టారు. అందులో రోహిణి కూడా పాల్గొని మూడవ బహుమతి పొందారు. దాంతో ఆమెలో మళ్ళీ రాయాలనే ఉత్సాహం వచ్చింది. అయితే అదే ఏడాది భర్త వ్యాపారంలో నష్టాలు వచ్చి కోలుకోలేని దెబ్బ తగిలింది. దాంతో బతుకు తెరువు కోసం హైదరాబాద్ వచ్చేశారు. అప్పటి వరకు నెల్లూరు తప్ప ఏమీ తెలియని ఆమెకు మహానగరం కొత్త ప్రపంచంలా అనిపించింది. తాను పని చేసిన స్కూల్ టీచర్లు, యాజమాన్యాల తీరుపై స్పందించి 'సూపర్ టీచర్ సింగ్రోమ్' అనే కథ రాశారు. ఇది నవ్య వారపత్రికలో వచ్చింది. ఇదే ఆమె తొలి కథ. అలా మొదలైన కథా రచన 2016 తర్వాత మరింత విస్తృతమయింది.



ఇతరులతో పంచుకోవాలని

రోహిణి తన జీవితంలో వింతగా, బాధగా, ఆవేదన అనిపించిన సంఘటనలను ఎన్నో చూశారు. వీటిపై ఎంతసేపూ మనలో మనమే మదన పడడం కన్నా ఇతరుతో పంచుకోవడం మంచిదనుకున్నారు. ఇతరులకు చెబితే ఒకరితోనో ఇద్దరితోనో చెప్పగలం. అదే కథగా రాస్తే చాలా మంది చదువుతారు, తెలుసుకుంటారు. అందుకే ఆ సంఘటనలను కథగా రాయడం ప్రారంభించారు. అలా రాసిన మరో కథ 'ఆసరా'. దీనికి బహుమతి కూడా అందుకున్నారు. దళితుల పట్ల సమాజం చూపిస్తున్న వివక్షకు స్పందించి 'నల్ల సూరీడు' అనే మరో కథ రాశారు.

అగ్ని పర్వతం బద్దలై

నేను చూసి చలించిన సంఘటనలు, నాకు తెలిసిన విషయాలను కథలుగా రాస్తున్నాను. నా ఆవేదనలు శ్వేత పత్ర భూమిలో నల్లటి అక్షర బీజాలుగా మారి సాహితీ వనంలో నేనొక చిన్న మొక్కగా మొలకెత్తుతానని కలలో కూడా ఊహించలేదు. అలాంటిది నాకు నేనుగా తెలుసుక్న విషయాలు, పొందిన సంవేదనలు, పడిన అవేదనలు, కడుపులో దాచుకుని, ఇక అగ్నిపర్వతం గర్భంలో బద్దలై లావాలా పెల్లుబకాల్సిందే అన్నట్టు, రాయకుండా ఉండేలని కొన్ని పరిస్థితులను ఎదుర్కొన్నాను. ఇక ఉండబట్టలేక రాయడం మొదలుపెట్టాను.



మార్పు రావాలని

ఇప్పటికి సుమారు 75 కథలు రాశారు. ఇవన్నీ అనేక పత్రికల్లో వచ్చాయి. చాలా వరకు బహుమతులు కూడా తెచ్చిపెట్టాయి. వీటిలో కొన్ని ఓ సంపుటి తీసుకురావాలనే ఉద్దేశంతో 'నల్ల సూరీడు' తీసుకొచ్చారు. ఓ రచయిత్రిగా తనకు పేరు రావడం కంటే, తన రచనలు చూసి ఏ ఒక్కరిలోనైన మార్పు రావాలని ఆమె కోరిక. అవసరమైన, ఆపదలో ఉన్న వారికి తమకు తోచిన చేయూత అందిస్తారని ఆమె ఆశ. అలాగే రోహిణి మీ టు, కంచె అనే స్త్రీ వాద కథలు కూడా రాశారు. వాటిని కూడా త్వరలో మరో సంపుటిగా మన ముందుకు తీసుకురాబోతున్నారు. అలాగే తాను నెల్లూరులో ఉన్నప్పుడు చూసిన సంఘటనలతో 'విజయమహల్ సెంటర్' పేరుతో మరో కథా సంకలనం తీసుకురాబోతున్నారు. తన కవితలతో కూడా మరో పుస్తకం తీసుకురావాలని యోచిస్తున్నారు.



ఆధునిక పోకడలు అనుక్షణం మనల్ని చుట్టేస్తున్నాయి. అయినా మనిషిగా మనలోని

నైతిక విలువలు కాపాడుకోవాలి

నైతికతను మాత్రం మనం మర్చిపోకూడదు. ఓ రచయిత్రిగా ఈ బాధ్యత నాపై ఉందనుకుంటాను. మన పిల్లలకి మనం ఆ విలువలను అందించాలి. ఏ సంఘటన జరిగినా ప్రతిస్పందిస్తూ అందరూ సంతోషంగా ఉండేందుకు రచయిత్రులు పాటు పడాలి. కులం, మతం, ప్రాంతం పేరుతో విభేదాలు సృష్టించుకోవద్దు. అలాగే జరిగిన విషయాలను, నిజాలను నిజాయితీగా వెల్లడించాలి.

కుటుంబ సహకారంతో...

రోహిణి భర్త కృష్ణమూర్తి సీరియల్ ఆర్టిస్ట్. ప్రస్తుతం 'బ్రహ్మముడి' అనే సీరియల్‌లో చేస్తున్నారు. ఈయనకు చిన్నప్పటి నుండి పరిషత్ నాటకాల్లో చేసిన అనుభవం ఉంది. పెండ్లి తర్వాత భర్త ప్రోత్సాహంతోనే బి.ఎడ్ పూర్తి చేశారు. రాయడం మొదలుపెట్టారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే కూతురు వైష్ణవి ఆమె కథలకు మొదటి పాఠకురాలు. ఇక కొడుకు చైతన్య కోడలు సాహిత్య ఈమెకు అన్ని విషయాల్లో అండగా నిలబడుతున్నారు.

– సలీమ

అందానికి తేనె

ప్రకృతి మనకందించిన అద్భుతమైన ఔషధం తేనె... దీని వల్ల ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మన చర్మ పరిరక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అయితే అందుకు పార్లర్‌లో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పని లేదు. మనకు సహజంగా లభించే తేనెతోనే కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు.



- ఎండ వల్ల నల్లగా మారి, కమిలిపోయిన చర్మానికి ఔషధంగా తేనె చాలా బాగా ఉపయోగపడుతుంది. దీనికోసం ఒక వంతు తేనెలో రెండు వంతుల కలబందను వేసి కలుపుకొని ఆ మిశ్రమాన్ని గాలి చొరబడని ఓ డబ్బాలో నింపుకొని పెట్టుకోవాలి. అదే మిశ్రమాన్ని ఎండ తగిలి నల్లబడిన చర్మానికి అప్లై చేసుకొని 15 నిమిషాల పాటు ఉంచుకోవాలి. తర్వాత చల్లని నీటితో కడిగేసుకోవాలి.
- చాలామంది మృత చర్మాన్ని తొలిగించేందుకు మార్కెట్లో దొరికే రకరకాల క్రీములను వాడుతుంటారు. ఇవి మన చర్మానికి హాని కలిగించవచ్చు. అందుకే సహజమైన స్క్రబ్‌లను వాడాలి. అవి చర్మంపై మంచి ప్రభావం చూపిస్తాయి. అలాగే టేబుల్ స్పూన్ తేనె, రెండు టేబుల్ స్పూన్ల ఓట్ మీల్ కలిపి దాన్ని చర్మానికి అప్లై చేసుకోవాలి. తేనె, ఓట్ మీల్ కలిపి తయారుచేసిన మిశ్రమం చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తుంది. చర్మం పై పేరుకుపోయిన దుమ్ము, ధూళితో పాటు మృత చర్మాన్ని కూడా తొలగిస్తుంది. అలాగే మంచి ఫేస్ ప్యాక్‌లా కూడా పనిచేస్తుంది.
- తేనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. ఇది కేవలం చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడం మాత్రమే కాదు.. జుట్టును కూడా కండిషనింగ్ చేసేందుకు తోడ్పడతాయి. ఇందుకోసం టేబుల్ స్పూన్ తేనెలో రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. ఈ హెయిర్ మాస్క్‌ని తలకి అప్లై చేసుకొని ఓ గంట పాటు ఉంచుకోవాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూ ఉపయోగించి తలస్నానం చేయాలి. అంతే జుట్టు.. పట్టులా మెరుస్తూ తయారవుతుంది.

బాదం ఎలా తినాలి..!?

పిల్లల నుంచి పెద్దల వరకు తినగలిగే ఆహారంలో బాదం పప్పు కూడా ఒకటి. బాదం ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇందులో న్యూట్రీషియన్స్, విటమిన్స్, ఫైబర్, మెగ్నీషియం, ఓమేగా3 ఫ్యాటీయాసిడ్స్, ప్రోటీన్స్ అత్యధికంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల గుండె ఆరోగ్యం పదిలంగా ఉంటుంది. వీటిని ప్రతి రోజు తినడం వల్ల ఇన్సులిన్ స్థాయి అదుపులో ఉంటుంది. శరీరం గ్లూకోజ్‌ను శోషించుకు నేందుకు ఇవి దోహదం చేస్తాయి. తద్వారా మధుమేహం అదుపులో ఉంటుంది. నానబెట్టిన బాదం తినొచ్చా లేదా అన్నది చాలా మందిలో ఉండే సందేహం. అయితే నానబెట్టిన బాదం తినడమే ఆరోగ్యానికి మంచిది.



ఎందుకంటే... బాదం మీద ఉండే తొక్కలో టానిన్ అనే పదార్థం ఉంటుంది. అది మన శరీరం పోషకాలను గ్రహించకుండా అడ్డుకుంటుంది. అందువల్ల బాదం పప్పును రాత్రి పూట నానబెట్టుకోవాలి. పొద్దున్నే తొక్క తీసేసి తినాలి. ఉదయం సమయంలో నానబెట్టిన బాదం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

మహిళల కీర్తి పెంచిన కేసీఆర్ సర్కార్

- రాష్ట్ర మహిళా సంక్షేమ దశాబ్ది ఉత్సవాల్లో మంత్రులు





నవ తెలంగాణ–విలేకరులు

తెలంగాణలో మహిళల కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, వాటిద్వారా మహిళల కీర్తి పెరిగిందని మంత్రులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన వేదికపై నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవం సభలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడారు. గతంలో అవకాశాలు లేక మహిళలు వెనుకబడి ఉన్నారని, కానీ తెలంగాణ ఆవిర్భావం తరువాత ఈ తొమ్మిదేండ్లలో మహిళలు స్వయం సమృద్ధి చెందుతున్నారన్నారు. రోహిణిలో కూడా నీళ్ల బిందెలు పట్టుకొని మహిళలు రోడ్డుపై నిలబడే దృశ్యాలు నేడు లేవన్నారు. హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. ఇస్లాం మతంలో స్త్రీ సంక్షేమానికి, భద్రతకు తెలంగాణ అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఐ.ఏ.ఎస్. ఐ.పీ.ఎస్ మహిళా అధికారులకు మన రాష్ట్రంలో ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మరెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. మహిళా అధికారులు స్మిత సబర్వాల్, శిఖ గోయల్‌ప్రియాంక, భారతి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, త్వరలో న్యూట్రిషన్ కిట్, ఆరోగ్యలక్ష్మి, ఆరోగ్య మహిళ, మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇంటింటికి మంచి నీటిని కేసీఆర్ సర్కార్ అందిస్తోందన్నారు. ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది ఆడపిల్లల పెండ్లిండ్లకు సాయం

చేశామన్నారు. అంగన్వాడీలకు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కంటే అత్యధికంగా తెలంగాణలో రూ.13,500 వేతనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో ఆమె కుటుంబంతో పాటు సమాజం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందని నమ్మే నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అందుకే కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఎక్కువగా మహిళల కోసం రూపొందించినవే ఉన్నాయని తెలిపారు. కాగా, సంబురాల్లో మహిళా ప్రతినిధులు, ఉద్యోగులు బతుకమ్మలు, బోనాలతో హాజరయ్యారు. సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలతో పేర్చిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మూసేస్తామన్నారు

(మొదటిపేజీ తరువాయి)

మోడీ ప్రభుత్వం తమను కోరిందని, లేకుంటే భారత్‌లో ట్విట్టర్‌ను మూసేస్తామని బెదిరించిందని, ఉద్యోగుల నివాసాలపై దాడులు కూడా చేస్తామని హెచ్చరించిందని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఇచ్చిన ఆన్‌లైన్ ఇంటర్వ్యూలో మోడీ ప్రభుత్వంపై డార్సే ఆరోపణలు సంధించారు.

బ్రేకింగ్ పాయింట్స్ అనే యూట్యూబ్ ఛానల్‌కు ట్విట్టర్ వ్యవస్థాపకుడు, మాజీ యజమాని డార్సే ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఇస్తూ పలు సంచలన విషయాలు బయటపెట్టారు. 'భారత్, టర్కీ దేశాల ప్రభుత్వాలు కొందరు పాత్రికేయుల ఖాతాలను తొలగించాలని పలు సందర్భాలలో కోరాయి. లేకుంటే వారిని ఎలా సంప్రదించాలో తెలియజేయాలని అడిగాయి. ట్విట్టర్ నుంచి వారి పోస్టులను తీసేయాలని బెదిరించాయి' అని ఆయన చెప్పారు. తన హయాంలో భావ ప్రకటనా స్వేచ్ఛకు ట్విట్టర్ కట్టుబడి ఉండేదని, అలా కాకుండా ఆయా దేశాలలో అమలులో ఉన్న చట్టాల ప్రకారం నడుచుకొని ఉంటే అక్కడి ప్రభుత్వాలు వాటిని అడ్డు పెట్టుకొని తమకు ఇష్టంలేని పోస్టులను తొలగించాల్సిందిగా డిమాండ్ చేసేవని తెలిపారు. ట్విట్టర్ ప్రస్తుత అధ్యక్షుడు ఎలన్ మస్క్ మాత్రం ప్రభుత్వ చట్టాలను గౌరవిస్తారని వ్యాఖ్యానించారు. 'ఈ సంవత్సరం ఏప్రిల్‌లో మస్క్ బీబీసీకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉద్యోగులు జైలుకు వెళ్లే పరిస్థితి కల్పించడం కంటే భారత ప్రభుత్వ ఆదేశానుసారం నడుచుకోవడమే మంచిదని తాను భావించానని ఆయన చెప్పారు. సామాజిక మాధ్యమాలపై భారత్‌లో అమలులో ఉన్న నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయని కూడా మస్క్ తెలిపారు. దేశ చట్టాలను అతిక్రమించకూడదని అన్నారు' అని గుర్తు చేశారు.

భారత్‌లో తమకు పెద్ద మార్కెట్ ఉన్నదని డార్సే చెప్పారు. రైతుల నిరసన ప్రదర్శనలు జరిగిన సమయంలో ప్రభుత్వం నుండి పలు అభ్యర్థనలు, హెచ్చరికలు వచ్చాయని డార్సే తెలిపారు. ప్రభుత్వ విధానాలను విమర్శించే పాత్రికేయుల అకౌంట్లను ఆపేయాలని, లేకుంటే దేశంలో ట్విట్టర్‌ను మూసేస్తామని బెదిరించారని వివరించారు. భారత్ ఒక ప్రజాస్వామిక దేశం కదా అని వ్యంగ్యోక్తులు విసిరారు. రైతుల ఆందోళనకు సంబంధించి అభిప్రాయాలు వ్యక్తం చేసిన వ్యక్తులు, గ్రూపులు, మీడియా సంస్థల ట్విట్టర్ ఖాతాలను నిలిపివేయాలంటూ ప్రభుత్వం చట్టపరమైన నోటీసులు పంపడంతో 2021 ఫిబ్రవరిలో ఆ ఖాతాలను యాజమాన్యం నిలిపివేయాల్సి వచ్చింది. అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశానుసారమే ట్విట్టర్ ఈ ఖాతాలను నిలిపివేసిందని పేరు చెప్పడానికి ఇష్టపడని వర్గాలను ఉటంకిస్తూ ఎఎన్ఐ వార్తా సంస్థ అప్పట్లో తెలిపింది.

టర్కీ, నైజీరియా దేశాలలో కూడా ప్రభుత్వాల నుంచి ఇలాంటి బెదిరింపులే వచ్చాయని డార్సే చెప్పారు. కాగా డార్సే వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాలలో పలువురు స్పందించారు. ట్విట్టర్ చరిత్రలో అత్యంత సందేహాస్పద కాలాన్ని చెరిపివేసేందుకు డార్సే ప్రయత్నించారని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. 2020–2022 జూన్ మధ్యకాలంలో భారతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవడంలో ట్విట్టర్ విఫలమైందని ఆరోపించారు. భారత సార్వభౌమత్వాన్ని అంగీకరించడంలో డార్సే హయాంలోని ట్విట్టర్‌కు సమస్యలు ఉన్నాయని చెప్పారు. 2021 జనవరిలో జరిగిన ఆందోళనకు సంబంధించి ట్విట్టర్‌లో తప్పుడు ప్రచారం చోటుచేసుకుందని, మారణహోమం జరిగిందన్న వార్తలూ వచ్చాయని, అయితే అవన్నీ కట్టుకథలేనని తెలిపారు. తప్పుడు వార్తలను తొలగించాల్సిందిగా ట్విట్టర్‌ను కోరామని అన్నారు. ఎవరి పైనా దాడి చేయలేదని, ఎవరినీ అరెస్ట్ చేయలేదని చెప్పారు.

ఏం జరిగింది?

2021 మేలో ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగానికి చెందిన పలువురు అధికారులు గురుగావ్, ఢిల్లీలోని ట్విట్టర్ కార్యాలయాలపై దాడులు చేశారు. బీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర చేసిన వివాదాస్పద ట్వీట్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఆ ట్వీట్‌ను తొలగించాల్సిందిగా మోడీ ప్రభుత్వం ట్విట్టర్‌ను హెచ్చరించిన రెండు రోజుల తర్వాత అధికారులు ట్విట్టర్ కార్యాలయాలపై దాడులు చేశారు. వారం రోజుల తర్వాత అధికారులు బెంగళూరు వెళ్లి అప్పటి ట్విట్టర్ భారత చీఫ్ మనీష్ మహేశ్వరిని ప్రశ్నించారు.

సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను తొలగించే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ మోడీ సర్కారు ఐటీ నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటిని కర్నాటక హైకోర్టులో ట్విట్టర్ సవాలు చేసింది. పలు ట్వీట్లు, అకౌంట్లు, యూఆర్‌ఎల్‌లను తొలగించాల్సిందిగా జారీ చేసిన ఆదేశాలను ఉదహరించింది. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఆ తీర్పు వెలువడాల్సి ఉంది.

అధిక ధరలకు విత్తనాలమ్మితే కఠిన చర్యలు : మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. బీగ్ 11 450 గ్రాముల ప్యాకెట్‌కు పత్తి విత్తనాల ధర రూ 853కు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. అంతకు మించి అమ్మితే చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని కంపెనీల పత్తి విత్తనాలు ఒకటే రకమైనవి ఇవన్నీ ఉత్పత్తి చేసేది ప్రయివేటు కంపెనీలేనని తెలిపారు. కొన్ని కంపెనీలు దురాశతో కృత్రిమ విత్తనాల కొరత సష్టించి ఎక్కువ ధరకు మార్కెట్లో అమ్ముతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అటువంటి డీలర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు.

18 నుంచి ప్రజా సంఘాల పోరాట వేదిక బస్సుయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాలకు వినిపించేలా చేస్తామని తెలిపారు. పదిరోజులపాటు 19 జిల్లాల్లో 61 గుడిసెవాసుల కేంద్రాల్లో యాత్రా బృందం పర్యటించి, వారిలో చైతన్యం నింపేలా కార్య క్రమాలు చేపడతారు. ఇండ్లులేని పేదల వివరాలతో ప్రత్యేక సర్వే కూడా చేస్తారు. భవిష్యత్ పోరాటాలకు వారిని సమాయత్తం చేసేలా పలు బహిరంగ సభలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో ఇండ్లులేని పేదలు 30 లక్షల మంది ఉన్నారనేది అధికారిక లెక్క అనీ, వారి సమస్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరించట్లేదని వీరయ్య ప్రశ్నించారు. 2022 డిసెంబర్ నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అందరికీ ఇండ్లు ఇస్తామని ప్రధాని నరేంద్రమోడీ చెప్పి, మోసం చేశారని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా డబుల్‌బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి 9 ఏండ్లు అయ్యిందనీ, ఇప్పటికీ ఆ హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ భూముల్ని రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయనేతలు కబ్జాలు చేస్తున్నారనీ, జీవో నెంబర్



59తో అలాంటి భూముల్ని క్రమబద్ధీకరిస్తున్నారని చెప్పారు. పేదలు వంద గజాల జాగా కోరితే, వారిని కబ్జాదారులని ముద్రవేసి, తీవ్రమైన పోలీసు నిర్బంధం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఇండ్ల జాగాల కోసం పోరాడుతున్న వెయ్యిమందిపై బైండోవర్ కేసులు పెట్టారనీ, 500 మందిపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి, వంద మందిని జైళ్లకు పంపారని చెప్పారు. పలుచోట్ల పోలీసులు జరిపిన లాఠీచార్జీల్లో 200 మంది గాయపడ్డారని తెలిపారు. ఇలాంటి చర్యల్ని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక తీవ్రంగా ఖండిస్తుంద న్నారు. గుడిసెవాసులందరికీ పట్టాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్నవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15లక్షలు ఇవ్వాలనీ, స్థలం లేని పేదలకు ప్రభుత్వమే ఇంటిస్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. అర్హులందరికీ డబుల్‌బెడ్రూం ఇండ్లు వెంటనే కేటాయించాలనీ, గుడిసెవాసులపై నిర్బంధం ఆపేసి, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు డీజీ నర్సింహారావు (పట్నం కన్వీనర్), టీ సాగర్ (తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి), ఆర్ వెంకట్రాములు (వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి), జే వెంకటేష్, ఎస్ రమ, కే రమేష్ (సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు), శ్రీరాంనాయక్ (తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి), కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ (డీవైఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు), బీ హైమవతి (ఐద్వా ఉపాధ్యక్షురాలు), జావేద్ (డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి) పాల్గొన్నారు. బస్సుయాత్రను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

దూసుకొస్తున్న బిపోర్‌జాయ్..

(మొదటిపేజీ తరువాయి)

సౌరాష్ట్ర జిల్లాల్లోని తీరం నుంచి 10 కిలోమీటర్ల లోపు ఉన్న గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు అధికారులు తెలిపారు. సురక్షిత ప్రాంతాలకు తరలించిన వారి కోసం ఆహారం, మందులను సిద్ధం చేశారు. కచ్, జామ్ నగర్, మోర్బీ, గిర్ సోమ్‌నాథ్, పోర్‌బందర్ మరియు దేవ్‌భూమి, ద్వారకా జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గంటకు 150 కి.మీ వేగంతో గాలులు వీయనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర యంత్రాంగాలు ముందస్తు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్ ఎఫ్ బందాలను మోహరించాయి.

పలు రైళ్లు రద్దు

తుఫాను ప్రభావంతో వందకు పైగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగినట్టు పశ్చిమ రైల్వే పేర్కొంది. పలు రైళ్లను రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను కుదించారు. రైళ్ల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంబయిలో విమానాల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ముంబయిలో ఇద్దరు యువకులు మరణించగా, మరో ఇద్దరు గల్లంతయ్యారు. గుజరాత్‌లోనూ ముగ్గురు మరణించారు.

గుజరాత్ సీఎంకు మోడీ ఫోన్

తుపాను ముప్పు నేపథ్యంలో కేంద్రం కూడా అప్రమత్తమైంది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోన్లో మాట్లాడారు. తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్యం గొంతు నులిమారు

న్యూఢిల్లీ : ట్విట్టర్‌ను మూసేస్తామని, ఉద్యోగుల నివాసాలపై దాడులు చేస్తామని రైతుల ఆందోళన సమయంలో మోడీ ప్రభుత్వం చేసిన హెచ్చరికలపై ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నులిమిందని విమర్శించాయి. ట్విట్టర్ మాజీ సీఈఓ డార్సే సంధించిన ప్రశ్నలకు జవాబివ్వాలని డిమాండ్ చేశాయి. దేశంలో ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు ప్రమాదం ఏర్పడిందని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ సంజయ్ రౌత్ ఆందోళన వ్యక్తం చేశారు. డార్సే లేవనెత్తిన ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత రణదీప్ సింగ్ సుర్జేవాలా డిమాండ్ చేశారు. దేశ చట్టాలను ట్విట్టర్ ఉల్లంఘించిం దంటూ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే)కు చెందిన మరో ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆగ్రహం వ్యక్తం చేస్తూ చట్టాలను ఉల్లంఘనలకు పాల్పడేది బీజేపీయేనని ఎద్దేవా చేశారు.

భవనం పైనుంచి పడి విద్యార్థిని మృతి

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం జరిగింది. అయితే ఇది ఆత్మహత్యా.. ప్రమాదమా.. లేక హత్యా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన రాగుల వంశిత (16) వారం రోజుల క్రితం బాచుపల్లిలోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో చేరింది. అలాగే ఆమె కళాశాల హాస్టల్‌లో ఉంటోంది. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం క్లాసుకు వెళ్లిన వంశిత ఆరోగ్యం బాగోలేదని, విశ్రాంతి తీసుకుంటానని టీచర్ అనుమతి తీసుకొని బయటకు వచ్చింది. అనంతరం హాస్టల్ పై అంతస్తు ఎక్కి అక్కడి నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. దాంతో కళాశాల యాజమాన్యం వెంటనే బాచుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యార్థిని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. వంశిత బిల్డింగ్ పై నుంచి దూకిందా? లేక పడిపోయిందా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

కళాశాలకు చేరుకున్న మృతురాలి తల్లిదండ్రులు తమ కుమార్తె మృతి పట్ల అనుమానం వ్యక్తం చేశారు. దాంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. నారాయణ కళాశాలపై చర్యలు తీసుకొని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థి నాయకుల మధ్య కొంత ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఎట్టకేలకు వారిని పోలీసులు శాంతింపజేశారు.

కండక్టర్ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం అందజేత



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రోడ్డు ప్రమాదంలో మరణించిన టీఎస్‌ఆర్టీసీ కండక్టర్ కుటుంబానికి ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ రూ.50 లక్షల పరిహారం అందచేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్ సేలరీ సేవింగ్స్ అకౌంట్, రూపే కార్డు బీమా ద్వారా ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జగిత్యాల డిపోకు చెందిన కండక్టర్ బొల్లం సత్తయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. జగిత్యాల నుంచి వరంగల్ వెళ్తున్న టీఎస్‌ఆర్టీసీ బస్సును రాంగ్ రూట్‌లో వచ్చిన లారీ ఢీ కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మల్యాల-బలవంతాపూర్ స్టేజీ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి టీఎస్‌ఆర్టీసీ ఇచ్చిన యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్స్ అకౌంట్, రూపే కార్డు అక్కరకొచ్చింది. సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద (ఉద్యోగి వేతనం ప్రకారం) కనీసం రూ.40లక్షలు, రూపే కార్డు కింద మరో రూ.10లక్షలను యూబీఐ అందజేసింది. రెండు వేర్వేరు చెక్కులను యూబీఐ అధికారులతో కలిసి సంస్థ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ మంగళవారం బస్‌భవన్‌లో అందజేశారు. రూ.50 లక్షలు ఆర్థిక సాయం అందించడంపై కండక్టర్ సత్తయ్య భార్య బొల్లం పుష్ప, కొడుకు ప్రవీణ్ కుమార్, కూతురు మాధవీలత సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, వినోద్ కుమార్, యూబీఐ జనరల్ మేనేజర్ పి.క్రిష్ణన్, రీజినల్ హెడ్ డి.అపర్ణరెడ్డి, డిప్యూటీ రీజినల్ హెడ్ జి.వి.మురళీ కృష్ణ, పాల్గొన్నారు.

అమిత్‌షా సభకు తరలింపెలా?

(మొదటిపేజీ తరువాయి)

దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి జిల్లా ప్రజానీకంతో పాటు ప్రతిపక్ష నేతలు సైతం బీజేపీ ముందు అనేక ప్రశ్నలు ఉంచబోతున్నారు. అయోధ్య రాముడు మినహా భద్రాద్రి రామున్ని ఏనాడూ పట్టించుకోని బీజేపీ.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచుతుండటంతో భద్రాచలం ఉనికినే సంకట స్థితిలోకి నెట్టేసింది. పోలవరం పూర్తికాకముందే కొద్దిపాటి వర్షాలకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. భద్రాచలం రామాలయ పరిసరాలు, పట్టణంలో సగభాగం రోజుల తరబడి నీటిలోనే ఉంటున్నాయి. అయినప్పటికీ కరకట్ట ఎత్తు పెంచేందుకు ఒక్క పైసా కూడా మోడీ ప్రభుత్వం ఇవ్వకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. భద్రాచలం రాములోరి భూములున్న ఐదు పంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడంతో కనీసం చెత్త డంపింగ్‌కు కూడా స్థలం లేకుండా పోయింది. పోడు భూములను సైతం కార్పొరేట్‌కు కట్టబెట్టే కుట్రపూరిత చర్యలకు పూనుకుంటోందనే ఆరోపణలున్నాయి. కొవ్వూరు - భద్రాచలం రోడ్డు రైల్వేలైన్, కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలో విమానాశ్రయం వంటి హామీలు నీటిమూటలుగానే మిగిలాయి. బయ్యారం ఇనుము - ఉక్కు పరిశ్రమపై బీజేపీ ప్రభుత్వం తీరు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది.

ఖమ్మం జిల్లాపై కార్పొ'రూట్'లతో దాడి

కార్పొరేట్ల కోసం ఖమ్మం జిల్లాలో విచ్చలవిడిగా జాతీయ రహదారులు నిర్మిస్తుండడంతో వేలాది ఎకరాల విలువైన భూములను రైతులు కోల్పోవాల్సి వస్తోంది. గౌతమ్ అదానీ కోసం నిర్మిస్తున్న నాగపూర్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేకు 3000 ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారు. కొరవి - కోదాడ జాతీయ రహదారి విస్తరణలో మరో వెయ్యి ఎకరాలు, డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వేలైన్ కు 800 ఎకరాల వరకు, కార్పొరేట్ల సౌలభ్యం, వందేమాతర్, తదితర ట్రైన్ ల రాకతో ఏర్పాటు చేస్తున్న మూడో రైలుమార్గంతో రెండువేల ఎకరాలకు పైగా భూములు, వేలాదిమంది ఇండ్లు కోల్పోతున్నారు. నిర్వాసితులకు ఇచ్చే పరిహారం మాత్రం నామమాత్రంగా ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలపై విమర్శలు

హెూం మంత్రి అమిత్ షా పర్యటనలో తొలుత ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారని షెడ్యూల్లో చేర్చడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పూలమాల వేశారు. దీనిపై ఎన్టీఆర్ అభిమాన సంఘం తీవ్ర రాద్ధాంతం చేసింది. ఆయన పూలమాలవేసి వెళ్లిన అనంతరం పాలతో సంప్రోక్షణ చేశారు. రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వాలు కాలరాస్తుండటాన్ని వ్యతిరేకిస్తూ ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం...దాని వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి అమిత్ షా పూలమాల వేస్తుండడం రాజకీయ ప్రయోజనాల కోసమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయరహితంగా తొమ్మిదేళ్ల పాలన గురించి చెప్పుకునేందుకే ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ చెప్తున్నా ఇది పూర్తి ఎన్నికల పర్యటనగానే విమర్శకులు భావిస్తున్నారు.

పొల్యూషన్ చార్జీలు పెంపు

- వాహనదారులపై మరో ఆర్థికభారం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వాహనదారులపై రాష్ట్ర రవాణాశాఖ మరో ఆర్థిక భారం మోపింది. ప్రయివేటు ఆటోమోబైల్ ఆన్‌లైన్ కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ల చార్జీలను అమాంతం పెంచేసింది. దాదాపు వందశాతం చార్జీల పెంపును అమల్లోకి తెస్తూ రవాణాశాఖ ప్రత్యేక కార్యదర్శి విజేందర్ బోయి ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై పెట్రోల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలకు పొల్యూషన్ సర్టిఫికెట్ చార్జీని రూ.30 నుంచి రూ.50కి పెంచారు. అలాగే పెట్రోల్ త్రీ వీలర్ వాహనాలకు రూ.60 చెల్లించాలి. పెట్రోల్ ఫోర్ వీలర్‌కు రూ.75, డీజిల్ ఫోర్ వీలర్‌కు రూ.100 చొప్పున చెల్లించాలి. ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఏడేండ్ల క్రితం నాటి చార్జీలనే ఇప్పటి వరకు అమలు చేశామనీ, అన్ని ఖర్చులు పెరిగిన దృష్ట్యా వీటి చార్జీలను కూడా పెంచాల్సి వచ్చిందన్నారు.




డిఎస్ గ్రూప్ చేతికి గుడ్ స్టఫ్

న్యూఢిల్లీ : గుడ్ స్టఫ్‌నకు చెందిన ద లవ్‌ఇట్ చాక్లెట్ అండ్ కన్ఫెక్షనరీ బ్రాండ్లను ధరమ్‌పాల్ సత్యపాల్ గ్రూప్ (డిఎస్ గ్రూప్) సొంతం చేసుకున్నట్లు ప్రకటించింది. ద గుడ్ స్టఫ్ సంస్థకు లవ్ ఇట్ చాక్లెట్ అండ్ కన్ఫెక్షనరీ ఉంది. గతంలో ఇది గోల్డ్ మ్యాన్ సాచ్స్, మిట్సుయి వెంచర్స్ ఆధ్వర్యంలో ఉంది. డిఎస్ గ్రూప్‌నకు సంబంధించిన కన్ఫెక్షనరీ పోర్ట్ ఫోలియోలో మరింత వృద్ధిని సాధించే వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా దీన్ని సొంతం చేసుకున్నట్లు పేర్కొంది.

ఎక్కడ చూసినా లింగ వివక్షే!

- అన్ని రంగాలలో మహిళలంటే చిన్నచూపే
- 90 శాతం స్త్రీల విషయంలో ఇదే పరిస్థితి





న్యూఢిల్లీ : మహిళలు అన్ని రంగాలలో అడ్డంకులను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు. కఠినమైన వృత్తులలో సైతం విజయాలు సాధిస్తున్నారు. అయితే వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వారిపై వివక్ష కొనసాగుతూనే ఉంది. ప్రపంచ జనాభాలో 90 శాతం మంది ప్రజలు మహిళల విషయంలో వివక్ష ప్రదర్శిస్తున్నారన్న చేదు నిజం ఇటీవల విడుదలైన ఓ అధ్యయనంలో బయటపడింది.

2023వ సంవత్సరపు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన లింగ సామాజిక నిబంధనల సూచిక ప్రకారం మహిళలు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికపరంగా, భౌతికంగా వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు. రాజకీయాలకు సంబంధించి ప్రజాస్వామిక వ్యవస్థలలో పురుషులకు ఎన్ని హక్కులు ఉంటాయో మహిళలకు కూడా అంతే ఉంటాయి. అయితే మహిళలతో పోలిస్తే పురుషులే అధిక సంఖ్యలో రాజకీయ నాయకులు అవుతున్నారు. విద్యాపరంగా చూస్తే విశ్వవిద్యాలయాలలో మహిళల కంటే పురుషులే ఎక్కువగా చదువుకుంటున్నారు. ఆర్థిక విషయాలకు సంబంధించి ఉద్యోగాలు చేసే మహిళల కంటే పురుషులకే ఎక్కువ హక్కులు ఉంటున్నాయి. మహిళలతో పోలిస్తే పురుషులే ఎక్కువగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. శారీరకంగా చూస్తే మహిళల కంటే పురుషులే దృఢంగా ఉంటారు. ఇలా అన్ని విషయాలలోనూ పురుషుల ఆధిపత్యం కొనసాగుతోంది.

అధ్యయనం ప్రకారం ప్రపంచ జనాభాలో 61% మంది రాజకీయంగా, 28% మంది విద్యావిషయంగా, 60% మంది ఆర్థికంగా, 75% మంది భౌతికంగా మహిళల పట్ల వివక్ష చూపుతున్నారు. మన దేశంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. జనాభాలో 99% మంది ప్రజలు మహిళలకు సంబంధించి కనీసం ఒక్క విషయంలోనైనా వివక్ష ప్రదర్శిస్తున్నారు. 69% మంది భారతీయులు రాజకీయంగా, 39% మంది విద్యాపరంగా, 75% మంది ఆర్థికంగా, 92% మంది భౌతికంగా మహిళల విషయంలో వివక్ష చూపుతున్నారు.

మహిళలు రాజకీయ నేతలుగా ఎదగాలని, మంచి విద్యావంతులై సంపాదనపరులు కావాలని భారతీయులు కోరుకుంటారు. అయితే ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అధ్యయనం తెలిపింది. భార్యలు భర్తల చేతిలో హింసకు గురవడం నిత్యకృత్యమవుతోంది. ఆశ్చర్యకరమైన విషయమేమంటే పురుషులతో పాటు మహిళలు కూడా సమాన సంఖ్యలో తోటి స్త్రీల పట్ల వివక్ష వహిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో మహిళల హక్కులకు సంబంధించి దేశంలోనూ, అంతర్జాతీయంగానూ ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నందున పరిస్థితిలో కొంత మెరుగుదల కన్పిస్తోందని అధ్యయనం వివరించింది. పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు ఉంది. విద్యా సంస్థలలో ప్రవేశం విషయంలోనూ సమాన హక్కులు ఉన్నాయి. వివిధ అంశాలపై వారు పురుషులతో సమానంగా గొంతు విప్పుతున్నారు. నాయకత్వ స్థానాలలోనూ మహిళలూ గణనీయమైన ప్రగతి సాధిస్తున్నారు. 1995 నుండి ప్రభుత్వాల అధినేతలుగా పది శాతం మంది మహిళలు కొనసాగారు. అయితే ఇదంతా పాక్షిక విజయంగానే భావించవచ్చు.

భారత్ వంటి దక్షిణాసియా దేశాలలో మహిళలకు మరింత మద్దతు అవసరమని అధ్యయనం అభిప్రాయపడింది. 2021లో పురుషుల తలసరి ఆదాయంలో మహిళల తలసరి ఆదాయం కేవలం 21%గానే ఉంది. ఇది కెన్యా, కాంగో, దక్షిణ సూడాన్, ఉగాండా, జింబాబ్వే వంటి ఆఫ్రికా దేశాలలో 75%గా ఉండడం విశేషం. వివక్షాపూరిత సమాజం మహిళల స్వేచ్ఛను, అవకాశాలను పరిమితం చేయడమే కాకుండా సమాజాలకు మహిళా నాయకత్వ ప్రయోజనాలు లభించకుండా అడ్డుకుంటోంది. అంతటితో ఆగక వారి అనుభవాలకు, సామర్థ్యాలకు, గొంతుకలకు, ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తోంది.

దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళ పేదలపై దాడులా : సీపీఐ(ఎం) ఆగ్రహం

జిల్లాలో దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సమయంలో అధికారం యంత్రాంగం మహిళలు వేసుకున్న గుడిసెలను కూల్చివేయడం దారుణమని సీపీఐ(ఎం) ఆగ్రహం వ్యక్తం చేసింది. పేదల గుడిసెల కూల్చివేతను సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు జి నాగయ్య జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, సమ్మెట రాజమౌళి తీవ్రంగా ఖండించారు.

పేదల గుడిసెలు తొలగింపు అమానుషమని, అక్రమం అని విలేకరుల సమావేశంలో నాగయ్య విమర్శించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలైన పేదలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని విమర్శించారు. పేదలకు అండగా ఉండాల్సిన అధికారులు రియల్ ఎస్టేట్ మాఫియాకు మద్దతు ఇవ్వడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి, ఎమ్మెల్యే అండదండలతోనే రియల్‌ఎస్టేట్ మాఫియా రెచ్చిపోతోందని అన్నారు. పేదల గుడిసెలు తొలగింపునకు ఆదేశించిన ప్రజాప్రతినిధులకు భవిష్యత్తు లేదని, ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు.

ఈసెట్‌లో 20,899 మంది ఉత్తీర్ణత

- ఫలితాలు విడుదల చేసిన లింబాద్రి
- జులైలో ప్రవేశాల కౌన్సెలింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో రెండో ఏడాదికి లాటరల్ ఎంట్రీ ద్వారా 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్ ఫలితాలను హైదరాబాద్‌లో మంగళవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈసెట్‌కు 23,261 మంది దరఖాస్తు చేయగా, 22,454 మంది పరీక్ష రాశారు. వారిలో 20,899 (93.07 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో అబ్బాయిలు 16,209 మంది దరఖాస్తు చేస్తే, 15,636 మంది హాజరయ్యారు. వారిలో 14,415 (92.19 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 7,052 మంది అమ్మాయిలు దరఖాస్తు చేయగా, 6,818 మంది పరీక్ష రాశారు. వారిలో 6,484 (95.10 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 11 కోర్సులకు ఈసెట్ రాతపరీక్ష నిర్వహించగా, అత్యధికంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగానికి 5,598 మంది దరఖాస్తు చేశారు. 5,418 మంది పరీక్ష రాస్తే 4,777 (88.17 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగానికి 5,248 మంది దరఖాస్తు చేయగా, 5,068 మంది పరీక్ష రాశారు. వారిలో 4,907 (96.82 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. మెకానికల్ ఇంజినీరింగ్‌కు 4,240 మంది దరఖాస్తు చేస్తే, 4,082 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 3,693 (90.47 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. సివిల్ ఇంజినీరింగ్‌కు 3,916 మంది దరఖాస్తు చేస్తే, 3,792 మంది పరీక్ష రాశారు. వారిలో 3,604 (95.04 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ)కి 3,136 మంది దరఖాస్తు చేయగా, 3,040 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 2,927 (96.28 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగానికి 44 మంది దరఖాస్తు చేస్తే, 16 మంది పరీక్ష రాశారు. వారిలో 16 (వందశాతం) మంది ఉత్తీర్ణత పొందారు. మెటలర్జికల్ ఇంజినీరింగ్‌కు 97 మది దరఖాస్తు చేయగా, 96 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 93 (96.88 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. తెలంగాణ నుంచి 21,120 మంది దరఖాస్తు చేస్తే, 20,517 మంది పరీక్ష రాశారు. వారిలో 19,054 (92.87 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ నుంచి 2,141 మంది దరఖాస్తు చేయగా, 1,937 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1,845 (95.25 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ దండెబోయిన రవీందర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈసెట్ ఫలితాల వివరాలు

	దరఖాస్తు	హాజరు	ఉత్తీర్ణత	శాతం
అబ్బాయిలు	16,209	15,636	14,415	92.19
అమ్మాయిలు	7,052	6,818	6,484	95.10
మొత్తం	23,261	22,454	20,899	93.07

176 కాలేజీల్లో 9 వేల సీట్లు

రాష్ట్రంలో 176 ఇంజినీరింగ్ కాలేజీల్లో తొమ్మిది వేల సీట్లు అందుబాటులో ఉంటాయని ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, ఈసెట్ కన్వీనర్ శ్రీరాం వెంకటేశ్ చెప్పారు. ఆయా కాలేజీల్లో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లు ఏడు, ఎనిమిది వేల వరకు ఉంటాయన్నారు. ఈసెట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులందరికీ ఇంజినీరింగ్‌లో ప్రవేశం లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా టాప్ కాలేజీల్లో చేరిన విద్యార్థులే ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు వస్తే వెళ్లిపోతారని అన్నారు. వాటిలోనే సీట్లు మిగులుతాయని చెప్పారు. ఈసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ వచ్చేనెలలో నిర్వహిస్తామన్నారు.

21 కొత్త మెడికల్ కాలేజీలు

- దసరా నాటికి వరంగల్ హెల్త్ సిటీ
- కేసీఆర్ కిట్‌తో గణనీయంగా తగ్గిన మాతా, శిశు మరణాలు
- ప్రభుత్వాస్పత్రుల్లో 70 శాతానికి పెరిగిన ప్రసవాలు
- 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితం
- నిమ్స్ విస్తరణకు నేడు సీఎం శంకుస్థాపన
- 'దశాబ్ది'లో నేడు వైద్యారోగ్యశాఖ దినోత్సవం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్యారోగ్యశాఖ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. నిటిఅయోగ్ 2021 ఇండెక్స్ ప్రకారం.... వైద్యరంగంలో కేరళ, తమిళనాడు తర్వాత తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. తద్వారా రాష్ట్రం వైద్యారోగ్యశాఖ పనితీరును బేరీజు వేసే పలు కొలమానాల్లో అగ్రభాగంలో, ముందువరసలోకి ఎగబాకింది. ప్రభుత్వం 2015-16లో వైద్యారోగ్య శాఖకు రూ.4,932 కోట్లు కేటాయించగా.. 2023-24 నాటికి ఆ కేటాయింపుల రూ.12,364 కోట్లకు పెరిగింది. జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 21 కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 8,340కు పెరగగా, ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లతో దేశంలోనే తెలంగాణ అగ్రభాగంలో నిలిచింది. ప్రతి లక్ష జనాభాకు 7.5 పీజీ సీట్లతో రెండో స్థానం కైవసం చేసుకుంది. వరంగల్ జిల్లాలో తలపెట్టిన హెల్త్ సిటీ పనులు ముగింపు దశలో ఉండగా దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గచ్చిబౌలిలో టిమ్స్ ఏర్పాటు చేయగా, కొత్తగా అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తున్నారు. నిమ్స్‌లో రెండు వేల పడకలతో కొత్త భవనానికి బుధవారం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. గాంధీ ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ, మాతా, శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) పనులు చివరి దశలో ఉన్నాయి. ఇవి పూర్తయితే మరో 10 వేల సూపర్ స్పెషాలిటీ పడకలు అందుబాటులోకి వస్తాయి. 2014కు ముందు ఆస్పత్రులన్నింటిలో కలిపి 17 వేల పడకలుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 34 వేలకు పెరిగింది.

తగ్గిన మాతృ...శిశు మరణాల రేటు....

రాష్ట్రంలో 2014కు ముందు మాతృ మరణాల రేటు 92 కాగా, ప్రస్తుతం 43కు తగ్గింది. శిశు మరణాల రేటును 39 నుంచి 29కు తగ్గించగలిగారు. కేసీఆర్ కిట్ ఇస్తున్న ప్రోత్సాహకం ....గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడానికి దోహదపడింది. రిస్క్ ఉన్న వారిని గుర్తించి ముందే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరణాల సంఖ్య తగ్గింది. అమ్మఒడి వాహనాల ద్వారా ఇంటి నుంచి ఆస్పత్రికి, ఆస్పత్రి నుంచి ఇంటికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగి వాటి సంఖ్య 30 శాతం నుంచి 70 శాతానికి చేరుకుంది. మరోవైపు సిజేరియన్ ఆపరేషన్ల సమస్యను అధిగమించేందుకు సహజ ప్రసవాలు చేసే వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. దీంతో సి సెక్షన్లను తగ్గించాలన్న లక్ష్యం దిశగా ప్రభుత్వం పయనిస్తోంది. గర్భిణులు రక్తహీనత సమస్యను అధిగమించేందుకు వీలుగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని అమలు చేస్తున్నారు. రోగులకు, పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలను ప్రభుత్వం రెట్టింపు చేసింది. రోగుల సహాయకులకు రూ.5కే మూడు పూటల భోజనం అందించే కార్యక్రమంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 400 బస్తీ దవాఖానాలు సేవలందిస్తున్నాయి. వీటి ద్వారా ప్రతి ఏడాది 50 లక్షల మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. వీటి ఏర్పాటు తర్వాత బోధనాస్పత్రులు, ఇతర ఆస్పత్రులపై ప్రాథమిక వైద్యం కోసం వచ్చే రద్దీ భారం తగ్గింది. అసాంక్రమిత వ్యాధుల (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) నిర్ధారణ కోసం గతేడాది 1.48 కోట్ల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా, వారిలో 17.36 లక్షల మందికి బీపీ, 8.86 లక్షల మందిలో మధుమేహం ఉన్నట్టు గుర్తించారు. దీంతో వారికి సకాలంలో వైద్యమందిం చించగలిగారు. జిల్లా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ల్లో ప్రత్యేక ఎన్సీడీ క్లినిక్‌లతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా పరికరాలను అందుబాటులోకి తెచ్చింది. గతంలో పెద్దాస్పత్రుల్లో వైద్య పరికరాల మరమ్మత్తు పెద్ద సమస్యగా ఉండేది. దాన్ని అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరంతర పర్యవేక్షణ కోసం పరికరాల 'ఎక్విప్‌మెంట్ మెయిటెనెన్స్ ప్రోగ్రాం'ను అమలు చేస్తున్నది. 887 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లైవ్ సీసీటీవీ కెమెరాల ద్వారా ఆయా విభాగాల అధికారులతో పాటు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి వరకు ప్రతి నిత్యం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న ఎనిమిది రోగాలకు సంబంధించి ప్రతి మంగళవారం ప్రత్యేక స్క్రీనింగ్‌తో ప్రారంభంలోనే గుర్తిస్తూ వైద్యమందిస్తున్నారు. 2014కు ముందు మూడు మాత్రమే ఉన్న డయాలసిస్ సెంటర్ల సంఖ్యను ఇప్పుడు 102కు పెంచారు.

నిమ్స్ విస్తరణ పనులకు...నేడు సీఎం శంకుస్థాపన

నిమ్స్ నూతన భవనానికి బుధవారం ఉదయం 10 గంటలకు సీఎం కేసీఆర్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేయనున్నారు. దశాబ్ది బ్లాక్‌గా దీన్ని పేర్కొంటున్న ఈ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొననున్నారు.

హైదరాబాద్‌లో రోజ్‌గార్ మేళా

- నియామక పత్రాలు అందజేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ - హైదరాబాద్

ప్రధాని నరేంద్ర మోడీ హామీ అమలులో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో 6వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. పివిఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్యాంకులు, రైల్వే, పోస్టల్, మిధాని, డిఆర్‌డివో, సిబిఐసి, ఆదాయ పన్ను శాఖ తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో సెలెక్టయిన అభ్యర్థులకు మంత్రి కిషన్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ సిజిఎం అమిత్ జింగ్రాన్, ఎస్ఎల్‌బిసి కన్వినర్ దేబాశిష్ మిత్ర,ఎస్‌బిఐ జిఎం మంజు శర్మ, తదితర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

గుడిసెలపై విధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

మూడుసార్లు పోలీసులు లాఠీచార్జి చేశారు. 150 మందిపై కేసులు నమోదు చేశారు.

800 మందితో దాడి

ఈ సారి మంగళవారం వేకువజామున జిల్లా అధికార యంత్రాంగం పక్కావ్యూహంతోనే పేదల గుడిసెల కూల్చివేతకు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. జిల్లాలో ఒకవైపు దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం ప్రత్యేకంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అయినా మానుకోట అధికారం యంత్రాంగం మహిళలు వేసుకున్న గుడిసెలను తొలగించడం గమనార్హం. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తహసిల్దార్ ఇమ్మానుయేల్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, సీఐ సతీష్, ఎక్సైజ్, ఆర్టీవో, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సుమారు 800మంది వచ్చి గుడిసెలపై విధ్వంసానికి పాల్పడ్డారు. గుడిసెల్లోనికి పోలీస్ యంత్రాంగం పోనీయకుండా మహిళలు ప్రతిఘటించారు. సుమారు గంటసేపు ఇరువు వర్గాల మధ్య తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. వాగ్వివాదం జరిగింది. అన్ని శాఖల అధికారులు వచ్చి బలవంతంగా మహిళలను పురుషులను లాగిపడేశారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు ప్రొక్లైన్లు, నాలుగు బుల్‌డోజర్లు, 6 ట్రాక్టర్లను గుడిసెల తొలగింపునకు ఉపయోగించారు. మధ్యాహ్నం వరకు రెవెన్యూ మున్సిపల్ అధికారుల సమక్షంలోనే గుడిసెల నేలమట్టం జరిగింది. అడ్డుకున్న మహిళలను, పిల్లలను, వృద్ధులను పక్కకు లాగి పడేశారు. ఈ క్రమంలో గుడిసె వాసుల వంట సామాగ్రి, మంచాలు దుప్పట్లు చల్లా చెదురయ్యాయి. తోపులాటలో కొంతమంది కింద పడిపోయి అస్వస్థతకు గురయ్యారు. ఫోన్లను కూడా అధికారులు లాక్కున్నారు. తాగునీటి అవసరాల కోసం తొవ్వుకున్న తాగునీటి బావులను, చెలిమెలను బుల్‌డోజర్లతో మూసివేయించారు. పేదలను భయభ్రాంతులకు గురి చేశారు. మీరు ఎన్నిసార్లు గుడిసెలు వేసినా తొలగిస్తామని హెచ్చరించారు

సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి పాటుపడుతున్న తీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్పొరేటర్లకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాలను 16న ప్రారంభిస్తున్న నేపథ్యంలో సుపరిపాలన మరింత బలోపేతమవుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలను, ప్రభుత్వ కార్యక్రమాలను వేగంగా అందించాలన్న ఉద్దేశంతో పరిపాలన వికేంద్రీకరణ సంస్కరణలను సీఎం కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఈ ఆలోచనా దృక్పథంలోంచి జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండల కేంద్రాలు, గ్రామపంచాయతీలను నూతనంగా ఏర్పాటుచేసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల ఇంటి ముందట నిలిపేందుకు ప్రయత్నం చేశామన్నారు. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు, వార్డు కార్యాలయ వ్యవస్థను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కోరారు. వార్డు కార్యాలయ వ్యవస్థపై అవగాహన కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ల కోసం సమావేశాన్ని ఏర్పాటుచేస్తామని తెలిపారు. 16న జరిగే వార్డు కార్యాలయ ప్రారంభోత్సవాలకు తమ పరిధిలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వార్డులోని ప్రముఖ వ్యక్తులు, సంఘాలతో ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీ తరఫున నిర్వహించే సమావేశాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని, పార్టీ బలోపేతం ద్వారానే మనం మరొకసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని భరోసా కల్పించారు. రానున్న సంవత్సర కాలం పాటు పార్టీ కార్యకలాపాలు విస్తృతంగా ఉంటాయని, వాటన్నింటిని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని కార్పొరేటర్లకు సూచించారు. సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంబిపూర్ రాజు, మేయర్ విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌తోపాటు ఇతర సీనియర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఊరూరా తిరుగుతాం

- సాధూసంతుల సమావేశంలో స్వామీజీలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలోని ఊరూరు తిరిగి హిందూ సమాజాన్ని జాగృతం చేస్తామని పలువు స్వామిజీలు, పిఠాధిపతులు చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని కాచిగూడలోని శ్యాంబాబా మందిరంలో సాధూసంతుల సమావేశం జరిగింది. అందులో వీహెచ్‌పీ కేంద్ర మార్గదర్శక మండలి ధర్మాచార్య, నారాయణఖేడ్ హనుమాన్ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్, ఆదిలాబాద్ జిల్లాలోని గోపాల పిఠాధిపతి యోగానంద సరస్వతి, భువనేశ్వర పిఠాధిపతి కమలానంద భారతి, సిద్దిపేట హనుమాన్ పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామీ, సోమాయప్ప స్వామీ, వీహెచ్‌పీ ప్రాంతీయ కార్యదర్శి పండరినాథ్, సహకార్యదర్శి శశిధర్, వీహెచ్‌పీ ప్రాంత ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పుప్పాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ..భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఊరూరు తిరుగుతామన్నారు. ప్రతి శనివారమూ గ్రామాల్లో హనుమాన్ చాలీసా పఠనం చేయిస్తామనీ, మంగళవారం మహిళలు పూజలు చేసేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. తెలంగాణ స్వామిజీలమంతా ఒక్క తాటిపైకి వచ్చి రానున్న ఆరు నెలల కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను రూపొందించుకున్నామని తెలిపారు. దేవాలయాల కేంద్రంగా ధర్మ రక్షణ కోసం పాటుపడుతామని చెప్పారు. లవ్‌జిహాదీలను, అన్యమత ప్రచారాలను తిప్పికొడతామన్నారు.



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా సత్కారం, ప్రశంసాపత్రం అందుకున్న శిశు వివహార్ ఇంఛార్జి ఆఫీసర్ కె.శాంతిప్రియ, చౌకీదార్ మల్లిక, ఆయాలు బుచ్చమ్మ, నాగమణి.

ఆయిల్ ఫెడ్‌కు పొంచి ఉన్న ప్రయివేటీకరణ ప్రమాదం

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలన వైఫల్యాలు రైతులకు శాపం : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- విజయం వంతంగా ముగిసిన ఆయిల్ పామ్ రాష్ట్ర సదస్సు



నవతెలంగాణ-అశ్వారావుపేట

టీఎస్ ఆయిల్‌ఫెడ్ (తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్)కు ప్రయివేట్ కంపెనీల రూపంలో ప్రయివేటీకరణ ప్రమాదం పొంచి ఉందని, ప్రభుత్వ రంగ సహకార సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్‌ను ఆయిల్ ఫాం రైతులు సంఘటితంగా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత వచ్చిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన రావు రైతులకు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలోని సత్యసాయి కళ్యాణ మండపంలో మంగళవారం తెలంగాణ ఆయిల్‌పామ్ రైతు సంఘం రాష్ట్ర సదస్సును ఆ రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం రంగ సంస్థలను దెబ్బ తీస్తూ ప్రయివేటీకరణ దిశగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే భారత టెలికాం బీఎస్ఎన్ఎల్‌ను బలహీనం చేసి జియో, ఎయిర్‌టెల్ వంటి ప్రయివేటు సంస్థలు బలం పుంజుకునేలా చేసారని అన్నారు. ఆర్థిక రంగంలో ప్రయివేట్ బ్యాంకులను ప్రోత్సహించడం ద్వారా ఆంధ్రా బ్యాంక్ నిర్వీర్యం అయిందని, భారత బీమా సంస్థ ఎల్ఐసీని బలహీనం చేయడానికి ప్రయివేటు బీమా సంస్థలకు తాళాలు ఇస్తున్నారని ఆరోపించారు. రైతులు సంఘటితం కాకపోతే ఆయిల్ ఫెడ్‌కూ పై సంస్థల గతే పడుతుందని, ఇప్పటికే 21 ప్రయివేటు కంపెనీలకు ఆయిల్‌పామ్ సాగుకు పలు జిల్లాలు కేటాయించడం, రూ.13456 గిట్టుబాటు ధర పేరుతో కేంద్రంతో రాష్ట్రాలు ఒప్పందం చేసుకోవాలని ఒత్తిడి చేయడం లాంటి చర్యలు ప్రయివేటీకరణలో భాగమేనని హెచ్చరించారు. అందుకే అసంఘటిత ఆయిల్‌పామ్ సాగుదారులను ఐక్యం చేసి పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. ఏటికేడు లక్షల ఎకరాల్లో విస్తరిస్తున్న ఆయిల్‌పామ్ సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రీయ విధానంలో పరిష్కరించడం కోసమే 'ఆయిల్ పామ్ రైతు సంఘం' ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక సాగుయోగ్యత కలిగిన సారవంతమైన భూములు మన దేశంలోనే ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దివాళా కోరు పాలనతో మన రైతులు సాగు చేయలేక పోతున్నారని ఆరోపించారు. దేశంలో వంట నూనెల వాడకం 2.40కోట్ల టన్నులు ఉంటే.. 9 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసుకుంటున్నామని, మిగతాది ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి రూ.80 వేలు కోట్లు వ్యయం చేస్తుందని తెలిపారు. దేశంలో 16 రాష్ట్రాల్లో 7 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతుండగా ఏపీలో 3 లక్షల ఎకరాలు, తెలంగాణలో 92 వేల ఎకరాల్లో సాగు అవుతుందని తెలిపారు. తెలంగాణలో మరో రెండేండ్లల్లో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ విస్తరిస్తామని చెప్తున్నప్పటికీ ప్రకటనలకే పరిమితం అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగు విస్తరించడానికి బడ్జెట్ కేటాయించినప్పటికీ ఆ నిధులను వేరే పద్దులకు మళ్ళిస్తున్నారని విమర్శించారు. ఆయిల్‌పామ్ సాగుదారుల సమస్యలు, గెలలకు గిట్టుబాటు, మద్దతు ధర రాబట్టడానికి సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య, అన్నవరపు కనకయ్య, మాదినేని రమేష్, మేక అశోక్ రెడ్డి, సహా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, తుంబూరు మహేశ్వర రెడ్డి, తలశిల ప్రసాద్, శివరాం, చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ డీఎస్సీ వేయాలి

- ఖాళీగా ఉన్న ఐటీడీఏ, గిరిజన ఉద్యోగాలను భర్తీ చేయాలి : టీఏజీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ-ఆదిలాబాద్

రాష్ట్రంలోని ఐటీడీఏ పరిధిలోని గిరిజన పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయటానికి ప్రత్యేకంగా ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆన్‌లైన్‌లో రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు అధ్యక్షతన జరిగింది. సమావేశం పలు తీర్మానాలు ఆమోదించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో భద్రాచలం, ములుగు, ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల కంపెనీ ప్రతినిధులు గిరిజన ప్రాంతాల్లో తిరుగుతూ అమాయక ఆదివాసులకు మాయ మాటలు చెప్పి నకిలీ విత్తనాలను అమ్ముతున్నారని, వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల అమాయకత్వం ఆసరా చేసుకొని దళారులు వడ్డీ వ్యాపారంతో గిరిజనులను ఆర్థికంగా నష్టం చేస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో బ్యాంకు అధికారులు వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పుతూ వారిని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఈ నెల 24 నుంచి పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ప్రకటించింది కానీ అర్హుల జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించకుండా రహస్యంగా ఉంచుతోందన్నారు. దాంతో ఆదివాసుల భూములకు హక్కు పత్రాలు వస్తాయో రావోనని ఆందోళనలో ఉన్నారన్నారు. వెంటనే అర్హుల జాబితాను గ్రామ, మండల, జిల్లా వారీగా ప్రకటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి హక్కు పత్రం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారం పుల్లయ్య, బండారు రవి కుమార్, పొలం రాజేందర్, ఎర్మా పున్నం, సహాయ కార్యదర్శులు బైరి సోమేశ్, ఆత్రం తనుష్, సున్నం గంగ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు సంకెళ్లు వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రిజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ నిర్వాసితులపై అక్రమ కేసులు బనాయించారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. కోర్టు బెయిల్ ఇచ్చినా వారికి చేతులకు బేడీలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంకెళ్ళ వేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భూసేకరణ పేరుతో బలహీన వర్గాలు, దళితుల భూములను బలవంతంగా తీసుకుంటున్నదని తెలిపారు. గవర్నమెంట్ భూములు తీసుకోకుండా రైతుల దగ్గర ఉన్న ఎకరం, రెండెకరాల భూమిని గుంజుకుంటున్నారని తెలిపారు. వారసత్వంగా వస్తున్న కొద్దిపాటి భూమి పోతోందన్న బాధతో భువనగిరి, రాయగిరితోపాటు మిగిలిన గ్రామాల రైతులు పోరాటం చేస్తున్నారని వివరించారు. రైతులపై నమోదు చేసిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

టీడీపీ సీనియర్ నాయకులు
కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి

పలువురు నివాళి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మక్తల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ కార్యదర్శి కొత్తకోట దయాకర్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతిచెందారు. కొన్నేండ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న దయాకర్‌రెడ్డి.. వైద్య సేవలు పొందుతున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఆయన మృతి పట్ల మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కాగా, రానున్న ఎన్నికల్లో తగిన నిర్ణయం తీసుకొని ఏదైనా ప్రధాన పార్టీలో చేరాలని ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ఆయన ఆరోగ్యం మరింత విషమించిందని ఆయన సన్నిహితులు అంటున్నారు. 1958 ఆగస్టు 18న నర్వ మండలం పర్కాపూర్ గ్రామంలో జన్మించిన దయాకర్ రెడ్డి డిగ్రీ వరకు విద్యాభ్యాసం చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరి 1989లో అమరచింత అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1994, 1999లో జరిగిన ఎన్నికల్లోనూ దయాకర్ రెడ్డి గెలిచారు. 2004 ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మక్తల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. అదే సమయంలో ఆయన సతీమణి సీతా దయాకర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. దేశంలో భార్యాభర్తలు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో సీత, దయాకర్ రెడ్డి దంపతులు నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తెలంగాణలో రాజకీయంగా పలు అవకాశాలు వచ్చినప్పటికీ ఆయన టీడీపీలోనే కొనసాగారు. దయాకర్ రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

దాడి కారకులపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ సీఎంకు ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ లేఖ

న్యూఢిల్లీ : మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదలు, మహిళలపై పోలీసులు లాఠీఛార్జీ, దాడి, గుడిసెలు కూలగొట్టడం, మంచినీళ్ల బావులను పూడ్చివేయడం లాంటి చర్యలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఏడబ్ల్యుయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావుకు మంగళవారం లేఖ రాశారు. రియల్ ఎస్టేట్ మాఫియాతో కుమ్మక్కైన స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రిపై చర్య తీసుకోవాలని, అందుకు బాధ్యులైన పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీసుల దాడికి సంబంధించిన వీడియోలను, ఫోటోలను కూడా లేఖకు జత చేశారు. పేదల గుడిసెలకు పట్టాలిచ్చి డబుల్ బెడ్రూంలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. మూడు లక్షలతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరో రూ. ఏడు లక్షలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలను ఓ వైపు ఘనంగా నిర్వహిస్తుండగానే మరోవైపు మహబూబాబాద్ పట్టణంలో గత ఐదారు నెలలుగా ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని



నివసిస్తున్న పేదలపై మంగళవారం ఉదయం పోలీసులు అత్యంత కిరాతకమైన, హేయమైన పద్ధతుల్లో లాఠీఛార్జీ చేశారన్నారు. మహిళలను చిత్రహింసలు పెట్టారని లేఖలో పేర్కొన్నారు. బందిపోట్ల దాడిని మరపించేట్లుగా వందల మంది పోలీసులు గుడిసెలపై దాడి చేశారని, అనేక మంది పేదలకు గాయాలయ్యాయని తెలిపారు. మహబూబాబాదు పట్టణం సర్వే నంబర్ 255లో 220 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, గత కొంతకాలం క్రితమే 50 ఎకరాల భూమిని ఇదే సర్వే నంబర్‌లో పేదలకు అసైన్డ్ కూడా చేశారని గుర్తు చేశారు. ఇది ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు బోర్డులు కూడా పెట్టారని, అనేక సంవత్సరాల్లో ఈ భూమిని ఇండ్ల స్థలాలకు ఇవ్వాలని ప్రజలు ప్రభుత్వానికి అర్జీలు ఇచ్చారని పేర్కొన్నారు. అందుకు పోరాటాలు కూడా చేశారన్నారు. ఎన్నికల సందర్భాల్లో బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సానుకూలంగా ప్రకటనలు ఇచ్చారనీ, కానీ ఎంతకీ పరిష్కారం కాకపోవడంతో గత ఐదారు నెలలుగా భూమిలో గుడిసెలు వేసుకుని వేలాది కుటుంబాలు మండుటెండల్లో కాయకష్టం చేసుకుని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు.రియల్ ఎస్టేట్ మాఫీయాకి ఎమ్మెల్యే, మంత్రి మద్దతు ఉండడం వల్లనే ఇప్పటికే మూడు, నాలుగు సార్లు పోలీసులు పేదల గుడిసెలను కూల్చివేశారని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే దౌర్జన్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని పేర్కొన్నారు. దీనిపై మీ (ముఖ్యమంత్రి) స్పందన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, మీరు జోక్యం చేసుకుని దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లీగల్ నోటీసుల ఉపసంహరణ ప్రశ్నేలేదు

- అధికారులు, సంస్థ పనితీరుపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఆక్షేపణీయం : హెచ్ఎండీఏ

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎంపీ రేవంత్ రెడ్డికి జారీ చేసిన లీగల్ నోటీసును ఉపసంహరించుకునే ప్రశ్నే లేదని హెచ్ఎండీఏ స్పష్టం చేసింది. అధికారులు, సంస్థ పనితీరుపై అపోహలు, రాజకీయ ఉద్దేశాలను ప్రస్తావిస్తూ ప్రత్యేకంగా అధికారుల పేర్లను అభ్యంతరం వ్యక్తం చేయడం హెచ్ఎండీఏ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ సందర్భంగా హెచ్ఎమ్‌డీఏ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వానికిలోబడి, ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్ఎమ్‌డీఏ పనిచేస్తుందని పేర్కొంది. ఎన్‌హెచ్ఏఐ (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా) టాట్ బిడ్ కోసం నిర్దేశించిన నిబంధనలను అనుసరించి ఓఆర్ఆర్ టాట్ బిడ్ ప్రక్రియ అత్యంత పారదర్శంగా నిర్వహించినట్టు చెప్పింది. 30 ఏండ్ల టాట్ బిడ్ మంత్రి మండలి నిర్ణయానికి అనుగుణంగా ఉందని, ఎన్‌హెచ్ఏఐ రెండు బిడ్‌లు 30 ఏండ్ల కాలానికి ఖరారు అయ్యాయని, టాట్ చేయడం ఇది మొదటిసారి కాదని హెచ్ఎండీఏ స్పష్టం చేసింది. ఎంపీ రేవంత్ రెడ్డి ఆర్‌టీఐ ప్రశ్నలకు సకాలంలో వివరాలు ఇచ్చామని పేర్కొంది. ఓఆర్ఆర్ టీట్‌కు సంబంధించి ఎలాంటి సమాచారాన్ని గోప్యంగా ఉంచడం లేదని హెచ్ఎమ్‌డీఏ స్పష్టం చేసింది.

ప్రాణం తీసిన శ్రీరామ్ చిట్‌ఫండ్ జమానాత్

- ఈఎంఐ కట్టకపోవడంతో జమానాత్ అకౌంట్ నుంచి డబ్బులు డ్రా
- అవమానంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- నల్లగొండ

చిట్టి ఎత్తుకున్న వ్యక్తి నెలసరి ఈఎంఐ కట్టకపోవడంతో.. అతనికి జమానత్ ఉన్న మరో వ్యక్తి అకౌంట్‌లో నుంచి చిట్టి వ్యాపారులు డబ్బులు డ్రా చేయడంతో ఆ వ్యక్తి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సీఐ రౌతు గోపి తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ పట్టణంలోని బీటీఎస్ దుర్గా కాలనీకి చెందిన పప్పుల ఓం ప్రకాష్(53) నల్లగొండ మున్సిపాలిటీలో వాటర్ పిట్టర్ పనిచేస్తున్నాడు. అదే ఆఫీసులో పనిచేస్తున్న సహ ఉద్యోగి చింత ఎల్లయ్యకు శ్రీరామ్ చిట్‌ఫండ్‌లో జమానత్ ఉన్నాడు. ఎల్లయ్య చిట్టి నెలసరి ఈఎంఐ కట్టకపోవడం వల్ల, జమానత్ ఉన్న ప్రకాష్ ఎకౌంట్ నుంచి చిట్టి వ్యాపారులు రూ.10వేలు కట్ చేసుకున్నారు. ఈ విషయంపై ఎల్లయ్యను ప్రకాష్ నిలదీసినా స్పందించలేదు. కాగా, ప్రెగ్నెంట్ అయిన ఆయన కూతుర్ని అతని భార్య మెడికల్ చెకప్‌ల కోసం సోమవారం హైదరాబాద్ తీసుకెళ్లింది. దాంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రకాష్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం ప్రకాష్ తలుపు తీయకపోవడంతో ఆయన కుమారుడు చరణ్ తేజ్ అనుమానంతో డోరు సందులోంచి చూడగా ప్లాస్టింగ్ ప్యాకింగ్ వైరుతో ఫ్యానుకు ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. దాంతో కుమారుడు మరొక డోర్ ఓపెన్ చేసి చూసేసరికి అప్పటికే ఆయన మృతిచెంది ఉన్నాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణ వ్యయం కేంద్రానికే

తమ ఘనత అని బీఆర్ఎస్ చెప్పుకోవడం దారుణం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తీగలగుట్ట సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) టెండర్ల ఖరారు తమ ఘనతగా చెప్పుకుంటూ బీఆర్ఎస్ నేతలు సీఎంకు పాలాభిషేకం చేయడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తప్పుపట్టారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్వోబీ నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం రూ.126.74 కోట్లను కేంద్రమే చెల్లించేందుకు అంగీకరించిన విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అనేకసార్లు తాను ప్రభుత్వానికి లేఖలు రాసిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం పనులను తాత్సారం చేస్తుండటంతో బీజేపీ నాయకులు ధర్నాలు, ఆందోళనలు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణ ఖర్చులో 80 శాతం రాష్ట్రం భరిస్తుందని చెప్పి తర్వాత మాట మార్చింది వాస్తవం కాదా? అని అడిగారు. సొమ్ము కేంద్రానిదైతే... సోకు బీఆర్ఎస్ నేతలది అన్నట్టుగా పరిస్థితి ఉందని తెలిపారు. ఆర్వోబీ నిర్మాణం విషయంలో జరుగుతున్న జాప్యానికి తామే కారణమంటూ బీఆర్ఎస్ నేతలు కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కమాండో శిక్షకుడు భాటియా మృతి

- డీజీపీ ప్రగాఢ సంతాపం

నవతెలంగాణ- ప్రత్యేక ప్రతినిధి

యాంటీ నక్సలైట్ విభాగం గ్రేహౌండ్స్‌లో సుదీర్ఘ కాలం కమాండో శిక్షకుడిగా పని చేసిన ఐజీ భాటియా మంగళవారం మృతి చెందారు. ఆయన వయసు 92 సంవత్సరాలు. రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాల అణచివేతలో కీలక పాత్ర వహిస్తున్న గ్రేహౌండ్స్ విభాగంలో గత 30 ఏండ్లుగా అసాల్ట్ కమాండర్‌గా, స్క్వాడ్రన్ కమాండర్‌గా పని చేసి అంచెలంచెలుగా ఐజీ స్థాయికి చేరుకున్నారు. ముఖ్యంగా కానిస్టేబుళ్ల మొదలుకొని ఐపీఎస్ అధికారుల వరకు దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టులను ఎదుర్కోవటంలో ఆయన కఠినమైన శిక్షణను ఇచ్చి పోలీసు శాఖలోనే కఠిన శిక్షకుడిగా పేరు పొందారు. ముఖ్యంగా, జాతీయ స్థాయిలో గ్రేహౌండ్స్ విభాగాన్ని అగ్రస్థానంలో ఉంచటంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని అధికారులు తెలిపారు.

సింగరేణి ఎన్నికల సమావేశం వద్ద
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డైరెక్టర్ (పా) హామీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కోసం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయం హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన ఎన్నికల సమావేశం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలనీ, 2022 సెప్టెంబర్ 26న చేసిన ఒప్పందాన్ని అమలు చేయాలనీ, కాంట్రాక్టు కార్మికులకు ఓటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమావేశ నిర్వహణలో ఉన్న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కె. శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్. బలరాం కార్మికులను లోపలికి పిలిచి మాట్లాడారు. సమస్యలపై చర్చించారు. వారి వద్ద నుంచి వినతిపత్రం తీసుకున్నారు. ఒప్పందం లోని అన్ని అంశాలను అమలు చేస్తామనీ, ఈఎస్ఐ కోసం ఇప్పటికే ఈఎస్ఐ డైరెక్టర్‌కు లెటర్ రాశామనీ, త్వరలో ఈఎస్ఐ టీం విజిట్ చేస్తుందని తెలిపారు.



నర్సరీ కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లిస్తామనీ, బోనస్‌ను కూడా ఫైనల్ చేస్తామని సింగరేణి డైరెక్టర్ (పా) హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సీఈయూ) ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య, ఎ. ఓదేలు, వి. కుమారి, సిహెచ్. అరవింద్, రాష్ట్ర నాయకులు, బానయ్య, సుధాకర్, సారయ్య, లక్ష్మి, శంకర్ స్వామి, సంపత్‌రెడ్డి, ప్రభాకర్, మహేందర్, సమ్మయ్య, శ్రీనివాస్, సంపత్, కళ, విజయలక్ష్మి, స్వరూప, సుగుణ, గణేష్, తిరుపతి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి తీసిన మద్యం అప్పు

- ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య
- ఏకమైన గ్రామస్తులు.. మద్యం బాటిల్లు ధ్వంసం



నవతెలంగాణ-భిక్కనూర్

మద్యంకి బానిసయిన ఓ యువకుడు దానికోసం అప్పులు చేసి ఆ బాధ భరించలేక తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, గ్రామస్తులు మృతదేహంతో గ్రామంలో ఉన్న బెల్టుషాపు ఎదుట ఆందోళనకు దిగారు. బెల్ట్‌షాపులోని మద్యాన్ని తీసుకువచ్చి గాంధీ విగ్రహం ఎదుట ధ్వంసం చేశారు. గతంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో టెండర్ ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తే గ్రామస్తులు మూసి వేయించారు. అయినా అమ్మకాలు ఆగకపోగా.. గ్రామానికి చెందిన యువకులు మద్యానికి బానిసలవుతున్న ఘటనలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన నాగర్తి నరేష్ రెడ్డి (37) మద్యానికి బానిసై అప్పుచేసి మరీ మద్యం సేవించసాగాడు. దాంతో బెల్టు షాపు యజమాని మద్యం డబ్బులు అడగటంతో సోమవారం రాత్రి మరోసారి మద్యం కొనుగోలు చేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మద్యం సేవించి అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు ఏకమై ఇకనుంచి గ్రామంలో మద్యం అమ్మకాలు చేపడితే రూ.5 లక్షల జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

లీగల్ నోటీసు వెనక్కి తీసుకోవాలి

- లేకుంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవు : ఐఏఎస్ అరవింద్‌కుమార్‌కు రేవంత్ రెడ్డి హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టెండర్ వ్యవహారంలో రాజకీయ నాయకుడి మాదిరిగా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ వ్యవహరిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. అడిగిన సమాచారమివ్వకుండా రాజకీయ నాయకుడిగా ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ లీజుకు సంబంధించిన వ్యవహారంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ మే25న తనకు ఇచ్చిన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోకుంటే, ఆయనపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓఆర్ఆర్ లీజుకు సంబంధించిన వ్యవహారంలో అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసుకు రేవంత్ తన అడ్వకేట్ ద్వారా మంగళవారం రిప్లై ఇచ్చారు. 'అరవింద్ కుమార్ ఐఏఎస్..మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, మెట్రోపాలిటన్ కమిషనర్‌గా పలు శాఖల్లో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక ఐఏఎస్ అధికారి ఏ విధంగా వ్యవహరించాలి. బాధ్యతలను ఎలా నిర్వహించాలి అనే విషయంలో సర్వీస్ రూల్స్ ఉన్నాయి. కానీ అరవింద్ కుమార్ ఆ రూల్స్ పాటించకుండా అడిగిన సమాచారం ఇవ్వకుండా ఫక్తు రాజకీయ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్ (కండక్ట్) 1968 ప్రకారం..ఐఏఎస్ అధికారి రాజకీయ ఉద్దేశాలు లేకుండా తటస్థంగా వ్యవహరించాలి. కానీ అరవింద్ కుమార్ అధికారి పార్టీ తరపున వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నారు' అని పేర్కొన్నారు. ఓఆర్ఆర్ సగం భాగం తాను ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న మాల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోకి వస్తుందని తెలిపారు. అధిక ఆదాయం వచ్చే ఆస్కారం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి కేవలం రూ.7380 కోట్లకే ఐఆర్బీ సంస్థకు 30 ఏండ్లకు ఓఆర్ఆర్ టోల్ వసూలు టెండర్ కట్టబెట్టారని విమర్శించారు. అంతేకాకుండా ఐఆర్బీ టెండర్ కట్టబెట్టే క్రమంలో అన్ని నిబంధనలు యాధేచ్ఛగా ఉల్లంఘించారని వివరించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ 2031తో ముగుస్తుందనీ, 30 ఏండ్లకు లీజుకు ఇస్తే...2031 తర్వాత మాస్టర్ ప్లాన్ మారుతుందన్నారు. అంతేకాకుండా దేశంలో ఏ రహదారి టెండర్ కూడా 15 నుంచి 20 ఏండ్లకు మించి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎన్‌హెచ్ఏఐ అభ్యంతరాలను కూడా లెక్క చేయకుండా 30 ఏండ్లకు టెండర్ కట్టబెట్టారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్ అధికారి స్థానంలో ఒక రిటైర్డ్ ఆఫీసరును నియమించి ఓఆర్ఆర్ టెండర్ ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. టెండర్ ప్రక్రియ కొనసాగుతుండగానే హెచ్‌జీసీఎల్ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్) స్థానంలో హెచ్ఎండీఏను తీసుకొచ్చారని పేర్కొన్నారు. అంతేకాదు ఓఆర్ఆర్ టెండర్‌కు సంబంధించిన బేస్‌ప్రైస్ ఎంతో వెల్లడించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన అరవింద్



కుమార్ నుంచి ఎటువంటి స్పందన లేదని గుర్తు చేశారు. ఓఆర్ఆర్‌పై ట్రాఫిక్, టెండర్ విలువను మదింపు చేసిన మజర్స్ నివేదికను కూడా పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం లేదని తెలిపారు. ఇవన్నీ టెండర్ల ప్రక్రియలో ఏదో జరిగిందనే అనుమానాలకు బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఒక ప్రజాప్రతినిధిగా సంబంధిత వ్యవహారంపై స్పందించాల్సిన బాధ్యత తనపై ఉందని వివరించారు. ఈ క్రమంలో కావాల్సిన సమాచారాన్ని..ఆర్టీఐ ద్వారా తెలుసుకోవడానికి వెళ్తుంటే ఒక ప్రజాప్రతినిధిని అని కూడా చూడకుండా సచివాలయానికి వెళ్లకుండా అడ్డగించి అరెస్ట్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. లీగల్ నోటీసులో తనపై పేర్కొన్న ఆరోపణలన్నీ బూటకమని రేవంత్ పేర్కొన్నారు. అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసు ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని తెలిపారు.

కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతికి రేవంత్ సంతాపం

మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఒక మంచి మిత్రుణ్ణి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి జనం కోసం పోరాడే నేత దయాకర్ రెడ్డి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ - బాసర



నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీపిక.. బాత్‌రూమ్‌లో చున్నీతో ఊరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, యూనివర్సిటీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా వట్లపల్లి మండలం గొర్రెకల్ గ్రామానికి చెందిన వడ్ల దీపిక.. యూనివర్సిటీలో జరుగుతున్న వార్షిక పరీక్షల్లో భాగంగా మంగళవారం ఫిజిక్స్ పరీక్ష రాసిన అనంతరం తోటి విద్యార్థులతో మానసికంగా బాలేదని చెప్పి బాత్‌రూమ్‌కు వెళుతున్నట్టు చెప్పి వెళ్లింది. బాత్‌రూమ్‌కు వెళ్లి ఎంతసేపైనా తిరిగి రాకపోయేసరికి అనుమానంతో భద్రతా సిబ్బంది బాత్‌రూమ్ డోర్లను పగలగొట్టి చూడగా.. బాత్‌రూమ్ ఎగ్జాస్ట్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని కనిపించింది. దాంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు విద్యార్థిని అప్పటికే మృతి చెందిందని ధృవీకరించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు. కాగా, వార్షిక పరీక్షలు రాసే సందర్భంగా విద్యార్థిని కాపీయింగ్‌కు పాల్పడుతూ యూనివర్సిటీ అధ్యాపకులకు పట్టుబడినట్టు సమాచారం. దీంతో అధ్యాపకులు ఆమెపై ఇతర విద్యార్థినుల ముందు ఆగ్రహం వ్యక్తం చేయడంతో విద్యార్థిని అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే విద్యార్థిని ఆత్మహత్యపై వైస్ ఛాన్స్‌లర్ వెంకటరమణ విచారణకు ఆదేశిస్తూ నలుగురు సభ్యులతో కమిటీని నియమించారు. కమిటీలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్, అసోసియేట్ డీన్, సైన్సెస్, చీఫ్ వార్డెన్, అసోసియేట్ డీన్, స్టూడెంట్ వెల్ఫేర్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ త్వరితగతిన విచారణ జరిపి నివేదికను అందజేయాలని ఆదేశించారు.

పొంగుతున్న డ్రయినేజీ పరిశీలన



నవతెలంగాణ -ఎల్బీనగర్

కృష్ణానగర్ కాలనీలో కొన్ని రోజులుగా డ్రైనేజీ పొంగి రోడ్డు మీదకు వస్తుండటంతో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం కాలనీలో యువ నాయకులు కొండల్ రెడ్డి పర్యటించి పరిశీలించారు. వెంటనే ఈ సమస్యను ఆయన మంత్రి సబితా ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తర్వాత మంత్రి ఆదేశాల మేరకు వాటర్ వర్క్స్ డీజీఎం సరిత దృష్టికి కూడా తీసుకెళ్లారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మంజూరు చేయించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి, గౌని శ్రీనివాస్ గౌడ్, కిల్లా మైసమ్మ దేవాలయ మెంబర్ రాగం సునీల్ యాదవ్, కడారి రాజు యాదవ్, ఫయాజ్, గుఫ్రాన్, కాలనీ అధ్యక్షులు రాజశేఖర్, కృష్ణా చారి, అనంతయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే బలాల



నవతెలంగాణ- సంతోష్‌నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో సీసీ రోడ్డు, డ్రయినేజీ, తాగునీటి సరఫరా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు, స్థానిక సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో మహిళలకు అధిక ప్రాధాన్యత



- ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఎంఆర్‌డీసీ చైర్మన్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. పలు రంగాల్లో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తున్న మహిళల స్వావలంబన, సాధికారత కోసం సీఎం కేసీఆర్ అవిరళ కృషి చేస్తున్నారని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్, న్యూట్రిషన్ కిట్‌లు, ఆరోగ్య మహిళ తదితర పథకాలతో పాటు త్వరలో 'గృహలక్ష్మి' పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షల ఆర్థిక సాయం, మహిళల రక్షణకు షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఏర్పాటు, మార్కెట్ కమిటీల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు ప్రకటించడం జరిగిందని వివరించారు.

గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతో విలేజ్ ఎంటర్‌ప్రైజెస్ కార్యక్రమంతో వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, గ్రామ సంఘం నిధుల ద్వారా రుణాలను ఇస్తూ జీవనోపాధిని కల్పిస్తున్నదని వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వ్యాపారులుగా, చిన్న తరహా పారిశ్రామిక వేత్తలుగా మారారని చెప్పారు. ఇలా మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయనంద్ గుప్తా, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్లు మారుతి దివాకర్, కృష్ణయ్య, హయత్‌నగర్ ఎంఆర్‌వో సంధ్యారాణి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, అధికారులు అశ్విని, సుస్మిత, కృష్ణ వేణి, సృజన నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, అంగన్‌వాడీ మహిళలు, స్వీపర్లు, పలు స్వచ్ఛంద సంస్థ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో 'చెత్త' దుర్వాసన



వ్యవసాయ మార్కెట్‌లో ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. అంతేకాదు.. వాటి వలన వచ్చే దుర్గంధం భరించలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం తమకు ఏం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం పరిధిలోని వ్యవసాయ మార్కెట్ లో నెలకొన్న చెత్త కుప్పల కంపు ఎవరికీ పట్టదా అంటూ వినియోగదారులు, కొనుగోలుదారులు, కాలనీవాసులు వాపోతున్నారు. తెలంగాణలో పేరు ప్రఖ్యాతి గాంచిన మార్కెట్ లో కుళ్ళిపోయిన ఉల్లిపాయలు దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. ఒకపక్క ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్, హెూం మంత్రి మహమ్మద్ అలీ ఆదేశం మేరకు మార్కెట్లో నిత్యం పరిశుభ్రత పరిరక్షణతో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆదేశించినప్పటికీ.. మార్కెట్ సెంటర్ గల్లి గల్లీలోలో ఎక్కడి చెత్త అక్కడే ఉండి దుర్వాసన వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షెల్టర్ ముందు సమీపంలోని పరిసర కాలనీలవాసులు తమ షాపు లో సమకూరిన చెత్త చెదారంతోపాటు మిగిలిపోయిన ఆహార పదార్థాలను సైతం మార్కెట్ లో వేయడంతో మురిగిపోయి దుర్వాసన వెదజల్లుతోందని వ్యాపారస్తులు, కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా కుక్కలు, పందులు చేరి వాటిని చెల్లాచెదురు చేసి రోడ్డంతా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఈగలు, దోమల బెడద పెరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుగుండా ఎంతో మంది అధికారులు, ప్రజాప్రతినిధులు తిరుగుతున్నా ఇంత వరకూ ఈ కంపును పట్టించుకున్నవారే లేకపోయారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కంపుపై దృష్టిసారించి ఇక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెత్తను వేస్తున్న ప్రాంతంలో మురికి కందకాలు లేకుండా మట్టిని వేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

'పెండింగ్ దరఖాస్తుదారులందరికీ రుణాలు ఇవ్వాలి'



నవతెలంగాణ- చైతన్యపురి

బీసీ కార్పొరేషన్ పెండింగ్ దరఖాస్తుదారులందరికీ రుణాలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైతన్యపురిలోని బీసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో సగభాగం పై ఉన్న బీసీలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్ పేరుకే కానీ ఎనిమిదేండ్లుగా బీసీ కార్పొరేషన్, కుల ఫెడరేషన్లకు రుణాలు, పాలకవర్గాలు నియమించడం లేదని ఆరోపించారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ఎంతో మంది బీసీ బిడ్డలు ఉద్యమించి అమరులై, జైలు జీవనం సాగారని గుర్తు చేశారు.

బీసీ కార్పొరేషన్ కుల ఫెడరేషన్లకు 2015-16లో దరఖాస్తులు తీసుకొని 2023 వచ్చినా ఆ రుణాలు ఇవ్వరా అని ప్రశ్నించారు. తెలంగాణ రాక ముందుకు ప్రతి ఏడు బీసీ నిరుద్యోగయువతీ యువకులకు సబ్సిడీ రుణాలు ఇచ్చేవారు కానీ.. తెలంగాణ వచ్చిన తర్వాత ఎన్నికలు వచ్చినప్పుడే బీసీల రుణాలు అంటున్నారని చెప్పారు. సీఎం అసెంబ్లీలో ప్రకటించిన ఎంబీసీ వెయ్యి కోట్ల నిధులు కాగితాలకే పరిమితం అవుతున్నాయే తప్ప.. ప్రజలకు ఖర్చు పెట్టింది లేదని మండిపడ్డారు. ఉప ఎన్నికల అప్పుడు 'బీసీ బంధు' పెడతా అని ప్రకటించిన సీఎం కనీసం ప్రతి ఏడు ఇవ్వాల్సిన బీసీ కులాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదని, బీసీలను నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బీసీ రుణాలను అందరికీ ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జక్కస్వామికి కాంగ్రెస్ గుర్తింపు కార్డు



నవతెలంగాణ-ఘట్కేసర్

చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు జక్క స్వామి ఆ పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డును అందుకున్నారు. చౌదరిగూడలోని బండ్లగూడ అనిల్గౌడ్ నివాసంలో ఆ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట ఆంజనేయులుగౌడ్ మంగళవారం ఆ గ్రామ సీనియర్ నాయకులు బండ్లగూడ అనిల్గౌడ్, పసులాది నర్సింగ ముదిరాజ్, పులికంటి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో జక్క స్వామికి కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జక్క స్వామి చురుకుగా పాల్గొని అత్యధిక సభ్యత్వాలు చేయించినందు వలన ఆయనకు మొదటి కార్డును అందజేసినట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమంలో తెలంగాణకు ఎదురులేదు

- మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

మహిళా సంక్షేమంలో తెలంగాణకు ఎదురులేదని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి, మహిళా సంక్షేమం కోసం ఆలోచించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ఆలోచనలు రాష్ట్రంలో పథకాలుగా మారి దేశానికే ఆదర్శంగా నిలిచాయని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు చిల్లర రాజకీయాలు చేయడం తప్ప..వేరే పని ఏమి లేదని, కాంగ్రెస్, బీజేపీలు అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు. సమైక్య పాలనలో ఏనాడైనా మహిళల సంక్షేమం గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు.

ఆకాశంలో మహిళలు సగం కాదు.. వారే ఆకాశం అని మేయర్ జక్క వెంకట్ రెడ్డి కొనియాడారు. సీఎం కేసీఆర్ సర్కార్ అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదుల అవ్వల వరకు కంటికి రెప్పలా కాపాడుతోందన్నారు. అమ్మ ఒడి వాహనమైనా, ఆరోగ్యలక్ష్మి పథకమైనా, భర్తను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు ఒక అన్నలా, ఒంటరి మహిళలకు తండ్రిలా, ఆడబిడ్డలకు మేనమామలా, అవ్వలకు పెద్దకొడుకులా, కొండంత అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌ను యావత్ మహిళా లోకం మనసారా ఆశీర్వదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

'సేవలందించడంలో కేఎంఆర్ ఆదర్శనీయం'



నవతెలంగాణ -సంతోష్ నగర్

సమాజ సేవలో కేఎంఆర్ సేవా కేంద్రం ఆదర్శంగా నిలుస్తున్నదని (కొత్త మనోహర్ రెడ్డి) ట్రస్ట్ చైర్మన్ కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. చంపాపేట్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ పరిధిలో తన గృహం లోని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేఎం ఆర్ సేవా కేంద్రం మహేశ్వరం నియోజకవర్గం కల్వకోల్ గ్రామానికి చెందిన కొండని స్వరూప కృష్ణయ్య దంపతుల కుమార్తె సమత వివాహానికి చేయూత నిచ్చినట్లు తెలిపారు. ఆమె వివాహానికి పట్టు వస్త్రాలు, రూ.10వేల సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. అనంతరం పేద మహిళలకు కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్లు, వృద్ధులకు ఉచిత బియ్యం అందజేశారు. ఐదేండ్లుగా నిరంతరా యంగా సేవలందించడం గొప్ప విషయమన్నారు. వారి సేవలు మరింత విస్తరించాలన్నారు. సమాజంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు పేదలకు సాయం అందిస్తే వారి జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్ద పీట

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ- తుర్కయాంజల్

తెలంగాణలో సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేశారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజల్ మున్సిపాలిటీ మన్నెగూడలోని జేఎంఆర్ గార్డెన్స్ లో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటా చారి అధ్యక్షతన నిర్వహించిన మహిళా సంక్షేమ ఉత్సవానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అనేక పథకాలను మహిళా సంక్షేమం కోసం అమలు చేయడం ద్వారా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. అనంతరం 22,29,00,000 రూపాయల విలువ గల బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాలకు, కేసీఆర్ కిట్లు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, ఇబ్రహీంపట్నం సీడీపీఓ శాంతిశ్రీ, ఎంపీడీవో శ్రీనివాస్, డీఆర్డీవో జంగారెడ్డి, ఎమ్మార్వోలు అనిత రెడ్డి, సూచరిత, చైర్ పర్సన్ లు స్రవంతి, చెవుల స్వప్న, ఎంపీపీలు కృపేష్, నర్మద, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, జడ్పీటీసీ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల ఆర్థిక సంక్షోభం.. ఆర్టీసీ సంస్థ సంక్షేమం..



నవతెలంగాణ - వనస్థలిపురం

కొంత కాలంగా నగరానికి సుదూరంగా ఉన్న పలు కాలనీల ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం నగరం నుండి వివిధ ప్రధాన ప్రాంతాలకు సరాసరి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. కానీ రాను రాను వాటిని ఆర్టీసీ సంస్థ రద్దు చేస్తూ వస్తుంది. ముఖ్యంగా హయత్ నగర్ నుండి రెండు డిపోల నుంచి బస్సులు ఎల్బీనగర్ మీదుగా దిల్ సుఖ్ నగర్, కోఠీ, నాంపల్లి, లక్డీకాపూల్, పంజగుట్ట, అమీర్ పేట వరకు ఇంకా ఆ పైన గల ఇండస్ట్రీల వరకు సౌకర్యం ఉండేవి. ఈ హయత్ నగర్ డిపోలు రెండింటిలో గల ఒక డిపో పూర్తిగ ఆ పైన గల గ్రామాల ప్రజలకు కేటాయించారు. అత్యధిక సర్వీసులు 290 రూట్ లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జేబీఎస్ వరకు సర్వీస్ ఉంది. దీనివలన హయత్ నగర్ డిపోల వెనుక గల అనేకానేక కాలనీలకు ఒక్క సికింద్రాబాద్ కు తప్ప నగరంలో ఇతర ప్రాంతాలకు డైరెక్ట్ బస్సు సౌకర్యం పోయింది. ఆర్టీసీ యాజమాన్యం ఈ విషయంలో స్పందించాలి. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నేషనల్ హైవే కు గానీ వనస్థలిపురం గణేశ్ టెంపుల్ గానీ వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఆర్టీసీ సంస్థకి రెండు టికెట్ల అమ్మకం వలన డబ్బులు డబుల్ వస్తున్నాయి. శారద నగర్ నుంచి గణేశ్ టెంపుల్ కి టిక్కెట్ ధర రూ.20 అక్కడ నుంచి నగరంలోకి కనీసం రూ.40 చెల్లించి టికెట్టు కొనుగోలు చేస్తేనే వారి వారి గమ్యానికి చేరుకొగలుగుతున్నారు. అందుకే ఆర్టీసీ సంస్థ సంక్షేమంలో ఉంటే.. ప్రయాణీకులు మాత్రం ఆర్థిక సంక్షోభంలో పాడుతున్నారు. కాబట్టి ఆర్టీసీ యాజమాన్యం ఈ విషయంలో గతంలో లాగ డైరెక్ట్ బస్సు సౌకర్యం కలిగించే ప్రయత్నం చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

మహిళల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహిళా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పహాడి షరీఫ్‌లోని ప్రీమియర్ ప్యాలెస్ లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి, సన్మానించినట్లు తెలిపారు. ఇంకా మహిళా సంఘాలకు రుణాల చెక్కులు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడక ముందు పరిస్థితులు ఎట్లా ఉండెనో, ఇపుడు ఎట్లా ఉన్నాయో ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఆడబిడ్డ సంతోషంగా ఉంటేనే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందన్నారు. గర్భిణీ మహిళల్లో రక్త హీనత సమస్య తొలగించటానికి.. కేరళ రాష్ట్రానికి 11 మంది మహిళా ఐఏఎస్ అధికారులను పంపి, న్యూట్రిషన్ కిట్లు ఇవ్వాలని నిర్ణయించి మొదటగా 9 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన అనంతరం ఈ ఉత్సవాల్లో రాష్ట్రం మొత్తం అమలు చేస్తున్నారని, రేపు జరిగే వైద్య దినోత్సవం సందర్భంగా మన జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 12 వేల మంది ఐకేపీ గ్రూపుల మహిళలకు స్త్రీ నిధి ద్వారా రూ. లక్ష చొప్పున అందించినట్లు తెలిపారు. 48 లక్షల మంది పెన్షన్ దారులలో 28 లక్షలు మహిళలే ఉన్నారని పేర్కొన్నారు. సుమారుగా 13 లక్షల మందికి కేసీఆర్ కిట్‌లను, మహేశ్వరం నియోజకవర్గంలో రూ.540 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందజేసినట్లు వివరించారు. అనంతరం రాచకొండ కమిషనరేట్‌లో హెల్ప్ లైన్ 8712662662ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి, కలెక్టర్ హరీష్, అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్, జల్‌పల్లి చైర్మన్ అబ్దుల్ సాధి, వైస్ చైర్మన్ ఫర్హా నాజ్, కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, జడ్పీటీసీ జంగారెడ్డి, ఆర్డీవో సూరజ్ కుమార్, డీఆర్డీఏ పీడీ ప్రభాకర్ రావు, రంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మ రమణ, బాలాపూర్ మండల తహశీల్దార్ జనార్ధన్ రావు, మేనేజర్ సుదర్శన్, బీఆర్ఎస్ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫా, సీనియర్ నాయకులు యూసుఫ్ పటేల్, కౌన్సిలర్లు శంషోద్దీన్, యాహియా, లక్ష్మీనారాయణ, పమిద అఫ్జల్, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్, యూత్ అధ్యక్షులు అర్జున్, మాజీ ఆర్మీమెన్ మీడియా ఇంచార్జి వాసుబాబు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్, బాట సింగారం గ్రామంలో మంగళవారం వాసవీ సాయి శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

అర్ధరాత్రి వరకు విధులు నిర్వహిస్తున్న మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

- సర్టిఫికెట్ల కోసం భారీగా అందుతున్న దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్కూల్స్, కాలేజీలు ప్రారంభం కావడంతో విద్యార్థులు ఆధాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాల కోసం ఎమ్మార్వో కార్యాలయనికి ఒక పక్క భారీగా దరఖాస్తులు అందుతుండగా మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ బంధు కోసం సర్టిఫికేట్లు పొందేందుకు ఒకేసారి ప్రజలు ఎగబడడంతో అధిక మొత్తంలో అప్లికేషన్లు అందుతున్నాయి. అయితే సరిపడా సిబ్బంది లేకపోయినా ఉన్న సిబ్బందితో దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు మల్కాజిగిరి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉన్న సిబ్బందితో అర్ధరాత్రి వరకు పని చేయిస్తున్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఎన్ని దరఖాస్తులు అందినా ప్రజలకు ఇబ్బంది లేకుండా సకాలంలో సర్టిఫికేట్లు అందించేందుకు కృషి చేస్తామని మల్కాజిగిరి తహసీల్దార్ వెంకటేశ్వర్లు ప్రజలకు తెలిపారు.

'సమస్యలు తీర్చడంలో ఎమ్మెల్యేకు సాటి లేరు'






నవతెలంగాణ- వనస్థలిపురం

ప్రజల సమస్యలను తీర్చడంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సాటి ఎవరూ లేరని వనస్థలిపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 24న ఎమ్మెల్యే వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వెనుక రోడ్డుకు ఇరువైపులా సీజ్ చేసిన వాహనాల విషయంపై వనస్థలిపురం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పురుషోత్తం రెడ్డి, అప్పటి వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారని గుర్తుచేశారు. ఆ సందర్భంగా పక్కనే ఉన్న పలువురు కాలనీవాసులు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పినట్లు బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ తెలిపారు.

'పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి'

నవతెలంగాణ- బడంగ్ పేట్

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డితో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మాట్లాడారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్వరగా పనులను పూర్తిచేయాలని కోరారు. అనంతరం ఎస్ఎన్ డీపీ అధికారులతో మాట్లాడి పనులలో జాప్యం జరగ కుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, రామిడి సురకర్ణా రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సమాజంలో మహిళలు సగభాగం

- మంత్రి సబితా ఇంద్రా రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

సమాజంలో సగభాగం మహిళలు అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. స్త్రీ శక్తిని చాటే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారని మంత్రి పేర్కొన్నారు.

గర్భిణులు, బాలింతల సంక్షేమానికి కేసీఆర్ కిట్ పథకం కింద లబ్ధిదారులకు రూ. 12 వేలు అందిస్తూ, ఆడపిల్లలకు జన్మనిస్తే ప్రోత్సాహకంగా ఆ తల్లికి మరో రూ.వెయ్యి అదనంగా కలిపి రూ.13 వేలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 13,90,639 మందికి రూ.1261.67 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం కింద గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను రేపటి నుండి రంగా రెడ్డి జిల్లాలో కూడా అందించనున్నట్లు తెలిపారు. సంపూర్ణ పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో 35,700 అంగన్ వాడీల ద్వారా ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని.. దీని ద్వారా 1,73,85,797 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారని గుర్తుచేశారు. అమ్మ ఒడి పథకం ద్వారా 22,19,504 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.166.19 కోట్లను ఖర్చు చేసిందన్నారు. ఆసరా పెన్షన్ పథకం ద్వారా 1,52,050 మంది ఒంటరి మహిళలకు, రూ.1,430 కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు.

మహిళల సంపూర్ణ రక్షణ, సామాజిక భద్రత కోసం దేశంలోనే ప్రప్రథమంగా షీ టీంలు ఏర్పాటు చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కల్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకం ద్వారా రూ. 1,00,116లను ఆర్థిక సాయం అందిస్తుందని.. ఈ పథకం ద్వారా 13,03,818 మంది లబ్ధిదారులకు రూ.11,775 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందించటం జరిగిందన్నారు. అంగన్ వాడీ వర్కర్ల నెలవారి వేతనాలను రూ. 4,200 నుండి 225 శాతం పెంచి నెలకు రూ.13,650, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాలను రూ. 2,200 నుండి పెంచి నెలకు రూ. 7,800 లు, ఆశా వర్కర్ల వేతనాలు నెలకు రూ. 7,500 నుండి పెంచి నెలకు రూ. 9,750లు ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మొత్తం 1003 రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ కేటగిరీకి చెందిన 3,03,820 మంది బాలికలు ఉండగా.. ప్రతీ విద్యార్థి కోసం ప్రభుత్వం ఏడాదికి సగటున రూ.1,25,000 లు ఖర్చు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో 50 శాతం, మార్కెట్ కమిటీల్లో 33 శాతం రిజర్వేషన్లను మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ, గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.750 కోట్లకు పైగా వడ్డీలేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని, అభయహస్తం పథకం కింద రూ. 546 కోట్ల మహిళా సంఘాల మహిళా వికాసం పట్ల తన చిత్తశుద్ధిని రాష్ట్ర ప్రభుత్వం చాటుకుందన్నారు. అనంతరం రాచకొండ కమిషనరేట్ ఉమెన్స్ సేఫ్టీ అండ్ సైబర్ స్టాకింగ్ హెల్ప్ లైన్ నెంబర్ 8712662662 ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ అంజని కుమార్, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్ గుప్తా, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాచకొండ కమిషనర్ డీపీ చౌహాన్, సినీ నటులు ప్రియదర్శి, సినీ నటి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం



నవతెలంగాణ-నాచారం

తల్లిదండ్రులు జన్మని ప్రసాదిస్తే... ఆ జన్మకు ప్రాణభిక్ష పెట్టింది చందమామ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ లక్ష్మి అని టెకీ రాజశేఖర్ తెలిపారు. నాచారంకు చెందిన టెకీ రాజశేఖర్‌కు గుండెనొప్పి వస్తే రాఘవేంద్రనగర్‌లోని చందమామ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం వెళ్ళగా వెంటనే ఆయన పరిస్థితిని గమనించిన వైద్యుడు వంశీకృష్ణ హార్ట్ స్ట్రోక్ నియంత్రణకు అవసరమైన వైద్య సేవలను అందించి ప్రాణాలను కాపాడారు. క్షణాల్లో వైద్య సేవల్ని అందించి ఆగిపోయే గుండెకు ధైర్యం ఇచ్చి గుండెను పనిలో పెట్టాడు. ఈ సందర్భంగా టెకీ రాజశేఖర్ తన మిత్ర బృందంతో కలిసి వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ లక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, శ్రీనివాస్, కట్ట బుచ్చి గౌడ్, రాజు, రవి పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో కంటోన్మెంట్ మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- స్త్రీ,శిశుసంక్షేమ శాఖ సేవలు దేశానికే ఆదర్శం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ మారేడుపల్లిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మహిళలకు పెద్దపీట వేసినట్టు తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ దేశానికే ఆదర్శంగా సేవలు అందిస్తుందన్నారు. విప్లవాత్మకమైన పథకాలు ప్రశంసలు అందుకుంటున్నట్టు తెలిపారు. గర్భిణులు, బాలింతల్లో పౌష్టి కాహార లోపాన్ని అధిగమించడంతో పాటు మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గాయదన్నారు. బాధిత మహిళలకు సమీకృత సహాయం 24 గంటలు సహాయ సేవలు 365 రోజులు అందించడానికి సఖి కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు. సఖి ద్వారా సెక్యూరిటీ, భద్రతకు సేవలు ముందున్నాయన్నారు. అంగన్వాడీ సెంటర్లలో 25 రోజుల పాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్టు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో సునంద, స్థానిక కార్పొరేటర్ ఆకుల రూప, దీపిక, జీహెచ్ఎంసీ అధికారి ముకుంద రెడ్డి, స్పెషల్ నోడల్ ఆఫీసర్ రాజేందర్, సఖీ అనిత రెడ్డి, మెప్మా ప్రకాష్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి కార్యక్రమం విజయవంతం చేయండి

- జిల్లా ఉప పంచాయతీ అధికారి స్మిత



నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15వ తేదీన జరుగనున్న పల్లె ప్రగతి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఉప పంచాయతీ అధికారి స్మిత అన్నారు. మంగళవారం కీసర మండలంలోని గోధుమకుంట గ్రామాన్ని వారు మండల ఇన్‌చార్జి ఎంపీఓ నాగేశ్వరరావుతో కలిసి సందర్శించారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పనులు, ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి.సురేష్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు పుట్ట బాలరాజు గౌడ్, చీర శేఖర్ కురుమ, చీర రజితశ్రీ, సామల ప్రేమ్ నాథ్ రెడ్డి, తాండూరి సంధ్య, నాచారం పద్మ మంచాల స్వరూప, జంగం శివ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో నవ దంపతుల ఆత్మహత్య





నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

ఆర్థిక ఇబ్బందులతో నవదంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అహ్మద్‌గూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. మృతులు కేశ్వపూర్ గ్రామానికి చెందిన అంజి (25), వైష్ణవి (22) జమ్మిగడ్డ కాప్రా మండలంగా గుర్తించారు. కుటుంబ కలహాల వల్లే ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. మృతి చెందిన అంజి డ్రైవర్‌గా పనిచేసే వాడుగా స్థానికులు తెలిపారు. తాగుడుకు బానిసైన అంజి 10 రోజుల నుంచి పని మానేసి ఇంట్లోనే ఉంటున్నారనీ, అమ్మాయిని అనుమానిస్తూ రోజూ మద్యం సేవించే వాడనీ, వైష్ణవితో గొడవపడే వాడనీ, దీంతో మనస్థాపం చెందిన వైష్ణవి సోమవారం రాత్రి ఇంట్లోనే భర్త ముందు రూంలో పడుకున్నది చూసి ఆమె సూసైడ్ నోట్ రాసి, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందనీ, అది చూసిన భర్త తనకు తెలిసిన వారికి (స్థానికులకు) ఫోను చేయగా ఎవ్వరు కూడా స్పందించకపోవడంతో పోలీసులు వస్తున్నారని తెలిసిన వెంటనే అధైర్యపడ్డ ఆమె భర్త అంజి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టుగా స్థానికులు తెలిపారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్టు కీసర సీఐ రఘువీర్ రెడ్డి తెలిపారు.

దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారుల ఊసే లేదు



నవతెలంగాణ-నాచారం

అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ఉద్యమకారుల ఊసే లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అన్నారు. మంగళవారం నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆత్మ బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ అమరవీరుల త్యాగం స్మరించుకునే సమయం పాలకులకు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుడు అనే చెప్పుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ అమరవీరుల త్యాగాల పునాదులపై కోట్లు గడించి దొర పాలను కొనసాగిస్తున్న కేసీఆర్‌కు అమరవీరుల ఉసురు తాకుతుందన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప అమరవీరుల కుటుం బాలకు కన్నీటి దుఖమే మిగిలిందన్నారు. ఉద్యమకారుల ను విస్మరించిన కేసీఆర్ తన గోరి తానే తవ్వుకోవడం ఖాయమన్నారు. రాబోయే కాలంలో ప్రజలు గద్దె దించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సంజీవ, సతీష్, మోహన్, కనుకుంట్ల విజయ్ కుమార్, కరుణా సాగర్, బాలరాజు, లింగస్వామి, పాషా, సిద్ధులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్ డివిజన్ పద్మశాలి టౌన్ షిప్‌లో నమిలే లతా నరసింహ ఆహ్వానం మేరకు జమదాగ్ని శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, సురేందర్ నరసింహ, చారి, వెంకటేష్, సింగం రాజు, పాల్గొన్నారు.

సుపరిపాలన అందిస్తున్న సీఎం కేసీఆర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని బీజేఆర్ నగర్ 6వ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి ఆధ్వ ర్యంలో రూ.10లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. జవహర్ నగర్‌లోని ప్రతి డివిజన్‌లో రూ.కోటి పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో కార్పొరేషన్ అభివృద్ధి పనులతో పరుగులు పెడు తుందని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యురాలు పల్లపు ఉపేంద్ర, యూత్ అధ్యక్షు డు ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు జనలక్ష్మి, కళావతి, లక్ష్మి, జయమ్మ, సావిత్రి, వాణి, రవీందర్ గౌడ్, నర్సింహ, శ్రీహరి యాదవ్, శంకర్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహాయ సహకారాలతో చేప ప్రసాదం పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట్

ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలతోనే ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చేప ప్రసాదం పంపిణీ చేయగలిగామని బత్తిన హరినాథ్‌గౌడ్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం బత్తిన హరినాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్ పల్లి లోని మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 5 లక్షల మందికి చేప ప్రసాదం పంపిణీ చేసినట్టు మంత్రికి వివరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ వస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏర్పాట్లపై అధికారులతో పలు మార్లు సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించిన మంత్రి, తమకు అన్ని విధాలుగా సహకరించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బత్తిన అమర్నాథ్ గౌడ్, సంతోష్, శివ శంకర్, రోషన్ తదితరులు ఉన్నారు.

విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దే



నవతెలంగాణ-మేడ్చల్-కలెక్టరేట్

మహిళాల సంక్షేమానికి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా కమిషనర్ వాణి రెడ్డి, మహిళలతో కలిసి చైర్మన్ కేక్ కట్ చేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళాల సంక్షేమానికి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. కేసిఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు పారితోషికాల పెంపు, మహిళా భద్రతకు చర్యలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆశావర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, ఆర్పీలు, మున్సిపల్ మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వాణి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ చంద్రాశేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, ఎన్విరల్ మెంటల్ ఇంజినీర్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాంపల్లి గ్రామంలోని 2002-2003 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమతో చదువుకున్న ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. విద్యార్థులు 20 ఏండ్ల ఆత్మీయ సమ్మేళనంను గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసి చిన్ననాటి గుర్తులు, జ్ఞాపకాలు, మధురమైన అనుబంధాలు గుర్తు చేసుకున్నారు. ఈ సమ్మేళనంలో ఈ బ్యాచ్‌లో మరణించిన స్నేహితుల కుటుంబాలకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు.

రూ.10వేల ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ నవోదయ నగర్‌కు చెందిన గంధం సత్యనారాయణ - స్వర్ణలత కుమార్తె సంగీత వివాహానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి అందజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవ, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, సత్యనారాయణ, శ్రీను, మనీష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి రండి

నవతెలంగాణ-బేగంపేట్

ఆలయాల అభివృద్ధిలో దేవదాయ శాఖ కీలకంగా ఉందని బల్కంపేట ఈవో అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నివాసంలో వారి దంపతులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు.

మహిళా భవన్ నిర్మించండి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి కాప్రా డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గరికబావి సురేఖ ఆధ్వర్యంలో మహిళల కోసం మహిళా భవన్ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సరిత, సుభద్ర, యాదమ్మ, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

'జబర్దస్త్ కమెడియన్ పంచ్ ప్రసాద్‌కు చేయూత'

రూ. లక్ష సాయం చేసిన కోవిద సహృదయ ఫౌండేషన్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జబర్దస్త్ కమెడియన్ పంచ్ ప్రసాద్‌కు 'కోవిద సహృదయ' ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ వ్యవస్థాప కురాలు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి రూ.1లక్ష సాయాన్ని పంచ్ ప్రసాద్, అతని భార్యకు అందజేసినట్లు మంగళ వారం ఆమె తెలిపారు. కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పంచ్ ప్రసాద్‌కు ఆర్థిక ఇబ్బందులు సైతం చుట్టు ముట్టాయి. వైద్యానికి సహాయ, సహకారాలు లేకపోవడంతో సాయం కోసం అభ్యర్థించారు. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం పంచ్ ప్రసాద్‌కు అండగా నిలుస్తూ వైద్య ఖర్చులను సీఎంఆర్ఎఫ్ ద్వారా అందజేసినట్లు, అయితే అతని కుటుంబ పోషణ, మందుల ఖర్చులు తదితర వాటికి తాను ఉన్నానంటూ అనూహ్యారెడ్డి ముందుకొచ్చారు. యాంకర్ రోషన్‌తో కలసి అనూహ్యారెడ్డి పంచ్ ప్రసాద్‌కు తన స్వగృహంలో చెక్కును అందజేశారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

-డిప్యూటీ కమిషనర్ డీడీ నాయక్

-గోషామహల్‌లో ఘనంగా తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గోషామహల్ జిహెచ్ఎంసి సర్కిల్ -14 యూసీడీ ఆధ్వర్యంలో మంగళవారం చుడి బజారులోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ డిప్యూటీ కమిషనర్ డి డి నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుసీడీపీ ఓ విద్యాసాగర్.సీఓలు రాంబాబు. మహిళా నాయకురాలు రాధిక. ఆర్పీలు. మహిళలు. జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఇంటా బయటా స్త్రీల పాత్ర కీలకం

- జలమండలి ఎండీ దానకిషోర్
- జలమండలిలో మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒక దేశ నాగరికత ఆ దేశ మహిళలకు ఇచ్చే గౌరవాన్ని బట్టి తెలుస్తుందని ఎండీ దానకిశోర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా జలమండలిలో మహిళా సంక్షేమ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎండీ మాట్లాడుతూ ఇంటా బయటా స్త్రీల పాత్ర ఎంతో కీలకమ న్నారు. ఇటు కుటుంబాన్ని, అటు ఉద్యోగాన్ని సమ న్వయం చేసుకుంటూ ముందుకెళ్లటం వారికే సాధ్యమని కొనియాడారు. మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ల లోనే మహిళలకు ఓటు హక్కు కల్పించార‹ గుర్తు చేశారు. చాలా ఇబ్బందుల మధ్య మహిళలు ప‹ చేస్తార‹ వారందర్నీ గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు. మన ఇంట్లో స్త్రీలకు ఎలాంటి గౌరవమి స్తామో కార్యాలయాల్లో ఉద్యోగ సహచరిణిలకు సైతం అలా గే ఇవ్వాలని సూచించారు. జలమండలి పరిధిలో వివిధ హెూ దాల్లో దాదాపు 600 మంది మహిళా ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరిలో దాదాపు 50 మందిని ఎంపిక చేసి ఈ మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా వారిని శాలు వాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర మం లో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్‌బాబు, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, సీజీఎం లు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, దశరథ్ రెడ్డి, వినోద్ భార్గవ, విజయరావు, టి.వి.శ్రీధర్, ప్రభు, పద్మజ, సుజాత, నాగేంద్ర కుమార్, ఆనంద్ నాయక్, సుదర్శన్, అమరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసి యేషన్, తెలంగాణ అధ్యకుడు రాంబాబు యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్లు రాజిరెడ్డి, జహంగీర్, జనరల్ సెక్రటరీ జయ రాజ్, జీఎంలు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళ వారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలులో భాగంగా మహిళల సంక్షేమం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై మాట్లాడుతూ మహి ళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం పాటు పడుతుందని, తెలంగాణ పోలీసు వ్యవస్థ, మహిళ భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. మాతా శిశు సంక్షేమానికి విప్లవా త్మక పథకాలు తీసుకువచ్చారన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాలను బలోపేతం కోసం ప్రభుత్వం తోడ్పాటు నందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుగోపాలు, ఎమ్మార్వో సిహెచ్ లలిత, ఏఎంహెచ్వో డాక్టర్ జ్యోతిబాయ్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్, వివిధ శాఖల అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

ధ్యానం, యోగా కూడా అవసరం..



నవతెలంగాణ-ఓయూ

మన దైనందిన జీవితంలో యోగా, ధ్యానం ఇతర మంచి అల వాట్లను అలవాటు చేసుకుంటే, ప్రతి ఒక్కరూ శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని స్వామి సూర్యపాదజీ అన్నారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ బీజేపీ ఆధ్వర్యంలో రామంతపూర్ శుభం గార్డెన్‌లో జీహెచ్ఎంసీ ఫ్లోర్ సెక్రటరీ కక్కిరేణి చేతన హరీష్, ఆర్ట్‌ఆఫ్ లివింగ్ వ్యవ వ్యవస్థాపకుడు రవిశంకర్‌జీ ,ఆశీస్సులతో స్వామి సూర్యపాదజీలు మహసత్సంగం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి సూర్య పాదజీ మాట్లాడుతూ. యువత ఇతర వ్యక్తులందరికీ చక్కటి ఉపదేశాలను అందిం చారు. మంచి అలవాట్లను అలవాటు చేసుకుంటే, ప్రతి ఒక్కరూ శారీరకం గా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. దీని ఫలితంగా హింస లేకుండా శాంతి యుత ,ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది, తద్వారా మన నగరం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

పార్ట్ టైం టీచర్ల సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలోని అన్ని విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్ల సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్‌కి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు వివిధ కళాశా లలా ఎదుట గేట్ ప్రొటెస్ట్ చేసి తదుపరి అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాన్ని అరజేశారు. సమాన పనికి సమాన వేతనం నిబంధన స్ఫూర్తితో తమ సర్వీస్ లను రెగ్యులరైజ్ చేసి సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్నత విద్యను మెరుగు పరచాల్సిం దిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఓయు పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లి వినతి పత్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అందించారు.ఈ కార్యక్రమంలో పార్ట్ టైం టీచర్స్ డాక్టర్ యుగేందర్, డాక్టర్ కె రామస్వామి, డాక్టర్ విష్ణు భూపతి,డాక్టర్ ఎస్ మధుసూదన్, డాక్టర్ ఎన్ సుందర్, డాక్టర్ పల్లవి, డాక్టర్ నాగమణి,డాక్టర్ సుమేధ, డాక్టర్ ఏడుకొండలు,డాక్టర్ కరుణాకర్ డాక్టర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రభుత్వం అన్ని రంగాల్లో

ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోంది



- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్ మెట్

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తూ మహిళా సంక్షేమంలో యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గాంధీ నగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ఎస్ఆర్‌టి కమ్యూనిటీ హాల్ తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ విప్లవాత్మక పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని కొనియా డారు. ప్రభుత్వం అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడుతుందన్నారు. భర్తను కోల్పోయిన అక్కాచెల్లెలకు అన్నలా.. ఒంటరి మహిళలకు తండ్రిలా.. ఆడ బిడ్డలకు మేనమామలా.. అవ్వలకు పెద్ద కొడుకులా.. కొండంత అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మనసారా ఆశీర్వదించాలన్నారు. మహిళా సాధికారతలో తెలంగాణకు తిరుగు లేదన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ అధ్య క్షులు రాకేష్ కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, జిహెచ్ఎంసి ఏ ఎం ఓ హెచ్ మైత్రి, నోడల్ ఆఫీసర్, పవన్ కుమార్, డిపిఓ సుధాకర్ రావు, ముషీరాబాద్ మండల్ డిప్యూటీ తహసీల్దార్ చందన, డాక్టర్ మానస, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ మచ్చకుర్తి ప్రభాకర్,సూపర్ వైజార్‌లు కవిత, జ్యోతి, అంగన్వాడీ టీచర్‌లు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ఊరేగింపు వైభవంగా నిర్వహిస్తాం



నవతెలంగాణ-అడిక్ మెట్

హనుమాన్ దేవాలయంలో నూతనంగా నిర్మించిన రథంపై స్వామివారి ఉత్సవాలలో విగ్రహాల ఊరేగింపు వైభవంగా నిర్వహిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. కవాడిగూడ డివిజన్ హనుమాన్ దేవాలయంలో దేవాలయ రథం శిలాఫలకాన్ని దేవాలయ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆవి ష్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే దోమలగూడహనుమాన్ దేవాలయం ప్రత్యేక వైభవాన్ని సంతరించుకుందని, అనునిత్యం వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. యువ నాయకులు ముఠా జై సింహ, దేవాలయం ఈవో దేవనాదం, దేవాలయం చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, స్థానిక డివిజన్ కార్యదర్శి సాయి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట



- విజయ డెయిరీలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు
- తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా వైద్య శిబిరం
- డెయిరీ చైర్మెన్ సోమ భరత్ కుమార్, ఉన్నతాధికారులు

నవతెలంగాణ-ఓయూ

లాలాపేట్ విజయ డెయిరీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళ సంక్షేమ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డెయిరీ చైర్మెన్ సోమ భరత్ కుమార్ హాజరై వేడుకను ప్రారంభించి మాట్లాడుతూ విజయ డైయిరీలో 40 శాతం మంది మహిళ ఉద్యోగా లుగా పని చేయడం సంతోషంగా ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి ప్రతి ఒక్క వర్గాన్ని ఆదుకున్నారన్నారు. వృద్ధులకు మహిళలకు వికలాంగులకు సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా నిలిచారని కొనియాడారు. విస్తరించిన మహానగరంలో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా షీ టీమ్స్ ఏర్పాటు చేసి వారికి రక్షణగా భరోసాగా రాష్ట్రం నిలిచిందని తెలి పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తున్న వారికి అండగా పది లక్షల బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని, కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలతో ప్రతి ఒక్క ఉపయోగపడే పథ కాలను ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. కేసీఆర్ నేతృత్వంలో విజయ డైయిరీ దినదిన అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తులను పెంచేందుకు రైతులను ప్రోత్సహించేందుకు ముద్ర లోన్స్ అందించాడం జరుగుతుందన్నారు.

మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- ఎడ్ల సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని మాడపాటి హనుమంతరావు స్కూల్లో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రెడ్డి సీనియర్ నాయకులు గరిగంటి రమేష్ మాజీ కార్పొరేటర్ పులిజగన్ నాగేష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమంలో దేశంలో తెలంగాణ దరిదాపుల్లోకి కూడా మరే రాష్ట్రం రానంత రీతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను రూపొందించి, దిగ్విజయంగా అమలు చేసిందని వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు అందిస్తూ వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ విజితా రెడ్డి, బివి రమణ, జీవన్‌గౌడ్, కోట్ల రాము, ప్రకాష్‌రెడ్డి, జనార్దన్, జెడి రాహుల్, దిలీప్ కుమార్, పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట డివిజన్ పరిధిలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయకుమార్ గౌడ్‌తో కలిసి డివిజన్‌లోని ప్రేమ్‌నగర్,పటేల్ నగర్,నరేంద్ర నగర్,న్యూ పటేల్‌నగర్‌లో మార్నింగ్ వాక్ సందర్భంగా ఆకస్మిక పర్యటన నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని డ్రయినేజీ సమస్య, లోవాటర్ ప్రెషర్, నూతన విద్యుత్ పోల్స్,విద్యుత్ వైర్ల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న డ్రయినేజ్‌లైన్లు, సిసి రోడ్ నిర్మాణాల పురోగతిని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనే యులు, రామారావు యాదవ్, మహేష్ ముదిరాజ్, ఆకుల మల్లేష్,సింగ జోగి శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, ఎస్ఎఫ్ఏ సిబ్బంది పాషా, శ్రీనివాస్, పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ కులాల 'లా' గ్రాడ్యుయేట్లకుశిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా పరిధిలో షెడ్యూల్డ్ కులాల 'లా' గ్రాడ్యుయే ట్లకు 2023-24 సంవత్సరానికి గాను 'అడ్మిని స్ట్రేటిస్ ఆఫ్ జస్టిస్' లో శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా షె డ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకంలో ఎంపికైన ఎనిమిది(8) షెడ్యూల్డ్ కులాల గ్రాడ్యుయేట్లకు మూడేండ్ల పాటు వేతనం చెల్లించనున్నామని తెలిపారు. జిల్లాలో ఆసక్తి గల షెడ్యూల్డ్ లా గ్రాడ్యుయేట్లు తెలంగాణ ఈపాస్.సీజీజీ.గౌ.ఇన్‌లో ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకో వాలని పేర్కొన్నారు. లా గ్రాడ్యుయేట్ ధ్రువపత్రం, బార్ కౌన్సిల్ ఎన్‌రోల్‌మెంట్, కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, ఎస్సెస్సీ సర్టిఫికెట్లను జతపరచాలని సూచిం చారు. దరఖాస్తుదారు సీనియర్ అడ్వకేట్ వద్ద శిక్షణలో ఉండాలని వివరించారు.

యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



- అధ్యక్షురాలు వరలక్ష్మి డిమాండ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయ పార్ట్ టైం అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలనే సంఘం పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని మహిళా విశ్వవిద్యాలయ పార్ట్ టైం అధ్యాపకులు మహా ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన తొలి మహిళా విశ్వవిద్యాల యంలో రెగ్యులర్ అధ్యాపకులు కేవలం 28 మందితో కొన సాగుతున్న ఈ విశ్వవిద్యాలయంలో 100కు పైగా పార్ట్‌టైం అధ్యాపకులే. అన్ని విద్యా అర్హతలు,పిహెచ్‌డీ,సెట్ కలిగి, ఫుల్ వర్క్‌లోడ్ కలిగిన ప్రతి పార్ట్ టైం అధ్యాపకులను తక్షణం రెగ్యులరైజ్ చేయాలని భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి డా.ఎల్చల దత్తాత్రేయ మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాపకులను తక్షణం క్రమబద్ధీక రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షురాలు డా. వరలక్ష్మి, ప్రధాన కార్య దర్శి డా.ఎల్చల దత్తాత్రేయ, ఉపాధ్యక్షులు డా.కవిత, డా.మాధవి,రాజగోపాల్ శంకర్,మోహన్, దివ్య,సోనియా రాజు, గౌశయా బేగం పెద్ద సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనల పాటించని పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అంబర్‌పేట బీసీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టించారని, రాష్ట్రంలో కార్పొరేట్ ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధి కారులు ఏం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నార న్నారు. అదే విధంగా ఇష్టానుసారంగా పాఠశాల ఆవరణ లోనే పుస్తకాలు, యూనిఫామ్స్ అధికంగా డబ్బులు వసూలు చేసి అమ్ము తున్నారన్నారు. అదేవిధం గా స్కూల్ ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 50 శాతం ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని గుర్తి ంపు లేనటువంటి పాఠశాలల పైన, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అ న్నా రు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకోలేని విధంగా తయారయ్యాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొచ్చి ప్రైవేటు కార్పొరేట్ కళాశాలపైన ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని బీసీ విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేశారు.

బాలికపై లైంగికదాడికి యత్నం..

నవతెలంగాణ- అడిక్‌మెట్

మైనర్ బాలికపై యాచకుడు లైంగికదాడికి యత్నించిన ఘటన నల్ల కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బస్‌స్టాప్‌లో పది సంవత్సరాల బా లిక తన తల్లితో పాటు బిక్షటన చేస్తూ జీవితం సాగిస్తున్నది. బాలిక తల్లి ఉద యం నిద్రమత్తులో ఉన్న సమ యంలో స్థానికంగా బిక్షటన చేసే 30 సంవత్సరాల యువకుడు టిఫిన్ కోసం రోడ్డు మీదకు వచ్చిన బాలిక ను వెంబడించి అపహరించి ఫీవర్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్ నెంబర్ 4లోని గల్లీలో ఉన్న రెండు కార్‌ల మధ్య పాపపై లైంగికదాడికి ప్రయత్నించగా పాప అరవడంతో అరు పులు విని స్థానికులు నిందితుని పట్టుకో వాలని ప్రయత్నించగా అక్కడి నుంచి పారిపోయాడు. ఘటన స్థలానికి నల్లకుంట పోలీసులు కేసు నమోదు చేసి బాలికను వైద్య పరీక్షలు చేయించారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు

కనీస వేతనాలు ఇచ్చేదాకా పోరాడుతాం

- జీవో నెంబర్ 60 అమలు చేయాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా డిమాండ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్‌లో గత అనేక సంవ త్సరాలుగా పనిచేస్తున్న అకౌంటెంట్లను, అధికారులు కార్మికుల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ విమర్శించారు. నేడు కమిషనర్ కార్యాలయం ముందు నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న పీఎచ్.సి.డీ.ఈ.ఓ, యూ.పీ.హెచ్.సి. సి.ఓ./ పీ.హెచ్.ఎం.లు అకౌంటెంట్స్, బ్లాక్ లెవెల్ అకౌంటెంట్, అర్.కే.ఎస్.కే కౌన్సిలర్స్, ఎస్.సి.డీ.కౌన్సిలర్స్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని 60 జీ.ఓ. ప్రకారం రూ.22, 750/- ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భగా ఎం.నర్సింహా మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణవైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట వన్ డే స్ట్రైక్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. ప్రభుత్వం వెంటనే నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతోపాటు డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో పారామెడికల్ నాన్ పారామెడికల్ అని విభజించి పారామెడికల్ సిబ్బందికి మాత్రం జీతాలు పెంచుతూ నాన్ పారామెడికల్ సిబ్బందికి జీతాలు పెంచకుండా కనీస వేతనాలను సైతం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఈ సమస్యలపై తగు చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయనితో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు వివరించారు. సమన పనికి సమన వేతనం అమలు చేయాలనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, రవి కుమార్, స్వప్న, సందీప్ , సునీల్ , జీవన్, శ్రీమణి, కావ్య , లావణ్య , వరలక్ష్మి , పుష్ప ఓ.సందీప్ కుమార్ లోకేష్ , నర్సిములు , పావని , మురళి కృష్ణ , సిద్దు కుమార్ , ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లపై

రాజ్యాంగ సవరణ చేయాలి

- క్రిమిలేయర్‌ను రద్దు చేయకపోతే త్వరలో పార్లమెంట్ ముట్టడి
- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

బీసీ ఉద్యోగులగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి పార్లమెంట్ సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవరికి విధించని ఒక బీసీ కులాలపైనే రిజర్వేషన్లు పొందుతున్న వారికి మాత్రమే క్రిమిలేయర్‌ను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరో పణచేశారు.క్రిమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలైలో చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మం గళవారం కాచిగూడలోని అభినందన్ గ్రాండ్ హెూటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కే.శ్రీనివాస్ సం యుక్త ఆధ్వర్యంలో బీసీ సంఘాల కోర్ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరై ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ఉద్యోగ రాజకీయరంగాలలో బడ్జెట్ కేటాయింపులో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. కులాలను తొక్కి పెడుతున్నారని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా బీసీల కూడా ఆత్మగౌరవ ప్రత్యేక చట్టాలు తేవాలని ప్రైవేట్ రంగాలలో కూడా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టు హైకో ర్టు జడ్జీలను నియామకాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. త్వంలోనే అన్ని రాజకీయ పార్టీని స్పందించి దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం మెడల్ వంచుతా మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నీలం వెంకటేష్, వరప్రసాద్ యాదవ్, అంజి, సుధాకర్, భూపేష్ సాగర్, నందగోపాలు, రాజ్ కుమార్, వేముల రామ కృష్ణ,రాందేవ్, నిఖిల్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు అవసరం



కార్పొరేటర్ విజయరెడ్డి

నవతెలంగాణ- బంజారాహిల్స్

మెరుగైన సౌకర్యాలు అవ సరమని కార్పొరేటర్ విజయరెడ్డి అన్నారు. మంగళవారం జోనల్ కమిషనర్ కార్యాలయం ఖైరతా బాద్ సర్కిల్ కార్పొరేటర్లతో జోనల్ కమిషనర్, శ్రీనివాస్ సమావేశ మయ్యారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ నగర్ కమ్యూనిటీ హాల్లో వార్డు కార్యాలయాలన్ని స్థానికుల అభీష్టం మేరకు ఏర్పాటును వ్యతిరేకిస్తు న్నామని స్థానిక కార్పొరేటర్ జరిగిన సమావేశంలో ఆమె డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు. ఒక నెల సమయం తరువాత దానిని ఇక్కడ నుంచి వేరే ప్రాంతానికి మార్చుకోవాలన్నారు. ప్రతి వార్డు కార్యాలయంలో కనీసం వర్షపు నీటిని ఎత్తిపోయడానికి రెండు పంపులను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి వార్డులో చెట్ల కొమ్మలను నరకడానికి కటింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్డులో లక్ష రూపాయల ఖర్చు వరకు ఏవైనా సామాన్లు అవసరమైనప్పుడు తీసుకోవడానికి ప్రతి వార్డుకు కేటాయించాలన్నారు. ప్రతి వార్డులో బీటీ ప్యాచ్‌లు వేయటం గురించి వార్డుకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

'చదువుకోవడానికి అంతర్జాతీయంగా మెరుగైన అవకాశాలు'

ప్రొఫెసర్ అతుల్ కోస్లా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అసాధారణమైన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అంతర్జాతీయంగా చదువుకోవడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ప్రొఫెసర్ అతుల్ కోస్లా మంగళవారం ఒక ప్రకటనలో విద్యార్థు లకు సూచించారు.మెల్ బోర్న్ వర్సిటీతో జతకట్టిన శూలిని వర్సిటీ అద్భుతమ్కైన డ్యూయల్ డిగ్రీ భాగస్వామ్యంలో భారతదేశంలోని అగ్రశ్రేణి ప్రయివేటు విశ్వవిద్యాలయం అయిన శూలినీ విశ్వవిద్యాలయం, భారతీయ విద్యార్థులకు అంతర్జాతీయ విద్య కోసం అసమానమైన అవకాశాలను అందిస్తూ, ప్రతి ష్టాత్మకమైన మెల్‌బోర్న్ విశ్వ విద్యాలయంతో జతకట్టిందని, ఈ అభివృద్ధి ప్రయివేటు భారతీ య విశ్వ విద్యాలయంతో మెల్ బోర్న్ విశ్వ విద్యాలయం మొదటి ద్వంద్వ స్థాయి సహ కారాన్ని సూచిస్తుందని, శూలిని విశ్వవిద్యాలయం అసాధారణమ్కైన ఆధారాలు, కీర్తిని హైలెట్ చేస్తుందన్నారు. మెల్‌బోర్న్ విశ్వ విద్యా లయంలో ఈ సహకారం శూలినీ విశ్వ విద్యాలయం ప్రపంచ స్థాయిని నొక్కి చెబుతుందని, ప్రపంచ స్థాయి సంస్థ ఇంకా ఇది తమ విద్యార్థులకు మరిన్ని అవకాశాలను తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా మహిళా సంక్షేమం దినోత్సవంలో భాగంగా అంబర్‌పేట నియోజక వర్గా నికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్‌శిరీషయాదవ్, టి.పల్లవి, ఉమాదేవి, ధనలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

కుటుంబ కలహాలతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-బాలానగర్

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాలానగర్ సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ రాజు కాలనీలో నివాసముంటున్న అనీష్ కుమార్(44) భార్య ఇద్దరూ ఇంట్లో గత కొన్నేండ్లుగా తగాదాలు పడేవారు. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం గొడవపడిన భార్య పిల్లలతో వేరే ఇంట్లో నివాసముంటుంది. దీంతో మనస్తాపానికి గురైన అనీష్ కుమార్ సోమవారం ఉదయం ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు బాలానగర్ ఎస్సై మన్యం సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయం

- కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ



నవతెలంగాణ-దుండిగల్

ప్రజల మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు మంగళవారం శంభీపూర్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన క్రిష్ణ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

- నగర వాసులకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం విశేష కృషి
- అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్‌లలో టిమ్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి రోజుల్లో వైద్య చికిత్స అంటేనే తలకు మించిన భారంగా మారింది. ఇక పేదలు, మధ్యతరగతి వారి పరిస్థితి చెప్పనక్కర్లేదు. దీర్ఘకాలి వ్యాధులు, వివిధ రోగాలతో బాధపడుతున్న వారు, చికిత్స నిమిత్తం కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లకు తప్పడం లేదు. నగరం తోపాటు వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు సైతం నగరంలోని కార్పొరేట్ ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నారు. ఎంత కష్టమైనా సరే బాధితులు కార్పొరేట్ సంస్థలు చికిత్స కోసం వేసే బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో పేదలకు, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారికి సైతం కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య చికిత్సను అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో మూడు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు శంకు స్థాపన చేశారు. అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్‌లలో ఏర్పాటు కానున్న మూడు కొత్త ఆస్పత్రులకు తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) అని పేరు పెట్టారు. రూ.2,679. కోట్ల వ్యయంతో ఈ మూడు ఆస్పత్రుల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీకారం చుట్టారు.

టీఐఎంఎస్ ఏర్పాటు

గచ్చిబౌలిలో బాలయోగి అథ్లెటిక్ స్టేడియంకు ఆనుకుని ఉన్న 15-అంతస్తుల స్పోర్ట్స్ హాస్టల్ భవనాన్ని కోవిడ్-19 మొదటి వేవ్ సమయంలో ప్రభుత్వం 'టీఐఎంఎస్' ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. స్పెషాలిటీ, సూపర్-స్పెషాలిటీ సేవలను అందించడా నికి ఒక్కొక్క ఆస్పత్రిలో 1,000 పడకలు చొప్పున ఏర్పాటు చేయనున్నారు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తరహాలో 'టీఐఎంఎస్'లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు, నర్సింగ్, పారా మెడికల్ కోర్సులలో వైద్య విద్యను అందించనున్నారు.

రోగి బంధువులకు సైతం నైట్ షెల్టర్

నగరంలో పలు ప్రధాన ఆస్పత్రుల్లో రోగి బంధువులకు వసతి కోసం రూ.10.68 కోట్ల వ్యయంతో సుమారు 900 మందికి కనీస వసతుల కోసం 7 ఆస్పత్రులలో నైట్ షెల్టర్లు భవనాలు అందుబాటులోకి తీసుకొచ్చారు.

పైసా ఖర్చులేకుండానే బస్తీ దవాఖానల్లో పరీక్షలు

నగరంలో నివసించే పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య పరీక్షలకు పైసా ఖర్చు లేకుండా ఉచిత సేవలను అందిస్తు న్నారు. నగరంలో వార్డుకు 2 చొప్పున బస్తి దవాఖానలను ఏర్పాటు లక్ష్యం పెట్టుకున్న ప్రభుత్వం ఇప్పటి వరకు 286 బస్తీ దవాఖా నలను ఏర్పాటు చేశారు. మరో 8 బస్తీ దవాఖానలు వివిధ ప్రగతి దశలో కలవు. ఇప్పటి వరకు ఈ బస్తీ దవాఖానల ద్వారా ఫిబ్రవరి 2023 వరకు 1 కోటి70 లక్షల 44 వేల 671 మందికి వైద్య పరీక్షలు చేశారు.

కే.సీ.ఆర్. న్యూట్రిషన్‌కిట్లు

రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలు సందర్భంగా బుధవారం తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గర్భిణుల కోసం న్యూట్రిషన్‌కిట్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. గర్భిణులలో బలహీనతను అరికట్టడానికి, పోషకాహారాన్ని మెరుగు పర్చడం కోసం కే.సీ.ఆర్ న్యూట్రిషన్ కిట్స్‌ను పంపిణీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మొత్తం 75 సెంటర్ల ద్వారా 4400 మంది గర్భిణులకు ఈ కిట్లను పంపిణీ చేయనున్నారు. నగర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెండో, మూడ చెక్‌అప్ చేసుకున్న గర్భిణులకు ఉచితంగా కిట్‌లను పంపిణీ చేస్తారు. పోషకాహారంను మెరుగు పరిచేందుకు హర్లిక్స్, ఐరన్ సిరప్, ఖర్జూర, నెయ్యి, పల్లి చిక్కి, ఒక కప్పు, బాస్కెట్ కూడా పంపిణీ చేస్తారు.

ప్రజలకు మరింత చేరువలో వైద్యం

ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ఇందులో భాగంగా జోన్‌కు ఒక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం మంజూరు చేశారు. జీహెచ్ఎంసీలోవున్న ఆరు జోనల్ కార్యాలయ పరిధిలోకి ఒక్కొక్క జోన్‌కు ఒక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎం అండ్ హెచ్‌వో) కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

రోగి బంధువులకు రూ. 5 లకే భోజనం

నగరంలో గల ప్రభుత్వ ఆస్పత్రులలో రోగి బంధువులకు భోజన వసతి కల్పించేందుకు హరే రామ హరే కృష్ణకు చెందిన అక్షయ పాత్ర ద్వారా రూ.5 లకే భోజనాన్ని అందించేందుకు నిర్ణయం తీసుకున్నది. ఈ నేపథ్యంలో నగరంలోనీ 15 ప్రధాన ఆస్పత్రుల వద్ద మూడు పూటలు, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి డిన్నర్‌ను రూ.5లకే అందజేస్తున్నారు. ఇప్పటి వరకు రూ. 17 లక్షల 52 వేల మంది లబ్ది పొందారు.

దొంగలు చెప్పిన వివరాలతో అవాక్కు..!

- ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన స్పెషల్ జోన్ క్రైమ్ పోలీసులు
- బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడిన ఇద్దరు ఘరానా నేరస్తులను స్పెషల్ జోన్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 209గ్రాముల బంగారం, కిలో 250 గ్రాముల వెండి ఆభరణాలతోపాటు రూ.35వేల నగదు, రెండు ద్విచక్రవాహనాలు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాత పోలీస్‌కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ డాక్టర్ పీ. శబరిష్ తెలిపిన వివరాల ప్రకారం.. చార్మినార్‌కు చెందిన మాహ్మద్ షాబాజ్ హుస్సేన్, పహాడీ షరీఫ్‌కు చెందిన మాహ్మద్ ఇర్ఫాన్‌లు బంధువులు. సులువుగా డబ్బులు సంపాదించాలని దోపిడీలకు పాల్పడుతున్నారు. మాదన్న పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముండే సుదర్శన్ సింగ్ ఇంటిని టార్గెట్ చేశారు. గతేడాది జూన్ 4న సుదర్శన్ ఇంట్లో లేడని గుర్తించిన నిందితులు ఇంటి తాళాలు తొలిగించి ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడు మాదన్నపేట్ పోలీస స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసుకున్న పోలీసులు అన్నికోణాల్లో విచారణ జరిపించారు. అయితే ఇద్దరు నిందితులు పోలీసుల కండ్లుగప్పి తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ క్రమంలో స్పెషల్ జోన్ క్రైమ్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులను గుర్తించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో నిందితులిద్దరు తామే దోపిడీ చేసినట్టు అంగీకరించడంతోపాటు బాధితుని ఇంట్లో బంగారు ఆభరణాలతోపాటు వెండి ఆభరణాలను చోరీచేసినట్టు చెప్పడంతో పోలీసులు, బాధితుడు అవాక్కయ్యారు. అప్పటి వరకు బాధితుని ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదును మాత్రమే చోరీకి గురైందనుకున్నారు. ఈ సమావేశంలో ఏసీపీ హరీష్ కౌషిక్, ఇన్‌స్పెక్టర్ కే.చంద్రకుమార్, మాదన్నపేట్ డీఐ ఎం.అర్లప్ప, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీని మంత్రి నిలబెట్టుకోవాలి

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన మంత్రి మల్లారెడ్డిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మేడ్చల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి మల్లారెడ్డి 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెచ్చినా సొంత భవనంలో ఏర్పాటు చేస్తానని అనేక సార్లు హామీ ఇచ్చరాని తెలిపారు. ఈ అకాడమిక్ సంవత్సరంలోనైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండని వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే గురుకుల డిగ్రీ కళా శాలలు అనేకం వచ్చిన యని వాటిలో చదువు కోవాలని చెప్పడం ఎంతవరకు సమంజ సం అని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం.కిరణ్,మండల ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్ మహమ్మద్ పాల్గొన్నారు..

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలలో ఎక్కడ ఇబ్బం దులు ఉన్నా వెంటనే నిధులు మంజూరు చేసి పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు తెలిపారు. మంగళవారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో ఎం ఈ ఓ ఆంజనేయులుతో, కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్, కూకట్ పల్లి మండ లాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యా యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పాఠశాల అభివద్ధి, రాబోయే విద్యా సంవత్స రంలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై చర్చిం చారు. గత సంవత్సరం ఎమ్మెల్యే సొంత నిధులతో, పెన్ను లు, బ్యాగులు పుస్తకాలతో కూడిన కిట్లను అందించిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు బ్యాగు కిట్లను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నూతన పాఠశాల నిర్మాణానికి ప్రణాళి కలు రచించి ఇవ్వాలన్నారు. అన్ని పాఠశాలలకు సోలార్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని. ఇప్పటికే బోయిన్ పల్లి లో ప్రయోగాత్మకంగా అమలు చేశామని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ పాఠ శాలలో చదువుకున్న విద్యార్థులు 10/10 సాధించిన వారికి ట్యాబ్ లు అందిస్తామని తెలిపారు. ప్రయివేటు విద్యాసం స్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పాటిస్తు న్నామని, తల్లిదండ్రులు కూడా పిల్లలను బడికి పంపించి వారి ఉన్నతికి కృషి చేయాలని ఆశించారు. ఇప్పటికే కేపీహెచ్‌బీలోని రెండున్నర ఎకరాల్లో ఎన్టీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం పూర్తి చేస్తున్నామని, అలాగే బాలాజీ నగర్ డివిజన్‌లో కూడా నూతన పాఠశాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.

బాలానగర్ : ఓల్డ్ బోయిన్‌పల్లిని అభివృద్ధిలో ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతామనిఎమ్మెల్యే మాధవరం



కృష్ణారావు అన్నారు. మంగళవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలిసి రూ.2 కోట్ల 20 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి మొదలు 9వ డివిజన్‌లో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించామని, ఆయా డివిజన్లలో ఎక్కడికక్కడ పనులు పూర్తి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తమను సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అతి త్వరలోనే పనులు పూర్తవు తాయని, దాదాపు 98 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో నియోజ కవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ గోవర్ధన్, ఏ ఈ అరవింద్, డీఈ బాలకష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థి మృతి పై విచారణ జరపాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటేష్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థి మృతి పై విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాసర త్రిబుల్ ఐటీలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దీపిక అడ్మిని స్ట్రేషన్ భవనం బాత్రూంలో అనుమాన స్పద స్థితిలో మతి చెందిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని కోరారు. త్రిబుల్ ఐటీ లో పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, సరైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. బాత్రూంలో జారిపడి మృతి చెందిందా అనే కోణంలో అనుమానం ఉందని ఈ మృతి పై సమగ్రమైన విచారణ జరపాలన్నారు.

నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి..

దుండిగల్ : నారాయణ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మరో ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్పొరేట్ కళాశాల ఆగడాలు రోజురోజుకీ మితిమీరిపో తున్నాయన్నారు. విపరీతమైనటువంటి చదువు ఒత్తిడితో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. ఇటీవల కళాశాలలో చేరిన విద్యార్థినిని మాన సిక ఒత్తిడికి గురి చేయడం సిగ్గుచేటని అట్టి యాజమాన్యంపై చర్యలు తీసుకో వాలని తెలిపారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషి యా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాధికారులు మేల్కొని విద్యా సంస్థలను పరిశీలించాలని చదువులు ర్యాంకులే కాకుండా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, కల్చరల్ యాక్టివిటీస్ ఉండేలాగా చర్యలు తీసుకో వాలని అన్నారు.



రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు నీరుడి మహేందర్ ముదిరాజ్ (దత్తు),జీడిపల్లి రంగు గణేష్ గౌడ్, మురాడి వెంకటేష్ ముదిరాజ్, ఉదయ్ ముదిరాజ్ లు పుదీనా మాలతో జీపులో ఊరేగించి పూల బొకే అందజేసి శాలువా కప్పి సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-మేడ్చల్

వాకిటి రామ్ రెడ్డి కవితలు అద్వితీయం

- అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అభినవకవి, గాయకులు, వాకిటి రామిరెడ్డి కవితలు అద్వితీయమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి ప్రశంసించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సాహితి దినోత్సవం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహ్మా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కవి సమ్మేళనం లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన అభినవకవి, మానస టూల్ టెక్ అధినేత వాకిటి రాంరెడ్డి పాల్గొని "ప్రగతి తెలంగాణ ప్రజా నీరాజన " అనే శీర్షికపై తన గాత్రంతో కవితను వినిపించి రసజ్ఞులచే ప్రశంసలు పొందారు. ఈ మేరకు జూన్ 11న అదనపు కలెక్టర్, ప్రముఖ కవి, ఏనుగు నరసింహ్మా రెడ్డితో పాటు జెడ్పీటీసీ శైలజ విజయరెడ్డిల చేతులమీదుగా ఘనసత్కారం చేయడంతో పాటు శాలువాతో సన్మానిస్తూ అభినందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలం గాణ ఉద్యమంలో అనేక కవితా పాఠవాలను రచించిన గొప్ప కవి వాకిటి రామిరెడ్డి అని కొనియాడారు. భవిష్య త్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసే కవితలను రచించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి, ఆర్డీఓ లింగ్యా నాయక్, యువజన క్రీడా విభాగం అధికారి బలరామ్, శామీర్ పేట జెడ్పీటీసీ మహంకాళి అనిత, కవులు, కళాకారులు పాల్గొన్నారు. అనంతరం సాహితీ వేత్తలు ,కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ,వాకిటి రామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సంక్షేమం, రక్షణలో దేశానికే రాష్ట్రం ఆదర్శం

- మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ -మేడ్చల్

మహిళా సంక్షేమం, రక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్స వం కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుం దన్నారు.అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదులు దాటిన అవ్వల వరకు అందరిని కంటికి రెప్పలా సీఎం కేసీఆర్ కాపాడుకుంటున్నారని తెలిపారు. అంగన్వాడీ, ఆశాకార్యకర్తలకు దేశంలోనే అత్యధిక వేతనాలు ఇస్తూ గౌరవప్రదంగా జీవించే అవకాశం కేసిఆర్ కల్పించారని వెల్లడించారు. ఆడబిడ్డల సంక్షేమంలో,మహిళా సాధికార తలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ



కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్‌లు మర్రి దీపికా నర్సింహా రెడ్డి, మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీలు రజిత రాజ మల్లారెడ్డి, ఎల్లుభాయి,హారిక మురళి గౌడ్, జెడ్పీటీసీ శైలజ విజయా నందా రెడ్డి, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, ఎంపీడీవో పద్మావతి,సీడీపీవో హైమవతి,సూపర్వైజర్ ఉదయశ్రీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,కౌన్సిలర్లు,అంగన్వాడీ సిబ్బంది,ఆశ వర్కర్స్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపాల్టీ పరిధి కిష్టపూర్ 4వ వార్డులోని బంగారు మైసమ్మ గుడి వద్ద రూ.10లక్షల నిధుల వ్యయంతో మంగళవారం సీసీ రోడ్డు పనులకు చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డితో కలిసి స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- మేడ్చల్

IN THE COURT OF THE HON'BLE VI DISTRICT JUDGE R.R. DISTRICT. AT: KUKATPALLY O.S.No. 347 of 2022

Between:
Smt Malneedi Kanaka Durga & others ... Plaintiffs
AND
Malneedi Seetharamaiah & another ... Defendants

NOTICE

To
Whom so ever it may concerned ....Defendant No.2

Please take notice that the above named Plaintiff filed a suit for declaration of his status with the deceased Malneedi Harish, S/o Malneedi Subba Rao and Declaration of Title and Perpetual Injunction in respect of plot bearing No.59 admeasuring 300 Sq.Yards and Plot bearing No.60 admeasuring 300 Sq.Yards, total admeasuring 600 Sq.Yards or 501.6 Sq.Meters, in Sy.N0.113/1 & 2. situated at Gachibowli village, Serilingampally Mandal, R.R. District, against Malneedi Seetharamaiah and to whosoever it may concerned and the above said suit is posted on 19-06-2023 at 10:30 AM for appearance and answers if any.
Therefore, I, hereby requested you to appear in the above said suit proceedings in O.S.No.347 of 2022 either in person or through an advocate on **19.06.2023 at 10.30 A.M.,** before the above Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
PUSHADAPU SUBBA RAO
ADVOCATE
R/0.H.No.5-270/02, CHANDRA NAGAR, CHINTAL, HYDERABAD - 500 054
Ph : 9440346561

IN THE COURT OF THE HON'BLE XXV ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD EP NO 365 OF 2021 IN ARC NO 50 OF 2019

Between:
M/s Shriram City Union Finance Ltd. chandanagar, Branch. .....Decree-Holder
AND
Sri B.Deelip Naik & others ...Judgment Debtors

NOTICE

To,
1. B.Deelip Naik, S/o Bheem Naik, age 37 years, Occ:Conductor, Grade-2, Olo TSRTC, Miyapur Depot, Rlo H.No 46-779, Bhagavath Singh nagar, HMT Road, Chintal, Hyderabad. staff no E216007.
2. R.Vijay Kumar, Slo Kuna Naik, age:51 years, Occ:Conductor, Grade -2, Olo TSRTC Miyapur Depot, R/o 7-1-632/170, Chandranagar, HMT Road, Chintal, Hyderabad. Staff No E205234.

Please take notice that the above E.P. is filed against you for recovery of Rs.29,025/- and the same posted to **27.06.2023** for your appearance in the Court at **10.30 a.m.** If you fail to attend the court on that day the matter will be heard and decided ex-parte.

// BY ORDER OF THE COURT //
AMBHA SHANKAR
Advocate
H.No.184, Plot No.202, Shri Sai Prathima Nivas Road No.3 Kamala Nagar, Dilsukhnagar, Hyd

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL JUDGE: AT: HYDERABAD O.S.NO. 2050 OF 2023

Between:
Smt. Chandrakala Vijayvargee & Others ....Plaintiffs
AND
The Tahsildar/ Mandal Revenue Officer, Bahadurpura, Hyderabad and All Concern ......Defendants

To,
All Concern

Please take notice that the above named Plaintiffs have filed the above O.S.No. 2050 of 2023 against you and others and the above case is posted to 03-07-2023, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader or through a pleader failing which the Hon'ble Court will be decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
(VISHAL KEDIA)
Advocate
21-7-763, High Court, Hyderabad-2.
Ph: 9391066568
Counsel for the Plaintiffs

కోర్టు నోటీసు

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE : GUNTUR
I.A. No.648/2022 in O.S. No. 222 / 2022

Between:
Karlapudi Babu Prakash & Others ....Petitioners/Plaintiffs
And
D&S Associates, Rep. by its Partner by name Agniparthi Sudeep & Others ....Respondents/Defendants

To,
R1/D1:D&S Associates, Rep. by its Partner by name Agniparthi Sudeep, S/o.Shobob,R/o. Flat No.317, Gulmohar Park Colony, Serilingmpally, Hyderabad-5000032.
R2/D2:K.M.V.Projects Limited, Rep. by its DIRECTOR by name K.Arun Rakesh, S/o.K. Malli Karjuna Varaprasad, R/o.Plot No.143, Door No.72, Jublee Hills.Hyderabad, Telangana State.
R3/D3:M/s.Karunya Health Care & Academic Foundation, Rep. by its Partner by name Mr. Ponneganti Manjula @Aganipathi Manjula, W/o. Agniparthi Shobab, R/o.Flat No.201, East Villa Apartments, Navodaya Colony, Yallareddyguda, Hyderabad-500073.

పైనెంబరు దావాలో I.A.648/2022ను అడ్వకేట్ కమీషనర్‌ను నియమించమని కోరుచూ దాఖలుచేసిన పిటీషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసులు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్లు **ది.27-06-2023**న ఉ॥గం॥ 10-30ని॥లకు పైకోర్టు వారి ఎదుటహాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడును

జి.యస్. దుర్గా ప్రసాద్, పిటీషనర్స్/వాదులు తరపు అడ్వకేట్, పందరీపురం, గుంటూరు. సెల్: 8639545737

కోర్టు నోటీసు

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE : GUNTUR
O.S. No. 222 / 2022

Between:
Karlapudi Babu Prakash & Others ....Petitioners/Plaintiffs
And
D&S Associates, Rep. by its Partner by name Agniparthi Sudeep & Others ....Respondents/Defendants

To,
R1/D1:D&S Associates, Rep. by its Partner by name Agniparthi Sudeep, S/o.Shobob,R/o. Flat No.317, Gulmohar Park Colony, Serilingmpally, Hyderabad-5000032.
R2/D2:K.M.V.Projects Limited, Rep. by its DIRECTOR by name K.Arun Rakesh, S/o.K. Malli Karjuna Varaprasad, R/o.Plot No.143, Door No.72, Jublee Hills.Hyderabad, Telangana State.
R3/D3:M/s.Karunya Health Care & Academic Foundation, Rep. by its Partner by name Mr. Ponneganti Manjula @Aganipathi Manjula, W/o. Agniparthi Shobab, R/o.Flat No.201, East Villa Apartments, Navodaya Colony, Yallareddyguda, Hyderabad-500073.

పైనెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు నోటీసులు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్లు **ది.27-06-2023**న ఉ॥గం॥10-30ని॥లకు పైకోర్టు వారి ఎదుటహాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడును

జి.యస్. దుర్గా ప్రసాద్, వాదులు తరపు అడ్వకేట్, పందరీపురం, గుంటూరు. సెల్: 8639545737

కోర్టు నోటీసు

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE : GUNTUR
I.A. No.641/2022 in O.S. No. 222 / 2022

Between:
Karlapudi Babu Prakash & Others ....Petitioners/Plaintiffs
And
D&S Associates, Rep. by its Partner by name Agniparthi Sudeep & Others ....Respondents/Defendants

To,
R1/D1:D&S Associates, Rep. by its Partner by name Agniparthi Sudeep, S/o.Shobob,R/o. Flat No.317, Gulmohar Park Colony, Serilingmpally, Hyderabad-5000032.
R2/D2:K.M.V.Projects Limited, Rep. by its DIRECTOR by name K.Arun Rakesh, S/o.K. Malli Karjuna Varaprasad, R/o.Plot No.143, Door No.72, Jublee Hills.Hyderabad, Telangana State.
R3/D3:M/s.Karunya Health Care & Academic Foundation, Rep. by its Partner by name Mr. Ponneganti Manjula @Aganipathi Manjula, W/o. Agniparthi Shobab, R/o.Flat No.201, East Villa Apartments, Navodaya Colony, Yallareddyguda, Hyderabad-500073.

పైనెంబరు దావాలో I.A.641/2022ను టెంపరరీ ఇంజక్షన్ కొరకు దాఖలుచేసిన పిటీషన్‌లో రెస్పాం డెంట్లు అయిన మీకు నోటీసులు నిమిత్తం పేపరు పబ్లి కేషన్ ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్లు **ది.27-06-2023**న ఉ॥గం॥10-30ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడును.

జి.యస్. దుర్గా ప్రసాద్, పిటీషనర్స్/వాదులు తరపు అడ్వకేట్, పందరీపురం, గుంటూరు. సెల్: 8639545737

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT L.B.NAGAR O.S.NO. 47 OF 2023

Between:
Smt.Ramavath Bujji Bai .....Plaintiff
AND
Smt.Meekonda Usha Rani & Others .....Defendants

To,
1. Smt.Mekkonda Usha Rani. W/o. Sri Mekkonda Satish Kumar, Aged 36 Years, Occ:- Housewife, R/o.H.No.9-50, Venkateshwara Nilayam Shivanarayanapuram, Badanget, R.R.District, Mobile No:- 6300424143
2. Uday Sagar S/o. Late.Sagar Ambadas, Aged 39 years, Occ:- Mestry,
3.Pramod Sagar S/o.Late Sagar Ambadas, Aged 34 years, Occ: Mestry, Sl.No.2 & 3 H.No 3-46, Near Grampanchayat Office, Badangpet, R.R.District **(Defendants)**

Whereas the Plaintiff Smt.Ramavath Bujji Bai has instituted the above suit for Declaration and Recovery of Possession against all of you in respect of Suit Schedule Property i.e all that Piece and Parcel of Land bearing Plot No.9 South Part, admeasuring an area of 51 Sq.Yds equivalent to 42.64 Sq.Mts in Survey No.117/AA,E.EE and 118/A,E,EE situated at Badangpet Village, Under Badangpet Municipal Corporation, Balapur Revenue Mandal, R.R.District, Telangana State All of you are hereby summoned to appear in the court of the Hon'ble II Addl Junior Civil Judge, R.R.District, at L.B.Nagar in person/s or by a pleader duly instructed on **22-06-2023 at 10:30 A.M.** to answer the same failing which the suit will be decided exparte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.M.Uma Devi,
Advocates,
Office at Plot No.77, H.No:- 4-11-003, Syndicate Bank Colony, West Marredpally Secunderabad 500026
Mobile No. 9573688764

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM ADDL. M.M. COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT AT UPPAL O.S. NO. 2689 OF 2022

BETWEEN:
1. Vemula Naramma W/o. Vemula Ushanna, Aged about 60 years, Occ: Household,
2. Vemula Srinivas, S/o. Late Vemula Ushanna, Aged about 35 years, Occ: private Service.
Both R/o. H.No. 3-13-195, Mallikarjuna Nagar, Mallapur, Uppal, Medchal Malkajgiri District.
3. Cheerla Neelamma W/o Venkata swamy, Aged about 43 years, Occ: Houseswife, R/o. H.NO.:3--13-90/1/1B, Malkarjuna nagar, Medchal-Malkajgiri District
4.Sangishetty Lalitha w/o Ravindra sagar, Aged about 40 years, Oa: House-wife, R/o. H.No:3-13-95/6/2, Malkarjuna nagar, Medcha-maalkajgiri District
5.A.Laxmi W/o Chandu, Aged about 43 years, Occ: House-wife, H.No3-13-95/6/2, Malkarjuna nagar, Medcha-Maikajgiri District
AND
THE THASILDAR, Medipally Mandal, Medchal-Malkajgiri District .....DEFENDANT

TO,
ALL Concerned
Please Take notice that the plaintiff herein filed the suit against the Thasildar, Medipally Mandal, Medchal-Malkajgiri district and all concerned for declaration to declare the Plaintiffs are the owner and possessor of the below mentioned suit schedule property being the legal heirs of deceased Vemula Ushanna who died on 29.08.2016. The above case posted on 27.06.2023 for your appearance.
Therefore the general public are hereby informed that if anybody having objections in this regard, may appear before the said courton 27.06.2023 at 10.30 am either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SUIT SCHEDULE PROPERTY

All that the plot no.7B west part of Aravinda Enclave, admeasuring 101 sq.yds, or 84.43 sqmts. out of land in survey no.125, situated at chengicherla village and Gram Panchayath, Ghatkesar mandal, ranga reddy district and now it is Medchal-Malkajgiri district, and bounded by: North : Road, South : Plot No.13B, East : Plot No.7BPart, West : Part No.8B.

By order of the Court
G. Ravi kumar
Advocate
Plot no2, Vinayak nagar, Opp. medipally police station, Medipally - 500098. Mobile No.: 8247511375, 9395192719

నవచిత్రం

మను చరిత్ర హిట్ ఖాయం

శివ కందుకూరి హీరోగా నూతన దర్శకుడు భరత్ పెదగాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మను చరిత్ర'. ప్రొద్దుటూర్ టాకీస్ బ్యానర్‌లో ఎన్ శ్రీనివాస రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ కథానాయికలు. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'రాజ్ కందుకూరికి శివ ఎంతో నేనూ అంతే. నా మొదటి సినిమా విడుదల కాకముందు నుంచే నన్ను ప్రోత్సహిస్తున్నారు. నన్ను బలంగా నమ్మారు. శివ సినిమా హిట్ అయితే నా సినిమా హిట్ అయినంత ఆనందపడతాను. ట్రైలర్ చాలా ఇంటెన్స్‌గా, ప్రామిసింగ్‌గా ఉంది. లవ్, యాక్షన్ నా ఫేవరేట్ జోనర్. సినిమా మంచి అనుభూతిని ఇచ్చి పెద్ద విజయం సాధిస్తుంది. ఈనెల 23న అందరూ థియేటర్‌లో సినిమాని చూసి ఆదరించండి' అని అన్నారు. ప్రతి నటుడికి ఒక బకెట్ లిస్టు ఉంటుంది. రా సెట్టింగ్ ఫైట్ చేయాలి, డ్యాన్స్ చేయాలి, మాస్ పాట ఉండాలి.. ఇవన్నీ నాకు 'మను చరిత్ర' కంప్లీట్ చేసింది. విశ్వక్ ట్రైలర్ లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. ఖచ్చితంగా మంచి సినిమా ఇస్తున్నాం. ఎవరినీ నిరాశ పరచదు. దర్శకుడు భరత్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. అతని కోసం సినిమా హిట్ కావాలి' అని హీరో శివ కందుకూరి చెప్పారు.

మేఘా ఆకాష్ మాట్లాడుతూ, 'చాలా కష్టపడి, ఇష్టంతో చేసిన చిత్రమిది. పాటలు, టీజర్, ట్రైలర్ మీకు నచ్చడం ఆనందంగా ఉంది. మీ అందరి ప్రేమ కావాలి. మీ అందరూ 'మను చరిత్ర' థియేటర్‌లో చూసి మమ్మల్ని ప్రోత్సహించాలి' అని తెలిపారు. దర్శకుడు భరత్ మాట్లాడుతూ,'ట్రైలర్ లాంచ్ చేసిన విశ్వక్ సేన్‌కి కృతజ్ఞతలు. మేఘ ఏంజెల్‌లా ఈ సినిమాకి న్యాయం చేసింది. సుహాస్, డాలీ ధనంజయ్ చాలా మంచి పాత్రలు చేశారు. హీరో శివ .. ఈ సినిమా ప్రయాణంలో నా ఫస్ట్ లవ్ అయిపోయారు. ఈ జర్నీ ఇలానే కొనసాగాలని ఉంది' అని అన్నారు. ఈ చిత్రం ఈనెల 23న శ్రీ విజయ ఫిల్మ్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



శివ కందుకూరి, మేఘా ఆకాష్, విశ్వక్‌సేన్

పాన్ వరల్డ్ సినిమాల నిర్మాణమే లక్ష్యం

మంచి కంటెంట్ ఉన్న సినిమాలు, నూతన ప్రతిభను తెలుగు తెరకు పరిచయం చేస్తూ అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ. టి.జి. విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో పీపుల్ మీడియా సంస్థ వరుస ఘన విజయాలతో మంచి ఇమేజ్‌ని క్రియేట్ చేసుకుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్, ప్రభాస్ వంటి అగ్ర కథానాయకుల భారీ చిత్రాలతోపాటు మరో పదికి పైగా సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయి. అలాగే ప్రభాస్ నటించిన పాన్ ఇండియా సినిమా 'ఆదిపురుష్' చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. ఈనెల 16న ఈ సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ 'ఆదిపురుష్'తో పాటు తమ బ్యానర్‌లో రూపొందుతున్న సినిమాల గురించి పలు ఆసక్తికర విషయాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.

సంచలనాలు సృష్టిస్తుందని భావించాం

'ఆదిపురుష్' పై భారీ అంచనాలు ఉన్నాయి. విజువల్‌గా ట్రైలర్ బాగుంది. ఇది ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తుందని మేం భావించాము. మార్కెట్ లెక్కలు వేసుకుని మంచి ధరకు ఈ సినిమా తెలుగు రైట్స్‌ని తీసుకున్నాం. భవిష్యత్‌లోనూ టి.సిరీస్ నిర్మించే సినిమాలతో అవగాహన ఉంటుంది. ప్రభాస్, సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న 'స్పిరిట్'ని కూడా తెలుగులో మేమే విడుదల చేస్తాం. ప్రభాస్‌తో మంచి అనుబంధం ఏర్పడింది. అందుకే కాబోలు 'ఆదిపురుష్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నన్ను ఒక కుటుంబసభ్యుడు లాంటివారు అన్నారు. ఆయనతో అంత మంచి అనుబంధం ఏర్పడటం మా అదృష్టం.

ఉచిత టికెట్లు పబ్లిసిటీ స్టంట్ కాదు

ప్రతి థియేటర్‌లో హనుమంతుడికి ఒక సీటు కేటాయించడం, పలువురు సెలబ్రిటీలు ఉచిత టికెట్లు ప్రకటించడం పబ్లిసిటీ స్టంట్‌గా అందరూ అనుకుంటున్నారు. అయితే వారు అనుకుంటున్నట్లుగా ఇది ఎంత మాత్రం పబ్లిసిటీ స్టంట్ కాదు. హనుమంతుడికి ప్రతి థియేటర్‌లో ఒక సీటు కేటాయించడం అనేది అది ఆయన పట్ల ఉన్న భక్తికి, గౌరవానికి నిదర్శనం. ఇలాంటి సినిమాకి తమ వంతుగా ఏదైనా చేయాలన్న ఉద్దేశంతో సెలబ్రిటీలు వారంతట వారు ముందుకొచ్చి చేస్తున్నారు. అలాగే ఈ సినిమా టికెట్ బుకింగ్స్ నేడు (బుధవారం) ఓపెన్ అవుతాయి. తెలుగు రాష్ట్రాలలో టికెట్ ధరల పెంపు గురించి రెండు ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన వచ్చింది. మల్టీప్లెక్స్‌లలో ధర అలాగే ఉంటుంది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50 వరకు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చారు. మేం రూ.25 పెంచాలి అనుకుంటున్నాం. పంపిణీదారులతో మాట్లాడి దీనిపై తుది నిర్ణయం తీసుకుంటాం.

మా 25వ సినిమా 'బ్రో'.

మా బ్యానర్‌లో 25వ సినిమా 'బ్రో' కావడం ఆనందంగా ఉంది. పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ వంటి రేర్ కాంబినేషన్‌లో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఇకపై వేగంగా సినిమాలు తీయాలని డిసైడ్ అయ్యాం. ఇందులో భాగంగా మా 50 వ సినిమా ప్రకటన మరో ఆరు నెలల్లో ఉండొచ్చు. అలాగే వచ్చే రెండు మూడేళ్ళలో హాలీవుడ్ సినిమాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం అక్కడి టెక్నీషియన్స్‌ని తీసుకుంటున్నాం. త్వరలో పాన్ వరల్డ్ సినిమాలు నిర్మించాలనేది మా లక్ష్యం.

నిర్మాణ దశలో 15 సినిమాలు..

ప్రభాస్-మారుతితో ఓ సినిమా చేస్తున్నాం. అంత పెద్ద సినిమాని అధికారికంగా ప్రకటించక పోవడానికి కారణమంటూ ఏమీ లేదు. ప్రతి సినిమాకి ఓ ప్లాన్ ఉంటుంది. సమయం వచ్చినప్పుడు ప్రకటిస్తాం. ఆ సినిమా విడుదల తేదీ, ఇతర విషయాల గురించి ఇప్పుడే చెప్పలేను. ప్రస్తుతం సెట్స్ మీద దాదాపు 15 సినిమాలు ఉన్నాయి. వాటి ప్రకటన, ప్రమోషన్స్ విషయంలో వేటికవే ప్రత్యేక ప్లాన్స్ ఉన్నాయి. పరిశ్రమకు పలువురు కొత్త దర్శకులను కూడా పరిచయం చేయబోతున్నాం. ప్రస్తుతం చేస్తున్న సినిమాలలో ఎనిమిది, పది వరకు కొత్త దర్శకులతో చేస్తున్న సినిమాలే ఉన్నాయి.



టి.జి.విశ్వప్రసాద్

అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహం

ఎన్టీఆర్ శతజయంతికి అమెరికాలో ఆయన విగ్రహం పెట్టడానికి అక్కడ మేయర్ అనుమతి కూడా తీసుకున్నాం. కానీ కొందరు దీనిని అడ్డుకోవాలని చూస్తున్నారు. అందుకే మేలో విగ్రహం ఏర్పాటు చేయలేకపోయాం. త్వరలో ఏర్పాటు చేసేలా సన్నాహాలు చేస్తున్నాం.

జయాపజయాలకు అతీతంగా..

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌ని ఒక ఫ్యాక్టరీ మోడల్‌లోనే స్టార్ట్ చేశాం. అదృష్టం కొద్దీ మాకు విజయాల శాతం ఎక్కువగానే ఉంది. కానీ సినిమా అనేది ఒక ప్రయాణం. ఇందులో పరాజయాలూ ఉంటాయి. వాటి నుంచి పాఠాలు నేర్చుకుని విజయం దిశగా పయనించడమే మా లక్ష్యం. నిర్మాణంలో భాగంగా ఎప్పటి మాదిరిగానే ఇతర బ్యానర్లతోనూ అసోసియేట్ అవుతాం.

బేబీ.. రిలీజ్‌కి రెడీ

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రలలో నటించిన సినిమా 'బేబీ'. సాయి రాజేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కేఎన్ నిర్మించారు. ఈ సినిమా నుంచి 'ఓ రెండు మేఘాలిలా', 'దేవరాజ..' పాటలు విడుదలై ప్రేక్షకులను విశేషంగా అలరించి, యూట్యూబ్‌లో మంచి వ్యూస్ తెచ్చుకున్నాయి. లేటెస్ట్‌గా నాయిక రష్మిక మందాన రిలీజ్ చేసిన బ్రేకప్ సాంగ్ 'ప్రేమిస్తున్నా' యూత్‌కి బాగా కనెక్ట్ సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా నుంచి నాలుగవ పాట కూడా ఈ వారంలో విడుదలకు సిద్ధంగా ఉంది. ఇలా టీజర్, పాటలతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం ప్రేక్షకులలో మంచి హైప్ తెచ్చుకోవడమే కాకుండా విడుదల తేదీ గురించి తెలుసుకోవడానికి ప్రేక్షకులను ఆసక్తిగా ఎదురుచూసేలా చేసింది. ఈ చిత్రాన్ని జూలై రెండో వారంలో విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు నిర్ణయించారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో మేకర్స్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్, సినిమాటోగ్రఫీ: బాల్ రెడ్డి, ఎడిటింగ్: విప్లవ్, కళ: సురేష్.



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య

సునో.. సునామి

ఏఎమ్ఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'రాజు గారి కోడిపులావ్'. కుటుంబ కథా 'వి'చిత్రం అనేది శీర్షిక. శివ కోన దర్శకుడు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన 'సునో సునామి' ఫస్ట్ సింగిల్ ప్రోమో ఆకట్టుకోగా, మంగళవారం ఫుల్‌సాంగ్ విడుదలై, క్యాచీ పదాలతో శ్రోతల్ని విపరీతంగా ఆకట్టు కుంటుంది. లవ్, రొమాంటిక్ సాంగ్‌గా తెరకెక్కుతున్న ఈ పాటకు మల్లిక్ వల్లభ సాహిత్యం అందించగా, ప్రవీణ్ మని సంగీత సారథ్యంలో ఎన్సీ కారుణ్య, వైశాలి శ్రీ ప్రతాప్ ఆలపించారు. నిర్మాతగానే కాకుండా డైరెక్షన్ బాధ్యతలు నిర్వర్తిస్తూనే శివ కోన ఈ చిత్రంలో డ్యాని పాత్రలో నటించారు. అలాగే బుల్లితెర మెగాస్టార్‌గా పేరున్న ఈటీవీ ప్రభాకర్ ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వీరితోపాటు నేహా దేశ్ పాండే, కునాల్ కౌశల్, ప్రాచీ కెథర్, రమ్య దేష్, అభిలాష్ బండారి తదితరులు నటిస్తున్నారు. రీ యూనియన్ బ్యాచ్‌గా కలిసిన కొంతమంది స్నేహితులు సరదాగా గడపడానికి ఒక అడవి ప్రాంతానికి వెళ్తే అక్కడ ఏం జరిగింది అనేదే ఈ సినిమా.



నేహా దేశ్ పాండే

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సాగర్ ఎడమ కాలువకు మరమ్మతులు చేయాలి

- పూర్తి ఆయకట్టుకు నీరందేలా చూడాలి
- రైతులకు భారం లేకుండా ప్రభుత్వమే నిర్వహించాలి: సీఎం కేసీఆర్‌కు జూలకంటి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



నాగార్జున సాగర్ ఎడమ కాలువకు మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు మంగళవారం ఆయన లేఖ రాశారు. సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ఐలాపురం బ్రిడ్జీ నుంచి అన్నపరెడ్డిగూడెం వరకు గతేడాది అక్కడక్కడా కాలువ తెగి గండ్లు పడ్డాయని తెలిపారు. పొలాలు కొట్టుకుపోయి, గ్రామాల్లోకి నీరు రావడంతో కాలనీలు, రోడ్లు అస్తవ్యసమయ్యాయని పేర్కొన్నారు. తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి గండ్లు పూడ్చారని వివరించారు. ఈ ఏడాది ఆగస్టులో నీరు వదిలినపుడు ప్రస్తుతం ఉన్న గండ్లు, అడ్డుగా ఉన్న కంప చెట్ల వల్ల అక్కడక్కడ బలహీనంగా ఉన్న కట్ట మళ్లీ తెగిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కాలువపై ఉన్న 43 లిఫ్టులు అవసరమైన సిబ్బంది, మరమ్మతుల్లేక సక్రమంగా నడవడం లేదని తెలిపారు. లిఫ్టుల నిర్వహణ రైతులకు భారంగా మారిందని పేర్కొన్నారు. ఆయకట్టు చివరి భూములకు నీరందక పొలాలు బీళ్లుగా మారుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టులో నీరున్నపుడు కూడా ఈ లోపాల వల్ల పూర్తి ఆయకట్టుకు నీరు సరఫరా చేయలేకపోవడం అన్యాయమని విమర్శించారు. సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి మిర్యాలగూడ మండలం ఐలాపురం బ్రిడ్జీ నుంచి అన్నపరెడ్డిగూడెం వరకు మూడు కిలోమీటర్ల దూరంలో ఏర్పడిన గండ్లు, కట్ట బలహీనంగా ఉన్న చోట్ల యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు ఈ ఏడాది ఆగస్టులోపు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలువలో మొలిచిన కంపచెట్లను తొలగించాలని కోరారు. ప్రాజెక్టు పనుల అంతర్భాగంగా లిఫ్టులకు అవసరమైన మరమ్మతులు, సిబ్బంది నియామకంతో రైతులకు భారం లేకుండా ప్రభుత్వమే నిర్వహించాలని సూచించారు. పూర్తి ఆయకట్టుకు నీరందేలా చూడాలని కోరారు.

అమరవీరుల స్మృతి వనాన్ని పరిశీలించిన సీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అమరవీరుల స్మృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 22న సీఎం కేసీఆర్ ఆ స్మృతి వనాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. సీఎం పర్యటనలో పోలీస్ భద్రత, ట్రాఫిక్ నిర్వహణ తదితర ఏర్పాట్లు సవ్యంగా ఉండాలనీ, ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని హైదరాబాద్ నగర అదనపు పోలీసు కమిషనర్లు విక్రమ్‌సింగ్ మాన్, సుధీర్ బాబును ఆదేశించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని రోడ్ల భవనాల శాఖ ఈఎన్సీ గణపతి రెడ్డిని ఆదేశించారు. సమీక్షలో జీఏడీ కార్యదర్శి శేషాద్రి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎండీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ అమయ్ కుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ అరవిందర్ సింగ్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రాణాపాయస్థితిలో తల్లి, బిడ్డ

- వేగంగా స్పందించి ప్రాణాలు నిలిపిన నిలోఫర్
- మొదటిసారిగా 63 బ్లడ్ యూనిట్ల వినియోగం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆమెకు గర్భసంచిలో ఉండాల్సిన మాయ (ప్లసంటా) గోడలు దాటి ఇతర అవయవాలకు విస్తరించింది. దీంతో రెండోసారి గర్భం ధరించిన ఆమెకు, కడుపులోని శిశువు ప్రాణాలకు ముప్పు ఏర్పడింది. మంగళవారం నిలోఫర్ ఆస్పత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వాటి వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల ప్రాంతానికి చెందిన మమత (27 సంవత్సరాలు) ప్రసవానికి ముందు షాద్‌నగర్‌లోని సాయిబాబా ఆస్పత్రిని సంప్రదించింది. అక్కడ ఆమెకు చికిత్స చేసే సౌకర్యాలు లేకపోవడంతో అక్కడ్నుంచి మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడా పరికరాలు, ఇతర సౌకర్యాలు సరిపోవని హైదరాబాద్ కు పంపించారు. హుటాహుటీన అక్కడ్నుంచి హైదరాబాద్‌లోని నిలోఫర్‌కు వచ్చిన ఆమె బ్లడ్ గ్రూప్ తప్ప నేపథ్యం తెలియని పరిస్థితి. ఆస్పత్రి గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ అనిత ఆధ్వర్యంలో వైద్యులు వెంటనే చికిత్స మొదలు పెట్టారు. ఈ కేసులో అత్యధిక రక్తం అవసరం కాగా బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జీగా ఉన్న కిరణ్మయి 63 బ్లడ్ కాంపొనెంట్ల యూనిట్లు సమకూర్చింది. దీంతో ఆ తల్లి, బిడ్డ క్షేమంగా బయటపడ్డారు. నిలోఫర్ చరిత్రలోనే మొదటిసారిగా అత్యధికంగా 63 బ్లడ్ యూనిట్లను ఉపయోగించినట్టు ఉషారాణి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఎంఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంను కలసి వినతిపత్రం అందజేశారు. ఐఐటీ, ఐఐఎం, ఏఐఐఎంఎస్, ఎన్ఐటీ, కేంద్ర విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజు రీయింబర్సుమెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది మహాత్మ జ్యోతి రావు పూలే విదేశీ విద్య నిధి స్లాట్‌ను రూ.2,500లకు పెంచాలనీ, ప్రతి విశ్వవిద్యాలయాలలో పూలే పరిశోధన కేంద్రాలను స్థాపించి పీహెచ్‌డీ చేస్తున్న బీసీ విద్యార్థులకు స్పెషల్ ఫెలోషిప్‌లను అందజేయాలని కోరారు. వీటితోపాటు బీసీ యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రతి మండలంలో ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆటస్థలంతోపాటు శాశ్వత హాస్టల్ భవనాలను నిర్మించి, నెలవారీ అలవెన్సు రూ.2,500 అందజేయాలని కోరారు.

మహబూబాబాద్‌లో పేదలపై లాఠీచార్జి దారుణం

- ఈ ఘటనను ప్రతిఒక్కరూ ఖండించండి : వ్యకాస

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదలపైనా, మహిళలపైనా పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమనీ, ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. మంగళవారం ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు ఒక ప్రకటన విడుదల చేశారు. గుడిసెలను కూల్చటం, తాగునీటి బావులను పూడ్చేయటం, అడ్డువచ్చిన వారిని కొట్టడం అన్యాయమని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ మాఫియాతో కుమ్మక్కయిన స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రిపైనా చర్యలు తీసుకోవాలనీ, ఘటనకు కారణమైన పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అక్కడ గుడిసెలు వేసుకుని ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలిచ్చి డబుల్ బెడ్ రూములైనా నిర్మించి ఇవ్వాలనీ, కుదరకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరో 15 లక్షలు ఇవ్వాలని కోరారు.

పెన్షనర్లకు దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనే ఉత్సాహం లేదు

టీపీఆర్‌పీఏ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పెన్షనర్లకు దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనే ఉత్సాహం లేదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీపీఆర్‌పీఏ) రాష్ట్ర కమిటీ తెలిపింది. హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో ఉన్న ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో పెన్షనర్లు నిరాశతోనే ఉన్నారని తెలిపారు. మొదటి తేదీనే గతంలో పెన్షన్ తీసుకునే వాళ్లమని, ఇప్పుడు ఎప్పుడు వస్తుందో అని ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త వేతన సవరణ కమిషన్ వేయాల్సిన స్థితిలో పాత వేతన సవరణ కమిషన్ సూచనలను అమలు చేయాల్సి వస్తోందన్నారు. ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి హయ్యర్ పెన్షన్ ఆప్షన్ సమస్యలను పరిష్కరించాలన్నారు. టీపీఆర్‌పీఏ ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి మాట్లాడుతూ నూతన వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ ఈనెల చివరిలోగా చెల్లించాలని కోరారు. పెన్షనర్ల ఆరోగ్య సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆరోగ్య కార్డులతో అన్ని ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలన్నారు. అసలు పెన్షన్‌ను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని చెప్పారు. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఉద్యమ క్యాంపెయిన్ ని జయప్రదం చేయాలని కోరారు. వచ్చేనెలలో మార్చ్ టు పార్లమెంట్ ర్యాలీని, సంతకాల సేకరణను విజయవంతం చేయాలని తీర్మానించామని వివరించారు. ఈనెల 27న అకోలాలో జరిగే జాతీయ స్థాయి ఈపీఎఫ్ పెన్షనర్ల సమన్వయ సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్‌పీఏ ఉపాధ్యక్షులు ఎం రంగయ్య, ఎం నరహరి, ఎం జనార్దన్‌రెడ్డి, కె వైకుంఠరావు, ఎల్ అరుణ, కె నాగేశ్వరరావు, పి శ్యాంసుందర్, కె వీరన్న, బ్రహ్మాచారి, జగదీష్ చంద్ర, రామారావు, ఎస్ లక్ష్మీనారాయణ, గడ్డం అశోక్, రాధాకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ బహుముఖ వ్యూహంతో క్రీడాభివృద్ధి సాధ్యం

స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దశాబ్ద కాలంలో ఇచ్చిన ప్రోత్సాహం, బహుముఖ వ్యూహంతో రాష్ట్రంలో క్రీడాభివృద్ధి సాధ్యమైందనీ, ఈ కాలంలో తెలంగాణ క్రీడా విజయాలు దేశానికి ఆదర్శమని స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలోని సాట్స్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో క్రీడాకారులను అభినందించి సన్మానించారు. గోవాలో జరిగిన అయిదో ఫెడరేషన్ బ్యాండి టోర్నమెంట్‌లో ఐస్ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన అమ్మాయిల టీమ్‌ను, సిల్వర్ మెడల్ సాధించిన బాయ్స్ టీమ్‌ను, ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన అండర్-12 టెన్నిస్ టోర్నమెంట్‌లో రాణించిన యాదాద్రి జిల్లా కాచారం గ్రామానికి చెందిన టెన్నిస్ క్రీడాకారిణి నిషా ఇంజానుు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఫలితంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణిస్తున్నారని చెప్పారు. క్రీడా ప్రాంగణాల నిర్మాణం, మైదానాల అభివృద్ధి, క్రీడా పోటీల నిర్వహణ, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, క్రీడా సామాగ్రి పంపిణీ, తదితర బహుముఖ వ్యూహంతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బాండీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నసీరుద్దీన్ టెన్నిస్ కోచ్‌లు సాయి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్ డే పాటించిన ఆర్టీసీ కార్మికులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) పిలుపు మేరకు మంగళవారం ఆర్టీసీ కార్మికులు డిమాండ్స్ డే పాటించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లలో కార్మికులు డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. రౌడీషీటర్ల ఫోటోలు పోలీస్‌స్టేషన్లలో పెట్టినట్టు ట్రావెల్ యాజ్ యూ లైక్ (టీవైఎల్) టిక్కెట్లు తక్కువ అమ్మారంటూ కండక్టర్ల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను డిపోల బయట కట్టడాన్ని తప్పుపట్టారు. తక్షణం ఇలాంటి చర్యల్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

తమకు రావల్సిన రెండు వేతన సవరణలు ఎప్పుడిస్తారని కార్మికులు ప్రశ్నించారు. సంస్థలో వేధింపులు ఎక్కువయ్యాయనీ, 2021 ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. తార్నాక ఆస్పత్రి వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి, బస్‌భవన్ వద్ద ఉపాధ్యక్షులు కే గంగాధర్, రాణిగంజ్‌డిపోలో సిటీ జోనల్ కార్యదర్శి జీఆర్ రెడ్డి, మహబూబ్‌నగర్ రీజియన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, వరంగల్ రీజియన్‌లో రాష్ట్ర కార్యదర్శి ఎల్లయ్య, ఆదిలాబాద్ రీజియన్‌లో రాష్ట్ర కార్యదర్శి భీంరావు, నల్లగొండ రీజియన్‌లో రాష్ట్ర కార్యదర్శి బీ సుధాకర్, ఖమ్మం రీజియన్‌లో ఉప ప్రధాన కార్యదర్శి జీ లింగమూర్తి, కరీంనగర్ రీజియన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య డిమాండ్స్ డేకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపు సహా పలు సమస్యల్ని వారు ప్రస్తావించారు. ప్రభుత్వం, యాజమాన్యం తక్షణం జోక్యం చేసుకోవాలని కోరారు.

త్వరలో విజయ డైరీ ఐస్‌క్రీమ్స్

సోమ భరత్ కుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విజయ డైరీ త్వరలోనే మార్కెట్లోకి ఐస్‌క్రీమ్‌లను తీసుకురానున్నట్టు విజయ డైరీ చైర్మెన్ సోమ భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో హైబిజ్ టీవీ నిర్వహించిన మీడియా సమావేశంలో, దాని వ్యవస్థాపకులు ఎం.రాజ్ గోపాల్, సినీ నటి కిశోరి దత్రక్‌తో కలిసి ది గ్రేట్ ఇండియన్ ఐస్‌క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ రెండో ఎడిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఐస్ క్రీములంటే ధనవంతులు మాత్రమే తినగలిగినవనే పరిస్థితి పోవాలని తెలిపారు. ఇందుకోసం పేద వినియోగదారుల కోసం చవక ధరలకు ఐస్‌క్రీమ్‌లను అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు. రాజగోపాల్ మాట్లాడుతూ ఈ నెల 18న హైటెక్స్ చార్మినార్ వద్ద మైదాన్ ఎక్స్‌పో సెంటర్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈవెంట్ కొనసాగుతుంది తెలిపారు.

ఆడబిడ్డ తలుచుకుంది... మీ అడ్రస్ గల్లంతు

బండి సంజయ్‌పై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఆడబిడ్డ తలుచుకుంది. ఇక మీ అడ్రస్ గల్లంతవుతుంది'అని ట్విట్టర్ వేదికగా మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో గిరిజన మహిళా రాష్ట్రపతికి గౌరవం దక్కదని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో వేధింపులకు వ్యతిరేకంగా మహిళా రెజ్లర్లు రాత్రింబవళ్లు ధర్నా చేస్తున్నా తప్పు చేసిన బీజేపీ ఎంపీపై చర్యలుండబోవని పేర్కొన్నారు. దేశరాజధాని నడి వీధుల్లో ఆడబిడ్డలను రోడ్డు మీద ఈడ్చుకుంటూ తీసుకెళ్లిన వైనం కనిపించిందని తెలిపారు. భేటీ బచావో... భేటీ పడావో నినాదాలకే పరిమితమైందని విమర్శించారు. సిలిండర్ ధరలు విపరీతంగా పెంచి మహిళలకు వంటగదిలో కన్నీళ్లు తెప్పిస్తున్న దుస్థితి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళకు విద్యా, వైద్యంపై పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆడబిడ్డల సంక్షేమం కంటే కొందరి అభివృద్దే ముఖ్యమని పేర్కొన్నారు.

బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి : తపస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బదిలీలు, పదోన్నతులు ఆగిపోయాయని, వాటిని వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్మంత్‌రావు, నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు అఫిడవిట్ సంపర్పించడానికి చాల సమయం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరించి ఉపాధ్యాయులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తూ విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నదని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులను తీవ్రమైన నేరస్తులు, తీవ్రవాదులుగా చూడొద్దు

యుపి ప్రభుత్వానికి ఎఐకెఎస్ విజ్ఞప్తి



లక్నో : దీర్ఘకాలం పెండింగ్‌లో డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేసిన యుపి ప్రభుత్వం వారిని కరడుగట్టిన నేరస్తులు, తీవ్రవాదులుగా చూడొద్దని ఎఐకెఎస్ విజ్ఞప్తి చేసింది. గౌతమ్‌బుద్ధనగర్ జిల్లా జైలులో గత ఎనిమిది రోజులుగా జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న రైతులను కలుసుకునేందుకు అనుమతి నిరాకరించడాన్ని ఎఐకెఎస్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ జైళ్ల శాఖ ఐజికి ఎఐకెఎస్ మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పి కృష్ణ ప్రసాద్ మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జైలు వద్దకు వెళ్లి, రైతులను కలవడానికి అనుమతి కోసం జైలు సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి చేస్తే తిరస్కరించనట్లు లేఖలో తెలిపారు. కేరళ మాజీ ఎమ్మెల్యేగా గుర్తింపు కార్డు ఇచ్చినా సదరు అధికారి పట్టించుకోలేదని, వెంటనే ఆఫీసు నుంచి వెళ్లిపోయారని విమర్శించారు. అనుమతి నిరాకరించడానికి కారణాన్ని కూడా చెప్పలేదని తెలిపారు. అలాగే, జైలులో ఉన్న రైతుల కోసం సిఐటియు మహిళా కార్యకర్తలు తీసుకొచ్చిన రెండు ప్యాకెట్ల అరటి పళ్లను కూడా తిరస్కరించి జైలు అధికారులు అత్యంత అమానవనీయంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి అమానవీయ, అప్రజాస్వామిక, అసాంఘిక ప్రవర్తను భారత రాజ్యాంగం అంగీకరించదని తెలిపారు. ఈ సమస్యను పరిశీలిస్తారని, రాజకీయ ఖైదీల మానవ హక్కులను గౌరవిస్తారని నమ్ముతున్నట్లు లేఖలో తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ విస్తరణ... నేతల అలకపాన్పు

- తీవ్ర అసంతృప్తిలో జిట్టా, తుల ఉమ, గూడూరు!
- ఈటల గ్రూపు కావడంతోనే ఉమకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రచారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీలో రాజకీయ రచ్చ కొనసాగుతూనే ఉన్నది. ఎన్నికల తరుణంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గాన్ని విస్తరించి జంబోప్యాక్‌గా మార్చాలనే నేతల వ్యూహం కాస్త బెడిసికొట్టింది. నిప్పులకుంపటిలో చమురు పోసి మరింత రాజేసినట్టుగా 125 మందితో కొత్తగా విస్తరింపజేసిన రాష్ట్ర కార్యవర్గ కమిటీ.. నేతల అసంతృప్తిజ్వాలను రెట్టింపు చేసింది. ఇలా ఏ అంశాన్ని ముట్టుకున్నా అందికాస్తా వివాదాస్పదమై కూర్చుంటున్నది. బండి స్వయంగా తాను పోటీచేయాలనుకుంటున్న వేములవాడ అసెంబ్లీ సీటులో ఏకుమేకై కూర్చున్న తుల ఉమ తన అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తపర్చారు. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు జెడ్పీ చైర్మెన్‌గా పనిచేసిన తనకు రాష్ట్ర స్థాయిలో గౌరవమైన పదవి లభిస్తుందని ఆమె బలంగా ఆశించింది. తెలంగాణ ఉద్యమంలోనూ ఉమ చురుగ్గా పాల్గొన్నారు. అయితే, చివరకు ఆమెను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ బండి సంజయ్ నిర్ణయం తీసుకున్నారు. ఈటల రాజేందర్‌కు కీలక అనుచరురాలు కాబట్టే బండి ఇలా చేశారనే ప్రచారమూ జరుగుతున్నది. తనను రాష్ట్ర కార్యవర్గ కమిటీలో చేర్చడంపై యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన గూడూరు నారాయణ రెడ్డి కూడా తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్టు తెలిసింది. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కీలక పాత్ర పోషించారు. ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ కోశాధికారిగా పనిచేశారు. కాంగ్రెస్‌లో ఉన్నస్థాయి పదవులు అనుభవించి వచ్చిన ఆయనకు కేవలం కార్యవర్గ సభ్యుడు పదవి మాత్రమే కట్టబెట్టడం అస్సలు నచ్చడం లేదు. భువనగిరి నియోజకవర్గానికే చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డిదీ అదే తీరు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జాతర, ఆటపాట కార్యక్రమాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన గుర్తింపు పొందారు. తదనంతర కాలంలో టీఆర్ఎస్‌ను వీడారు. ఆ తర్వాత భువనగిరి స్థానం నుంచి రెండుసార్లు పోటీచేసి ఎన్నికల గుర్తులు, ఆయా కారణాల వల్ల ఆయన స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. ఆ తర్వాత బీజేపీలో చేరారు. తనతో పాటు పార్టీలో చేరిన రాణిరుద్రమకు అధికార ప్రతినిధి పదవి ఇచ్చి తనను మాత్రం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడంపై ఆయన ఆగ్రహంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. వీరితో పాటు పలువురు బీజేపీ సీనియర్ నేతలు బండి ప్రకటించిన జంబో కమిటీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలిసింది. ఈ అసంతృప్తి జ్వాలలు తీవ్రమై ఏ రాజకీయ పరిణామాలకు దారితీస్తాయనే దానిపై వేచిచూడాల్సిందే.

వారం తర్వాత బడులను ప్రారంభించాలి : టీపీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎండల తీవ్రత వల్ల వారం తర్వాత బడులను పున:ప్రారంభించాలని తెలంగాణ తల్లిదండ్రుల సంఘం (టీపీఏ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు టీపీఏ రాష్ట్ర కార్యదర్శి పగడాల లక్ష్మయ్య, హైదరాబాద్ అధ్యక్షులు మల్లేష్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో హైదరాబాద్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి వరంగల్ జిల్లాలతోపాటు మిగతా ప్రాంతాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నదని, 46 శాతం ఉష్ణోగ్రత నమోదవుతున్నదని వివరించారు. ఇప్పటికే వడదెబ్బ ద్వారా 17 మంది చనిపోయారని తెలిపారు. అందులో విద్యార్థులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పరిశీలించి వచ్చే వారం నుంచి పాఠశాల పున:ప్రారంభం చేయాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.

నేటినుంచి పాలిటెక్నిక్ ప్రవేశాల కౌన్సెలింగ్

- 16 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- 21 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్ నవీన్ మిట్టల్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ వంటి ప్రక్రియను బుధవారం నుంచి ఈనెల 18 వరకు చేపట్టాలని సూచించారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు ధ్రువపత్రాల పత్రాల పరిశీలన నిర్వహిస్తామని వివరించారు. 16 నుంచి 21వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని తెలిపారు. ఈనెల 25న తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు ఫీజు చెల్లింపు, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు **https://tspolycet.nic.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

టీచర్ల బదిలీల జీవోలపై విచారిస్తాం : హైకోర్టు

నవతెలంగాణ -హైదరాబాద్

రాష్ట్రంలో టీచర్ల బదిలీలకు చెందిన రెండు జీవోలను కొట్టేయాలని పాఠశాల విద్యా శాఖ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై ఈ నెల 26న విచారిస్తామని హైకోర్టు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వస్తే బదిలీలకు ఇబ్బందులు వస్తాయనీ, కాబట్టి జీవోలపై విధించిన స్టేను రద్దు చేయాలని ప్రభుత్వం చేసిన వినతిపై హైకోర్టు పైవిధంగా చెప్పింది. గతంలోని స్టే ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ స్టే ఆదేశాల్ని ఈ నెల 26 వరకు పొడిగించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం థోల్ కట్టకు చెందిన సక్కుబాయి, ఇతరులు హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్లను మంగళవారం చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను ఈ నెల 26కి వాయిదా వేసింది.

చెరువుల సర్వే చేయండి : హైకోర్టు

తెలంగాణలోని చెరువుల సర్వేను ఆరువారాల్లోగా పూర్తిచేసి తుది నివేదిక ఇవ్వాలని రాష్ట్ర సర్కారును హైకోర్టు ఆదేశించింది. చెరువులు, నాలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు, ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్)ను నిర్ణయించకపోవడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. చెరువుల ఆక్రమణలపై మూడేండ్ల కింద వేసిన పిల్‌ను మంగళవారం చీఫ్‌జస్టిస్ ఉజ్జల్‌భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. హెచ్ఎండీఏ పరిధిలో మూడున్నర వేలచెరువులుండగా 225కు మాత్రమే ఎఫ్‌టీఎల్‌ను నిర్ణయించారనీ, చెరువుల రక్షణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించి, చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నమెంట్ ప్లీడర్ హరీశ్‌కుమార్ వాదిస్తూ ఇరిగేషన్ శాఖకు చెందిన 3137 చెరువుల సర్వే పూర్తయ్యిందనీ, మరో 368 చెరువుల సర్వే పూర్తి కావాల్సివుందని చెప్పారు. మిగిలిన చెరువుల సర్వేకు ఎంత సమయం కావాలని హైకోర్టు ప్రశ్నించింది. ఆ చెరువుల సర్వే కూడా పూర్తి చేసి తుది రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది.

సరోగసీ వ్యాపారమే.. పన్ను విధించవచ్చు కదా : హైకోర్టు

అద్దె గర్భం (సరోగసీ) చేసేందుకు ఆస్పత్రులు డబ్బులు వసూలు చేస్తున్నాయంటే అది వ్యాపారమే అవుతుందనీ, ఆ వాణిజ్యంపై పన్ను విధించినా, రాబడిపై ఆదాయ పన్ను విధించినా తప్పు ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. అద్దె గర్భంగా పిల్లలు కావాలని అనుకునే వాళ్లకు అద్దె గర్భం ఇచ్చే తల్లి, ఆస్పత్రుల మధ్య ఒప్పందం జరగడమే కాకుండా ఆర్థిక అంశం కూడా అందులో ఉంటుందని, ఈ నేపథ్యంలో పన్ను విధింపు తప్పు కాబోదని అభిప్రాయపడింది. పన్ను విధింపును ఆదాయపు పన్ను శాఖ ట్రిబ్యునల్ 2021ని సమర్ధించింది. దీనిని సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కిరణ్ ఇన్ఫెర్టిలిటీ సెంటర్ ప్రయివేటు లిమిటెడ్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిని చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్. తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం విచారించింది.

బిజినెస్

చెక్కేస్తున్న సంపన్నులు



- భారత్‌ను వీడిన 6500 మంది
- దుబాయ్, సింగపూర్‌కు ప్రాధాన్యత


న్యూఢిల్లీ : భారత్‌లోని సంపన్నులు దేశాని వీడిపోతున్నారు. 2023లో 6,500 మంది మిలియనీర్లు విదేశాలకు వెళ్లిపోయారని హెన్లే ప్రయివేటు వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్-2023లో వెల్లడయ్యింది. గత సంవత్సరం 7,500 మంది వీడిన వారితో పోల్చితే కొంచెం తక్కువగా ఉంది. ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా సంపద, పెట్టుబడుల ప్రవాహల ట్రెండ్స్‌ను అధ్యయనం చేస్తుంది. మిలియన్ డాలర్లు (దాదాపు రూ.8 కోట్ల) పైన సంపద కలిగి విదేశాలకు తరలిపోయిన వారితో ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. అత్యధికంగా దేశం వీడిన సంపన్నుల జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంది. చైనా నుంచి అత్యధికంగా 13,500 ఆ దేశాన్ని వీడారు. బ్రిటన్ నుంచి 3,200 మంది, రష్యా నుంచి 3,000 మంది చొప్పున వెళ్లిపోయారు."ఇటీవల చోటు చేసుకుంటున్న నిరంతర గందరగోళం ఒక మార్పుకు కారణం. భద్రత నుండి విద్య, ఆరోగ్య సంరక్షణ నుంచి వాతావరణం వరకు అనేక కారణాల వల్ల ఎక్కువ మంది పెట్టుబడిదారులు తమ కుటుంబాలను మార్చాలని ఆలోచిస్తున్నారు. పెట్టుబడిదారులు ప్రపంచ అస్థిరతలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో అంతిమ రక్షణను ప్రాధాన్యతగా భావిస్తూ తరలిపోతున్నారు." అని హెన్లీ అండ్ పార్ట్‌నర్స్‌లోని ప్రయివేటు క్లయింట్‌ల గ్రూప్ హెడ్ డొమినిక్ వోలెక్ పేర్కొన్నారు.

భారత్‌లో నిషేధిత పన్ను చట్టాలు, రెమిటెన్స్‌లకు సంబంధించిన క్లిష్ట విధానాలు వలసల ధోరణిని ప్రేరిపిస్తున్నాయి. సంపన్న భారతీయ కుటుంబాలకు దుబాయ్, సింగపూర్ దేశాలు స్వర్గధామంగా కనబడుతున్నాయి. ఈ రెండు దేశాలు భారతీయ సంపన్నులకు ఇష్టమైన గమ్యస్థానాలుగా నిలుస్తున్నాయి. అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్ "గోల్డెన్ వీసా" ప్రోగ్రామ్, అనుకూలమైన పన్ను వాతావరణం, బలమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థ, సురక్షితమైన, శాంతియుత వాతావరణం ప్రత్యేక ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

గ్లోబల్ వెల్త్ ఇంటెలిజెన్స్ సంస్థ న్యూ వరల్డ్ వెల్త్ 2031 నాటికి భారత్‌లో సంపన్నుల జనాభా 80 శాతం పెరుగొచ్చని అంచనా. "దేశంలో నివసిస్తున్న సుమారు 3.57 లక్షల మంది సంపన్నులతో భారత్ బలమైన సంపద ఉనికిని ప్రదర్శిస్తోంది. ఆసియా వివిధ సంపద కేంద్రాలకు నిలయంగా ఉంది. భారతీయ పెట్టుబడిదారులు ప్రత్యామ్నాయ నివాసాలు, అదనపు పౌరసత్వాల కోసం ఈ సంవత్సరం కూడా దేశాన్ని వీడే వారి సంఖ్య కొనసాగనుంది." అని హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ క్లయింట్స్ డైరెక్టర్ రోహిత్ భరద్వాజ్ అన్నారు. పోర్చుగల్ గోల్డెన్ రెసిడెన్స్ పర్మిట్ ప్రోగ్రామ్ 2023లో అత్యంత ప్రజాదరణ పొందింది. కెనడా స్టార్టప్ వీసా ప్రోగ్రామ్ తదుపరిగా ఉంది.

ఎంఆర్‌ఎఫ్ ఒక్క షేర్ @ లక్ష

- భారత స్టాక్ మార్కెట్‌లో రికార్డ్



ముంబయి : ప్రముఖ టైర్ల తయారీ కంపనీ ఎంఆర్‌ఎఫ్ ఒక్క షేర్ ధర అక్షరాల లక్ష రూపాయలు పలికింది. మంగళవారం బిఎస్‌ఇ సెన్సెక్స్‌లో ఓ దశలో ఎంఆర్‌ఎఫ్ షేర్ ధర రూ.1,00,435.95కు చేరి నూతన రికార్డ్‌ను సృష్టించింది. భారత్‌లో రూ.1లక్ష మార్క్ అందుకున్న తొలి స్టాక్‌గా ఎంఆర్‌ఎఫ్ నిలిచింది. ఉదయం రూ.99,150 వద్ద ప్రారంభమైన సూచీ తుదకు రూ.99,950.65 వద్ద ముగిసింది. 2023లో ఇప్పటి వరకు ఈ షేర్ 13 శాతం పెరగ్గా.. ఏడాది వ్యవధిలో 46 శాతం ఎగిసింది. కాగా.. గడిచిన ఏడాది కాలంలో సెన్సెక్స్ 20 శాతం మాత్రమే పెరిగింది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో ఎంఆర్‌ఎఫ్ నికర లాభాలు 86 శాతం వృద్ధితో రూ.313.53 కోట్లుగా నమోదయ్యాయి. ఈ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు కంపెనీ షేర్ల ర్యాలీకి దోహదం చేశాయి. చెన్నయ్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ కంపెనీ షేర్ 2012లో తొలిసారి రూ.10 వేల మార్క్‌ను చేరింది.

టాటా మోటార్స్ నుంచి అల్ట్రోజ్ ఐసిఎన్‌జి

- ధర రూ.7.55 లక్షలు



హైదరాబాద్ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ కొత్తగా అల్ట్రోజ్ ఐసిఎన్‌జి ని విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఎపి, టిఎస్ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ రీజినల్ మేనేజర్ గోపిక్రిష్ణ గోపు, బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ రవీంద్రా జైన్ లాంచనంగా ఆవిష్కరించారు. ఎక్స్‌షోరూం వద్ద దీని ధరను రూ.7.55 లక్షలుగా నిర్ణయించింది. ట్విన్ సిలిండర్ సిఎన్‌జి టెక్నలాజీతో ఈ కారును అభివృద్ధి చేశామని గోపిక్రిష్ణ తెలిపారు. ఇందులో 1.2 లీటర్ రెవొట్రోన్ ఇంజిన్‌ను ఉపయోగిం చినట్లు పేర్కొన్నారు.

గిడ్డంగుల డిమాండ్‌లో ఏడు శాతం తగ్గుదల

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో హైదరాబాద్‌లో 51 లక్షల చదరపు అడుగుల వేర్‌హౌసింగ్ (గిడ్డంగుల) లావాదేవీలు నమోదయ్యాయని ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. 2021-22లో 54 లక్షల చదరపు అడుగులతో పోలిస్తే 7 శాతం తగ్గుదల చోటు చేసుకుందని తెలిపింది. ఇండియా వేర్‌హౌసింగ్ మార్కెట్ రిపోర్ట్- 2023 పేరుతో నైట్ ఫ్రాంక్ మంగళవారం నివేదికను వెల్లడించింది. "ప్రస్తుత విశ్లేషణ కాలంలో లావాదేవీ పరిమాణాలలో స్వల్ప తగ్గుదల ఉన్నప్పటికీ, అవి 2022 ఆర్థిక సంవత్సరం మినహా అంతక్రితం కాలం కంటే ఎక్కువగా ఉన్నాయి. 3పిఎల్, ఇ-కామర్స్ సంస్థల నుంచి లావాదేవీలు తాత్కాలికంగా మందగించడమే ఈ తగ్గుదలకు ప్రధాన కారణం. కానీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రజాధారణ, లాస్ట్ మైల్ డెలివరీ యొక్క అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఇది దీర్ఘకాలిక డిమాండ్ అవకాశాలను ప్రభావితం చేయదు." అని నైట్‌ఫ్రాంక్ తెలిపింది.

మిరే అసెట్‌కు రూ.1,240 కోట్ల నిధులు

ముంబయి : దక్షిణ కొరియాలోని సియోల్‌లోని తమ ప్రధాన కార్యాలయం నుంచి రూ.1,240 కోట్ల మూలధనాన్ని అందుకున్నట్లు మిరే అసెట్ క్యాపిటల్ మార్కెట్స్ ప్రకటించింది. దీంతో కలిపి తమ మొత్తం ఫండింగ్ విలువ రూ.3,190 కోట్లకు చేరుకుందని పేర్కొంది. నూతన నిధులను తమ రిటైల్ స్టాక్ బ్రోకింగ్ ఎం.స్టాక్ ప్లాట్ ఫామ్ ద్వారా బి2సి వ్యాప్తిని విస్తరించడానికి, సంస్థాగత వ్యాపారానికి, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ పునాదిని ఏర్పాటు చేయడానికి ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. ఏడాది కాలంలోనే 2.5 లక్షల పెయిడ్ అకౌంట్లు, 65 శాతం ఆక్టివ్ క్లయింట్ల నుంచి ఎం.స్టాక్ రూ.1.4 లక్షల కోట్ల టర్నోవర్ సాధించినట్లు తెలిపింది.

ఆన్‌లైన్ గేమ్స్‌తో జేబులు ఖాళీ

వచ్చేది తక్కువ... పోయేది ఎక్కువ | ఈ వ్యసనంతో ఆరోగ్యమూ గుల్లే | యువత కండ్లు తెరవాలి

గతంలో సింగిల్ నెంబర్, పలు రకాల లాటరీ టిక్కెట్లు కొన్న పేద, మధ్యతరగతి బతుకులు చితికిపోయాయి. అయితే అప్పటి ప్రభుత్వాలు చొరవ తీసుకుని వాటిని నిషేధిస్తే..ఇపుడు ఆన్‌లైన్ గేముల పేరిట కోట్లు దండుకుంటున్నారు. చదువుకున్న యువత ఉపాధిలేక పలు వ్యవనాలకు బలి అవుతోంది ఇది చాలదన్నట్టు ఇపుడు ..చేతిలో ఉన్న ఫోన్‌యాప్‌లు కూడా వారిని వ్యసనాలకు గురిచేస్తోది.తమ వద్ద పైసలు లేకపోయినా అప్పు చేసిమరీ ప్రాణాలు మీదికి తెచ్చుకుంటున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. భావితరంగా చెప్పుకునే యువతను మోడీ ప్రభుత్వం భావోద్వేగ రాజకీయాలకు మాత్రమే వాడుకుంటోంది..తమ బిడ్డల బంగారు భవితవ్యాన్ని నాశనం చేస్తున్న ఇలాంటి గేమ్స్‌పై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదని తలిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



న్యూఢిల్లీ : ఆన్‌లైన్ గేమ్స్... దేశంలోని యువత ఇప్పుడు ఈ క్రీడలకు బానిసలై పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకుంటున్నారు. వీటికి తోడు ఇప్పుడు చాలా మందికి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ జ్వరం పట్టుకుంది. దీనిని అవకాశంగా తీసుకొని కొత్త రకం ఆన్‌లైన్ గేమ్స్ పుట్టుకొచ్చి జనాల జేబులు గుల్ల చేస్తున్నాయి. ఇప్పటికే రమ్మీ, పోకర్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటివి యువతను ఆకర్షిస్తుంటే ఇప్పుడు తాజాగా డ్రీమ్ 11, లోటస్ 365 అనే పేరుతో యాప్‌లు వెలిశాయి. ఈ యాప్‌లలో ప్రవేశానికి పెద్దగా ఆటంకాలు ఉండవు.. పేరుకు ఈ యాప్‌లను నియంత్రించే వ్యవస్థ ఉన్నప్పటికీ అది నామమాత్రమే. వయోబేధం లేకుండా అందరూ ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఆడడం మొదలెడుతున్నారు. అప్పులు చేసి మరీ డబ్బు పెడుతున్నారు. వచ్చేది తక్కువ...పోయేది ఎక్కువ. ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి మోసపోయి జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

ఈ యాప్‌లు మనల్ని వలపన్ని లాగేస్తాయని ఐటీ పరిశ్రమలో పని చేస్తున్న అవీ చెప్పారు. 'మరే ఇతర యాప్ ఇలాంటి ఉత్సుకతను కలిగించదు. నా మూర్ఖత్వం కారణంగా డబ్బు పోగొట్టుకుంటున్నాను. నా అదృష్టం బాగా లేదేమోనని సరిపెట్టుకుంటున్నా. వాస్తవానికి ఈ ఆట నన్ను తన వైపుకు లాగేస్తోంది' అని ఆయన తెలిపారు. అప్పుడప్పుడూ ఒకసారి గెలుస్తుంటామని, అదృష్టం బాగుందని అనిపిస్తుందని, కానీ అనేక సందర్భాలలో అది కలిసి రావడం లేదని, చివరికి జేబులో డబ్బంతా పోతోందని వాపోయారు. ఫిబ్రవరికి ముందు ఆరు నెలల కాలంలో ఆయన రూ. 12 లక్షలు పోగొట్టుకున్నారు. ఈ వ్యసనానికి బానిసలుగా మారిన వారు మేలుకొని ఉన్నా, పడుకున్నా అనుక్షణం గేమ్ గురించే ఆలోచిస్తుంటారు. కొందరు పోకర్ బాజీ యాప్‌లో పందెం కాస్తారు. పనిలో ఉన్నా అదే ధ్యాస. యాప్‌లో అప్‌డేట్స్ కోసం వెతుకుతూనే ఉంటారు. అవీ అయితే ఆఫీసులో పనే చేయరు. యాప్ పైనే రోజుకు ఎనిమిది గంటలు గడుపుతారు. తన మానసిక, శారీరక వృత్తి మొత్తం పోకర్...పోకర్...పోకర్ అని చెబుతారు. ఎప్పుడూ యాప్ గురించే ఆలోచిస్తానని, వాస్తవంలోకి రానని నిజాయితీగా ఒప్పుకుంటున్నారు..

ఫోన్ ఉంటే చాలు...

అవీ జీవితంలో మొదట ఏదో సరదాగా మొదలైన ఈ గేమ్ ఆ తర్వాత అతని ఆరోగ్యాన్ని దెబ్బతీసింది. మానవ సంబంధాలు కూడా మంటగలిశాయి. పోకర్ యాప్ గురించి ఆలోచించడం మానేస్తే చాలు...తలనెప్పి, ఆతృత మొదలవుతాయి. కుటుంబం, స్నేహితులు దూరమయ్యారు. రుణభారం, ఈఎంఐలు కలవరపెడుతున్నాయి. ఒత్తిడి కారణంగా అల్సర్ కూడా వచ్చింది.

ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ అనేది చాలా సులభంగా మనల్ని వలలో వేసుకుంటుంది. ఫోన్ చేతిలో ఉంటే చాలు...ఆ యాప్ ఇక ఎప్పుడూ నీ వెంట ఉన్నట్లే. బ్యాంకు ఖాతాలో నగదు నిల్వ ఉంటే వెంటనే యాప్‌లో ప్రవేశించాలని అనిపిస్తుంది. ప్రారంభంలో మీరు గెలుస్తారు. డబ్బు బాగానే వస్తుంది. అవీ మొదట్లో రూ.80,000 గెలుచుకున్నాడు. ఆ తర్వాత రూ.60 వేలు, మళ్లీ రూ.50 వేలు...వద్దంటే డబ్బు వచ్చి ఖాతాలో పడుతోంది. అయితే అది చేతికి రాదు. మళ్లీ యాప్‌లో పెడితే ఉన్నదంతా పోతోంది. ఈ పోటీలో ఓటమి తప్పదని చివరికి జ్ఞానోదయం అయింది. అప్పటికే ఆయన ఆరోగ్యం, డబ్బు మొత్తం కనుమరుగయ్యాయి.

యాప్‌ను ఫోన్ నుంచి తీసేయమని స్నేహితులు ఎంతగానో చెప్పి చూశారు. అయితే ఫలితం శూన్యం. పోయిన డబ్బును తిరిగి ఎలా సంపాదించాలా అన్న ఆలోచనతో మరింత సొమ్ము పోగొట్టుకున్నారు.

అయినా ఆశ చావలేదు. ఇలా ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవారు ఓ విధమైన మాయలో పడుతుంటారని ఆంత్రోపాలజిస్ట్ నటాషా చెప్పారు. చివరికి అది ఓ తీవ్ర వ్యవసగా మారి శారీరకంగా, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ వారు ఆ గేమ్‌ను వదలరని తెలిపారు.

అసలు దొంగలు సేఫ్

ఆన్‌లైన్ గేమ్స్ మోసాలను బట్టబయలు చేయడం కష్టమవుతోంది. చాలా యాప్‌లు యాప్ స్టోర్ లేదా ప్లే స్టోర్‌లో కన్పించవు. వీటిని వెబ్ బ్రౌజర్ నుండి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రత్యేక లింకులు ఉంటాయి. ఇలాంటి సందర్భాలలో డిజిటల్ ప్రింటవుట్‌ను కనుక్కోవడం చాలా కష్టం. కొందరు బుకీలు ఈ యాప్‌ల ఐడీలను ఒక్కొక్కటీ వెయ్యి రూపాయలకు అమ్మి ఐదు శాతం కమిషన్ తీసుకుంటారు. పోలీసులు సబ్-బుకీలను మాత్రమే పట్టుకుంటారు. అసలు బుకీలు విదేశాలలో ఉంటారు. కొందరు సబ్-బుకీలు స్వయంగా ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలై అప్పులు చేసి, అవి తీర్చడానికి ఐడీలను అమ్ముతారు.

కేంద్రం ఉదాసీనత నేపథ్యంలో ఈ ఆన్‌లైన్ గేమ్స్‌ను నిషేధించే అధికారం రాష్ట్రాలకు ఉందా అనే విషయంపై సుప్రీంకోర్టులో కేసులు నడుస్తున్నాయి. వీటిపై తీర్పులు వస్తే అక్రమాలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సమాజం కూడా అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి గేమ్స్ బారిన పడకుండా యువతను కాపాడవచ్చు.

కుక్క తోక వంకరే

ఇలాంటి గ్యాంబ్లింగ్ గేమ్స్ ఆడేవారు తరచుగా జూమ్ సమావేశాలు జరుపుతారు. వారాంతంలో రోజుకు రెండు సమావేశాలు జరుగుతాయి. ప్రతి ఆటగాడూ తాను ఏ విధంగా ఆటకు బానిస అయిందీ, ఎన్ని ఇబ్బందులు పడుతోందీ ఏకరువు పెడతాడు. ఒకడేమో స్టాక్ మార్కెట్ వలలో పడ్డానని చెబితే మరొకడేమో తన భార్య ఆభరణాలను ఎలా తాకట్టు పెట్టి ఆడిందీ చెబుతుంటాడు. ఇంకొకడు తన జీతమంతా అప్పులు తీర్చడానికే సరిపోయిందని వాపోతాడు. అయినా కుక్క తోక వంకర అన్న చందంగా మళ్లీ షరా మామూలే. ఈ సమస్య మధ్యతరగతి వారికే పరిమితం కాలేదు. ఇలా జేబులు ఖాళీ చేసుకున్న వారు చివరికి మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి ఆస్పత్రుల పాలవుతున్నారు. చాలా మంది అంతా సర్వనాశనమైన తర్వాతే నిద్ర మేల్కొంటారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. గ్యాంబ్లింగ్‌ను కొందరు వినోద కార్యక్రమంగా భావిస్తారు. వారు దానిని ఒక సమస్యగా అనుకోరని సైకాలజిస్టులు తెలిపారు.

రాహుల్ మళ్లీ ట్రక్కు ప్రయాణం...

- ఈసారి అమెరికాలో.. వీడియో వైరల్



న్యూయార్క్ : దేశ రాజధాని ఢిల్లీ నుంచి నుంచి బయలుదేరి హర్యానాకు ట్రక్కులో అర్ధరాత్రంతా ప్రయాణించి డ్రైవర్ల కష్టాలు తెలుసుకున్న రాహుల్ గాంధీ ఈసారి తన తాజా యూఎస్ టూర్ లోనూ ట్రక్కులో ప్రయాణం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యింది. వాషింగ్టన్ డీసీ నుంచి న్యూయార్క్ వరకూ ఆయన ట్రక్కులో ప్రయాణించారు. ఓ భారతీయ డ్రైవర్ నడుపుతున్న యూఎస్ ట్రక్కును ఎక్కిన రాహుల్ గాంధీ.. ఆయనతో కలిసి చలాకీగా మాట్లాడుతూ ఎక్కిన రాహుల్ గాంధీ.. ఆయనతో కలిసి చలాకీగా మాట్లాడుతూ ఉత్సాహపరిచారు. మధ్యలో రెండేండ్ల క్రితం హత్యకు గురైన పంజాబీ సింగర్ సిద్ధూ మూసేవాలా పాట పెట్టాలంటూ డ్రైవర్‌ను అడిగారు. భారత్‌లో ట్రక్కు నడపటానికీ, యూఎస్‌లో ట్రక్ నడపటానికీ మధ్య వ్యత్యాసం ఏంటనేది స్వయంగా రాహుల్ ఆ డ్రైవర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రైవింగ్ ద్వారా అతను ఎంత సంపాదిస్తున్నాదీ అడిగారు. దీనికి సమాధానంగా డ్రైవర్ తాల్జిందర్ సింగ్.. భారత్‌తో పోలిస్తే డ్రైవింగ్ ద్వారా యూఎస్‌లోనే తాను ఎక్కువగా సంపాదిస్తున్నట్టు చెప్పాడు. అలాగే యూఎస్‌లో డ్రైవింగ్‌కు అనువుగా టక్కులను తయారు చేయడం పట్ల కూడా రాహుల్ గాంధీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం భారత్‌కూ, యూఎస్ కూ డ్రైవింగ్ పరిస్థితుల్లో ఉండే తేడాను కూడా వారిద్దరూ ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా తాజాగా తాను భారత్‌లో చేసిన ట్రక్ ప్రయాణాన్ని రాహుల్ గాంధీ గుర్తుచేసుకున్నారు.

చించినాడలో మళ్లీ ఉద్రిక్తత

- వి శ్రీనివాసరావు, ఎంఎల్ఎ నిమ్మల సహా పలువురి అరెస్ట్
- ఐద్వా నాయకురాలికి తీవ్రగాయాలు
- ఆస్పత్రికి తరలింపు

అమరావతి : పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో మరోసారి ఉద్రిక్తత చేసుకుంటుంది. పోలీసులు అరెస్టులకు, దాడులకు పాల్పడంతో ఈ పరిస్థితి తలెత్తింది. చించినాడ గ్రామంలోని పెరుగులంక భూముల్లో అధికార పార్టీ నాయకులు అక్రమంగా తవ్వి మట్టిని తరలిస్తుండడాన్ని నిరసిస్తూ దళితులకు సంఘీభావంగా అఖిలపక్షం ఆధ్వర్యాన గ్రామంలో మంగళవారం సభ జరిగింది. అనంతరం సిపిఎం, టిడిపి, వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు పెరుగులంక భూములను పరిశీలించేందుకు ర్యాలీగా వెళ్తుండగా పోలీసులు ఒక్కసారిగా వారిపై విరుచుపడ్డారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సిపిఎం నాయకులు కౌరు పెద్దిరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, గ్రామానికి చెందిన దళితులు బాసిన శ్యామల, కానేటి ప్రియాంక, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు సహా సుమారు 40 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ఒక ప్రయివేట్ బస్సులోకి బలవంతంగా ఎక్కించారు. దీంతో, ఈ వాహనానికి అడ్డుగా స్థానికులు, కార్యకర్తలు నిలబడి నిరసన తెలిపారు. వారిని పోలీసులు బలవంతంగా పక్కకు నెట్టేసి నాయకులను తీసుకెళ్లారు. వారిని ఏ స్టేషన్లకు తరలిస్తున్నారో తొలుత తెలియని పరిస్థితి నెలకొంది. వారిని ఆచంట వైపు తీసుకెళ్తున్నట్లు తెలుసుకున్న సిపిఎం, టిడిపి, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు కచేరి సెంటర్‌లో ఆ స్కూల్ బస్సును అడ్డుకోబోగా, వారి పట్ల పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించారు. కర్కశంగా



దాడి చేశారు. దీంతో, పలువురికి గాయాలయ్యాయి. ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ తలకు బలమైన గాయం కావడంతో ఆమె స్పృహ కోల్పోయారు. వెంటనే ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి సిపిఎం నాయకులు తరలించారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వేరే మార్గంలో పెనుమంట్ర మండలం మార్టేరు మీదుగా తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మట్టి మాఫియాకి అడ్డొస్తే దళితుల తలలు పగల కొడతారా?

మట్టి మాఫియాకు అడ్డొస్తే దళితుల తలలు పగలగొడతారా? అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చించినాడ గ్రామంలో పెరుగులంక భూముల సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరిగిన దళిత, బలహీనవర్గాల సంఘీభావ బహిరంగ సభలో, అరెస్టు అనంతరం తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. పెరుగులంక భూముల్లో మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న దళితులపై, పేదలపై పోలీసులతో అమానుషంగా దాడి చేయించడం, తలలు పగలగొట్టడం వైసిపి నాయకులకు తగదన్నారు. ఈ నాయకులు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ తమది దళిత ప్రభుత్వమని చెబుతున్నారని, ఆచరణలో మాత్రం వారిపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. చించినాడ దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ముదునూరి ప్రసాదరాజు, కౌరు శ్రీనివాస్‌లను అరెస్టు చేసే దమ్ము డిఎస్‌పికి ఉందా?

జగనన్న కాలనీకి మట్టిని తోలుతున్నామని మోసపూరిత మాటలు చెప్పిన నరసాపురం ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు, ఎంఎల్‌సి కౌరు శ్రీనివాస్ మట్టిని అమ్ముకుంటూ అడ్డంగా దొరికారని పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు విమర్శించారు. నరసాపురం డిఎస్‌పికి దమ్ముంటే వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల మట్టిని అక్రమంగా ఎలా అమ్ముకుంటున్నారో సాక్ష్యాధారాలను పోలీసులకు అందజేసినప్పటికీ నిందితులపై ఏ విధమైన కేసులూ పెట్టకుండా అమాయకులైన క్లీనర్లు, డ్రైవర్లపై కేసులు పెట్టారని విమర్శించారు. దళితులకు రక్షణగా వచ్చిన తమను పదేపదే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. దళిత భూముల రక్షణ కోసం ఎన్ని కేసులకైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన ఈ సంఘీభావ సభలో మాజీ మంత్రి కొండ్రు మురళీ, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు లంక కృష్ణమూర్తి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దేవ రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు భారం చినబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తదిరులు పాల్గొన్నారు,

అక్రమ అరెస్టులకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండన

చించినాడలో ప్రశాంతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనను పోలీసులు అడ్డుకొని అరెస్టులకు పాల్పడడాన్ని, దౌర్జన్యానికి పాల్పడడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, 40 సంవత్సరాల నుండి దళితుల సాగు భూముల్లో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అండతో అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఈ తవ్వకాల వల్ల పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం వారి గోడును పెడచెవిన పెట్టిందని పేర్కొంది.

అబ్జర్విబిలిటీ కాన్ఫరెన్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

హైదరాబాద్ : రెండవ ఇండియా డేటా అబ్జర్వేబిలిటీ కాన్ఫరెన్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 16న జరగనున్న ఈ సమావేశానికి నగర చుట్టుపక్కల ఉన్న ప్రముఖ టెక్నాలజీ కంపెనీలకు చెందిన సీనియర్ డేటా ఇంజనీర్లు, డేటా లీడర్‌లు, ఆర్కిటెక్ట్‌లు, డేటా ఆపరేషన్స్ ఇంజనీర్‌లతో సహా 200 మంది ప్రతినిధులు పాల్గొననున్నారని హోస్ట్ అన్‌రావెల్ డేటా, నిర్వాహకులు వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్‌లో 14 మంది అత్యంత నిపుణులైన స్పీకర్లు డేటా పరిశీలన, క్లౌడ్ డేటా ఖర్చు నిర్వహణ అనేది దానిపై మాట్లాడనున్నారని తెలిపారు.

జమ్మూలో భూకంపం..

- ఢిల్లీలోనూ ప్రకంపనలు..

పాక్‌లోనూ ఇండ్ల నుంచి బయటకు పరుగులు


శ్రీనగర్ : ఉత్తర భారతదేశంలో మంగళవారం భూకంపంతో ఉలిక్కిపడింది. మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జమ్మూకాశ్మీర్ లోని దోడాలో భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై దీని తీవ్రత 5.4గా నమోదైంది. దోడాలోని గందో భలేసా గ్రామానికి 18 కి.మీల దూరంలో 6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ భూకంప ప్రభావంతో దేశ రాజధాని ఢిల్లీ -ఎన్‌సీఆర్, పంజాబ్ సహా పలు ఉత్తరాది ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీలో 10 సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొన్ని చోట్ల ఇండ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు. అయితే, ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు.

పాక్‌లోనూ పరుగులు

భారత్‌తోపాటు అటు పాకిస్థాన్‌లోనూ పలు ప్రాంతాల్లో 5.6 తీవ్రతతో భూమి కంపించినట్టు పాకిస్థాన్ వాతావరణ శాఖ వెల్లడించింది. తూర్పు కాశ్మీర్‌లో 10కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు పేర్కొంది. లాహౌర్, ఇస్లామాబాద్, పెషావర్‌లలో భూకంప తీవ్రత కనిపించింది. దీంతో ఇస్లామాబాద్‌తో పాటు అనేక ప్రాంతాల్లో భయబ్రాంతులకు గురైన ప్రజలు.. ఇండ్లనుంచి బయటకు పరుగులు తీసినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. అయితే, ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదని తెలిపింది.

రాజకీయంగా ఎదుర్కోలేకే...

- ఈడీ దాడులు : తమిళనాడు సీఎం



చెన్నై: రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రత్యర్థి పార్టీలపై కేంద్రం దర్యాప్తు సంస్థలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆరోపించారు. తమిళనాడు రాష్ట్ర విద్యుత్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ కార్యాలయంతోపాటు, సెక్రెటేరియేట్‌లోని ఆయన కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేంద్రంపై సీఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోలేక దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తోంది. కేంద్రం బెదిరింపులకు భయపడేదిలేదు. అధికారం కోల్పోతామనే భయంతోనే ఈ తరహా చర్యలకు పాల్పడుతోంది. బీజేపీ చేస్తోన్న అసంబద్ధ చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో వారే సరైన గుణపాఠం చెబుతారు. దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తామని చెప్పినప్పటికీ సెక్రెటేరియేట్‌లోని మంత్రి కార్యాలయంలో సోదాలు చేయాల్సిన అవసరం ఏముంది. ఇది పూర్తిగా కక్ష సాధింపు చర్యే. ప్రజాస్వామ్యానికి ఇది మాయని మచ్చ" అని స్టాలిన్ విమర్శించారు. రెండు రోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షా తమిళనాడులో పర్యటించారు. ఈ నేపథ్యంలో మంత్రి కార్యాలయంపై ఈడీ దాడుల చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.